ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం 28.10.2024 | సంపుటి : 11 సంచిక : 107 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370




తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

# ఏటా సదర్ ఉత్సవాలు అధికారికంగా నిర్వహిస్తాం



## సదర్ అంటే యాదవుల ఖదర్ ..

## మూసీ నది అభివృద్ధికి యాదవులు అండగా నిలవాలి

**వారికి రానున్న రోజుల్లో పదవుల్లో మరిన్ని అవకాశాలు కల్పిస్తాం**
**ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన సమ్మేళనంలో సీఎం రేవంత్‌రెడ్డి**
**వేడుకల సందర్భంగా సదర్ నృత్యంతో అలరించిన ముఖ్యమంత్రి**
**యువకుడైన అనిల్ కుమార్‌ను రాజ్యసభకు పంపడం యాదవులపై సీఎంకు ప్రత్యేక దృష్టికి నిదర్శనం: మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్(జనంసాక్షి):** యాదవ జాతి నిత్యం అభివృద్ధిని కాంక్షించేదని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మూసీ అభివృద్ధికి సైతం యాదవులు అండగా నిలవాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఇవాళ హైదరాబాద్‌లో ఎన్టీఆర్ స్టేడియంలో సికింద్రాబాద్ మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ ఉత్సవానికి సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తాను ముఖ్యమంత్రిగా ఉండడానికి ముఖ్య కారణం యాదవ సోదరులు ఇచ్చిన భరోసా అని గుర్తు చేసుకున్న ఆయన, తెలంగాణ ఉద్యమంలో అంజన్ కుమార్ యాదవ్ పాత్ర మరపురానిదన్నారు. అంజన్ కుమార్‌ను గెలిపించి ఉంటే మంత్రి అయ్యి ఉండేవారని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో విజయ్ డైయిరీ, హెరిటేజ్ డైయిరీ వచ్చింది. కానీ నగరంలో పేదవాడి నుంచి పెద్దోళ్ల వరకు పాలు కావాలన్నా వారి పిల్లలకు బలం కావాలన్నా యాదవుల సోదరులు పంచిన పాలే. పశుసంపదన పండగ పూట పూజించి పశుసంపదన కూడా దేవుళ్లతో సమానంగా పూజిస్తున్న యాదవులు సంస్కృతి దేశానికి ఆదర్శం. మూసీ అభివృద్ధికి సైతం యాదవులు అండగా నిలవాలి'అన్నారు. ముఖ్య మంత్రి సదర్ అంటే యాదవుల ఖదర్ అన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, యాదవులకు రానున్న రోజుల్లో పదవుల్లో మరిన్ని అవకాశాలు కల్పిస్తామని వెల్లడించారు. శ్రీకృష్ణుడిని ఆదర్శంగా

మిగతా 2లో..



## పంజాబ్‌లో భారీగా డ్రగ్స్ స్వాధీనం

**పట్టుబడ్డ 105 కిలోల మాదకద్రవ్యాలు**

**చండీగఢ్(జనంసాక్షి):** పంజాబ్‌లో భారీగా మాదకద్రవ్యాలు పట్టుబడటం కలకలం రేపుతోంది. దాదాపు 105 కేజీల డ్రగ్స్‌ను పోలీసులు సీజ్ చేశారు. అంతర్జాతీయ మార్కెట్‌లో దీని విలువ వందల కోట్లలో ఉంటుందని అంచనా.సముద్ర మార్గంలో పెద్ద మొత్తంలో డ్రగ్స్‌ను తరలిస్తున్నట్లు

మిగతా 2లో..



## క్షమాపణ చెబితే ప్రమాదం తప్పుతుంది

**సల్మాన్‌కు రాకేశ్ టికాయత్ సలహా**

**ముంబయి(జనంసాక్షి):** బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్‌ఖాన్‌కు గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ నుంచి బెదిరింపులు వస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవల సల్మాన్ సన్నిహితుడు, ఎన్సీపీ నేత బాబా సిద్దిఖీ హత్యతో ఈ విషయం మళ్లీ

మిగతా 2లో..

# తెలంగాణలో ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-1 పరీక్షలు



**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణలో వారం రోజుల పాటు జరిగిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. అక్టోబరు 21 నుంచి ప్రారంభమైన పరీక్షలు ఇవాళ సాయంత్రం 5గంటలతో పూర్తయ్యాయి.మొత్తం 513 పోస్టులకు గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదలైన విషయం తెలిసిందే. 31,383 మంది అభ్యర్థులు మెయిన్స్‌కు అర్హత సాధించగా.. వీరిలో అత్యధికులు పరీక్షలకు హాజరయ్యారు.

# పేదల సంక్షేమమే ఎజెండా




**దీపావళి కానుకగా ఇందిరమ్మ ఇండ్లు • త్వరలో బస్సు యజమానులుగా డ్వాక్రా మహిళలు**
**యడవెల్లి అభివృద్ధికి రూ. 13 కోట్లు • ఉరుకుల పరుగులతో అభివృద్ధి చేసుకుందాం**
**పది సంవత్సరాలు మధిర అభివృద్ధికి నిధులు ఇవ్వని గత బిఆర్ఎస్ సర్కార్**
**ఖమ్మంలో పలు అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం భట్టి ప్రారంభోత్సవాలు,శంకుస్థాపనలు**

**ఖమ్మం(జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు దీపావళి కానుకగా పేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసుకోవడానికి ప్రజా ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు సాయం అందించబోతుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. ఆదివారం రాత్రి ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం ముదిగొండ మండలం యడవల్లి గ్రామంలో 8 కోట్ల రూపాయలతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం

మిగతా 2లో..



## బాంద్రా రైల్వేస్టేషన్‌లో భారీ తొక్కిసలాట

**తొమ్మిది మందికి తీవ్రగాయాలు**

**దీపావళి పండుగ వేళ ఊళ్లకు వెళ్లడానికి భారీగా ప్రయాణికులు తరలిరావడంతో ఘటన**

**ముంబై(జనంసాక్షి):** దీపావళి పండుగ నేపథ్యంలో జనం సొంతూళ్లకు వెళ్లేందుకు రైల్వేస్టేషన్‌లకు పోటెత్తారు. మహారాష్ట్ర రాజధాని ముంబైలోని రైల్వేస్టేషన్‌లు కిక్కిరిసిపోయాయి. దాంతో ముంబైలోని బాంద్రా టెర్మినస్‌లో ఇవాళ ఉదయం భారీ తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో తొమ్మిది మంది తీవ్రంగా గాయపడ్డారు. వందలాది మంది ప్రయాణికులు బాంద్రా టెర్మినస్‌లోని ప్లాట్ ఫామ్ నంబర్ 1 పై వేచిచూస్తుండగా.. బాంద్రా నుంచి

మిగతా 2లో..

# దోచుకోవడానికే మూసీ పునరుజ్జీవం

**రుణమాఫీకి, రైతుబంధుకు లేని డబ్బులు సుందరీకరణకు ఎక్కడివి ? : కేటీఆర్**



**హైదరాబాద్(జనంసాక్షి):** స్థిరాస్తి వ్యాపారం కోసమే మూసీ పునరుజ్జీవం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రుణమాఫీకి, రైతుబంధుకు ప్రభుత్వం వద్ద పైసలు లేవుకాని, మూసీ పునరుజ్జీవనానికి మాత్రమే డబ్బులు ఉన్నాయని చెప్పారు. మూసీ పేరు చెప్పి కాంగ్రెస్ దోచుకుంటున్నదని విమర్శించారు. మూసీ సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదని, లూటిఫికేషన్‌కే వ్యతిరేకమని చెప్పారు. హైదరాబాద్

మిగతా 2లో..

## కానిస్టేబుళ్లపై తక్షణమే సస్పెన్షన్ ఎత్తివేయాలి

**హరీశ్‌రావు డిమాండ్**



**హైదరాబాద్(జనంసాక్షి):** బెటాలియన్ కానిస్టేబుళ్లపై సస్పెన్షన్‌ను ప్రభుత్వం తక్షణమే ఉపసం హరించుకోవాలని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఇప్పటికే ఉన్న నిబంధనలను ఆకస్మికంగా సవరించినప్పుడు, తెలంగాణ స్పెషల్ పోలీసుల నిజమైన అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకోనప్పుడు, ఆందో ళనకు గురైన వారి కుటుంబ సభ్యులను సహచర పోలీసులే అరెస్ట్ చేసినప్పుడు, పోలీసులు ఏమి చేయాలని ప్రశ్నించారు. మానవతా దృక్పథంతో వారి సస్పెన్షన్‌ను తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. ఈమేరకు డిజీపీ

మిగతా 2లో..

# జన్వాడ ఫామ్‌హౌస్‌లో రేవ్‌పార్టీ

**కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల అతిథిగృహంలో ఎస్‌వోటీ పోలీసుల దాడులు**

**అర్ధరాత్రి మద్యంపార్టీ.. 42 మంది అరెస్టు**
**విదేశీ మద్యం స్వాధీనం .. ఓ వ్యక్తి డ్రగ్స్ సేవించినట్లు నిర్ధారణ**



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాల ఫాంహౌస్‌లో డ్రగ్స్ పార్టీ నిర్వహించినట్లు స్పెషల్ పార్టీ, సైబరాబాద్ ఎస్‌వోటీ పోలీసులు నిర్ధారించారు. రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం జన్వాడ గ్రామంలోని రిజర్వ్ కాలనీలోని రాజ్ పాకాల ఫాం హౌస్‌లో శనివారం రాత్రి డ్రగ్స్ పార్టీ నిర్వహించినట్లు పోలీసులు తేల్చారు.. భారీ శబ్దాలతో ఈవెంట్ నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. పురుషులు,



## ప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలి

**కేంద్రమంత్రి బండి సంజయ్**

**హైదరాబాద్(జనంసాక్షి):** కేటీఆర్ బావమరిది ఫామ్ హౌస్‌లోనే రేవ్ పార్టీలా అని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. "రాజ్ పాకాల ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్‌పై కేటీఆర్ ఇప్పుడేమంటారో. డ్రగ్స్ తీసుకుంటూ అడ్డంగా దొరికినా బుకాయిస్తాడేమో? కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే సమగ్ర విచారణ జరపాలి. సీసీ ఫుటేజ్ సహా ఆధారాలు



## మా లక్ష్యాలన్నీ సాధించాం

**ఇరాన్‌పై జరిపిన దాడులపై స్పందించిన ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు**

**టెల్అవీవ్(జనంసాక్షి):** ఇరాన్‌పై జరిపిన దాడులపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు స్పందించారు. ఇరాన్‌పై శక్తివంతమైన దాడులు చేశామని, ఈ దాడులతో తమ లక్ష్యాలన్నింటినీ సాధించామన్నారు."ఇరాన్ దాడికి ప్రతిస్పందిస్తామని చెప్పాం. అందులో భాగంగా శనివారం దాడి చేశాం. కచ్చితత్వంతో కూడిన శక్తివంతమైన దాడులు చేశాం. ఈ క్రమంలో తమ లక్ష్యాలన్నింటినీ సాధించాం" అని

మిగతా 10లో..

# ఇజ్రాయెల్‌కు మన సత్తా చూపండి

**ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ**



**దుబాయ్(జనంసాక్షి):** ఇరాన్ సైనిక స్థావరాలే లక్ష్యంగా ప్రతీకార దాడులు మొదలుపెట్టిన ఇజ్రాయెల్ వందల సంఖ్యలో బాంబులు, క్షిపణులతో విరుచుకుపడిన సంగతి తెలిసిందే. వీటిపై ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ స్పందిస్తూ.. ఇరాన్ సత్తాను ఇజ్రాయెల్‌కు చూపించాలని, ఇందుకు ఎలా స్పందించాలనే విషయాన్ని అధికారులే నిర్ణయిస్తారని చెప్పినట్లు అక్కడి మీడియా వెల్లడించింది. "ఇరాన్ సత్తాను ఇజ్రాయెల్‌కు చూపించాలి. ప్రజలు, దేశానికి మేలు జరిగే అనువైన మార్గాన్ని అధికారులే నిర్ణయించాలి" అని ఖమేనీ చెప్పినట్లు ఇరాన్ అధికారిక వార్తా సంస్థ ఐఆర్ఎన్ఏ పేర్కొంది. రెండు రోజులుగా ఇజ్రాయెల్ చేసిన దారుణ చర్యలను తక్కువ చేసి చూడవద్దని, అదే సమయంలో అతిగా భావించవద్దని చెప్పినట్లు తెలిపింది. రాజధాని టెహ్రాన్‌తో పాటు.. ఇలామ్, కుజెస్థాన్ ప్రావిన్సుల్లోని 20 లక్ష్యాలపై ఇజ్రాయెల్ దళాలు దాడులు చేశాయి. ఇరాన్ గగనతల రక్షణ వ్యవస్థలే లక్ష్యంగా 100 యుద్ధ విమానాలు, డ్రోన్లతో అక్కడి క్షిపణి, డ్రోన్ వ్యవస్థలకు భారీ నష్టం కలిగించామని ఇజ్రాయెల్ సైన్యం (ఐడీఎఫ్) ప్రకటించింది.

## అలీ ఖమేనీ ఆరోగ్య పరిస్థితి విషమం..!

**న్యూయార్క్ టైమ్స్ కథనం**

వార్త 2లో



## గాజాపై విరుచుకుపడ్డ ఇజ్రాయెల్

**45 మంది మృతి**
**ఇజ్రాయెల్‌లోనూ ఉగ్రదాడి**
**35 మంది గాయాలు..**
**పలువురి పరిస్థితి విషమం**

**గాజాస్ట్రిప్(జనంసాక్షి):** ఇజ్రాయెల్- హమాస్‌ల మధ్య యుద్ధం నేపథ్యంలో పశ్చిమాసియా అట్టుడుకుతోంది. తాజాగా ఇజ్రాయెల్ దళాలు ఉత్తర గాజాపై విరుచుకుపడ్డాయి.ఈ దాడుల్లో సుమారు 45 మంది మృతి చెందినట్లు సమాచారం. ఉత్తర గాజాలోని బీట్ లాహియాలో ఆరు భవానాలపై ఇజ్రాయెల్ దళాలు దాడులు చేశాయి. ఈ దాడుల్లో 35 మంది

మిగతా 2లో..

# స్కామ్‌ల వలలో పడొద్దు

**అప్రమత్తత అవసరం • మన్‌కీ బాత్‌లో మోదీ**



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** డిజిటల్ అరెస్టులు, ఆన్‌లైన్ స్కామ్‌లపై ప్రజలకు అవగాహన అవసరమని ప్రధాని నరేంద్ర మోదీ అభిప్రాయపడ్డారు. 'మన్‌కీ బాత్' 115వ ఎపిసోడ్‌లో ఆయన ప్రసంగించారు. దీపావళి పండగకు ముందుగానే శుభాకాంక్షలు తెలియజేశారు. యానిమేషన్, గేమింగ్ పరిశ్రమలపై ప్రశంసల జల్లు కురిపించారు. ఆత్మనిర్భర్‌తో భారత్ ప్రతి రంగంలోనూ అద్భుతాలు సృష్టిస్తోందని మోదీ తెలిపారు. 'స్వయం సమృద్ధి అనేది కేవలం విధానం మాత్రమే కాదు. అది మన అభిరుచి. కొన్నేళ్ల క్రితం భారత్‌లో ఏదైనా క్లిష్టమైన సాంకేతికత అభివృద్ధి చెందుతుందని చెబితే ఎవరూ నమ్మేవారు కాదు. అపహాస్యం చేసేవారు. కానీ, ఇప్పుడు ప్రతి రంగంలోనూ అద్భుతాలను చూసి ఆశ్చర్యపో తున్నారు. యువత మన సంస్కృతికి అద్దం పట్టే ఒరిజినల్ ఇండియన్ కంటెంట్‌ను రూపొందిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా వీటిని వీక్షిస్తున్నారు. యానిమేషన్ రంగం నేడు ఇతర పరిశ్రమలకు బలం చేకూర్చేదిగా రూపుదిద్దుకుంది. వర్చువల్ రియాలిటీ టూరిజం నేడు ప్రసిద్ధి చెందుతోంది. అక్టోబర్ 28న 'వరల్డ్ యానిమేషన్ డే' జరుపుకోనున్నాం. భారత్‌ను గ్లోబల్ యానిమేషన్ పవర్‌హౌస్‌గా మార్చేందుకు సంకల్పించాలి' అని మోదీ పిలుపునిచ్చారు. డిజిటల్ మోసాలపై ఆందోళన వద్దని మోదీ ప్రజలకు సూచించారు. ఇలాంటి సందర్భం ఎదురైతే కాసేపు ఆగి, ఆలోచించి ఆ తర్వాత చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు దర్యాప్తు సంస్థలు రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పనిచేస్తున్నాయన్నారు. డిజిటల్ మోసాలకు సంబంధించిన వీడియోను ప్లే చేసిన ఆయన..

మిగతా 2లో..

# త్వరలోనే ఎల్ఏసీ వద్ద గస్తీలు మొదలవుతాయి

**విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ వెల్లడి**



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** భారత్, చైనా దళాలు వాస్తవాధీన రేఖ వద్ద అతి త్వరలోనే గస్తీ మొదలు పెట్టనున్నాయని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఆదివారం వెల్లడించారు. ఇటీవల ఇరు దేశాల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం 2020 నాటి పరిస్థితిని పునరుద్ధరించాలని నిర్ణయించారు. " 2020 నాటికి ముందు పరిస్థితి వస్తుందని ఆశిస్తున్నాను. డెమ్‌చోక్, డెప్సాంగ్ వద్ద అప్పటి

మిగతా 2లో..

## బెంగాల్‌లో భాజపా ప్రభుత్వంతోనే అక్రమ వలసల నివారణ



**హెూం మంత్రి అమిత్ షా స్పష్టీకరణ**

**కోల్‌కతా(జనంసాక్షి):** పశ్చిమ బెంగాల్‌లో భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే తమ ముందున్న పెద్ద టార్గెట్ అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు.కోల్‌కతాలో పర్యటన సందర్భంగా భాజపా శ్రేణులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బెంగాల్‌లో మమతా బెనర్జీ ప్రభుత్వం

మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
28.10.2024

## గాజాపై విరుచుకుపడ్డ ఇజ్రాయెల్..

మృతి చెందారు. అదేవిధంగా ఓ ఇంటిపై జరిగిన మరో దాడిలో 10 మంది మృతి చెందగా.. అనేక మంది గాయపడినట్లు తెలుస్తోంది. తాజా దాడులపై కౌన్సిల్ ఆన్ అమెరికన్ ఇస్లామిక్ రిలేషన్స్ (సీఏఐఆర్) స్పందించింది. గాజాపై దాడులను విరమించి, సాధారణ పౌరుల ప్రాణాలు కాపాడాలని అమెరికాను కోరింది. ఈ దాడులను ఐడీఎఫ్ సైతం ధృవీకరించింది. హమాస్ కమాండ్ సెంటర్ లక్ష్యంగా ఈ దాడులు చెసినట్లు తెలిపింది.మరోవైపు.. ఈ దాడులను జోర్డాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ఖండించింది. 'ఈ దాడులు అంతర్జాతీయ మానవతా చట్టాలకు కఠోరమైన సవాలు. అమాయక పౌరుల లక్ష్యంగా దాడులు చేయడం దారుణం' అని ఎక్స్ వేదికగా పేర్కొంది. మరోవైపు బీరుట్ దక్షిణ శివారు ప్రాంతాల్లోని రెండు భవనాలను ఖాళీ చేయాలని లెబనాన్ నివాసితులకు ఇజ్రాయెల్ దళాలు సూచించాయి. ఆ ప్రాంతం లక్ష్యంగా వైమానిక దాడులు చేయనున్నట్లు తెలిపాయి.

**ఇజ్రాయెల్‌లో ఉగ్రదాడి**

ఇరాన్‌పై ఐడీఎఫ్ దాడులకు పాల్పడిన కొన్ని గంటల్లోనే ఇజ్రాయెల్ రాజధాని సమీపంలో ఉగ్రదాడి చోటుచేసుకుంది. టెల్ అవీవ్ సమీపంలోని ఓ బస్టాండులోకి ట్రక్కు దూసుకు వచ్చి పలు వాహనాలను ఢీకొట్టింది. ఈ ఘటనలో దాదాపు 35 మంది గాయపడగా.. అందులో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటన ఇజ్రాయెల్ రక్షణ దళాలకు చెందిన గ్లిలాట్ బేస్ బయట జరిగింది. దీంతో అక్కడే ఉన్న సాయుధ దళాలు ట్రక్కు డ్రైవరును మట్టుబెట్టాయి. ఈ ఘటనను ఉగ్రచర్యగా ఇజ్రాయెల్ దళాలు అనుమానిస్తున్నాయి.

## అలీ ఖమేనీ ఆరోగ్య పరిస్థితి విషమం..!

**టెహ్రాన్(జనంసాక్షి):**టెహ్రాన్ దాడులకు ప్రతీకారంగా ఇజ్రాయెల్ శనివారం యుద్ధ విమానాలతో విరుచుకుపడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీకి సంబంధించిన ఓ కీలక విషయం వెలుగులోకి వచ్చింది.ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో వారసుడిగా ఎవరు బాధ్యతలు స్వీకరిస్తారనేదానిపై చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. ఈ మేరకు న్యూయార్క్ టైమ్స్ ఓ కథనంలో పేర్కొంది. 1989లో రుహోల్లా ఖొమేనీ మృతి తర్వాత ఆ దేశ సుప్రీం లీడర్‌గా అలీ ఖమేనీ బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఆయనకు 85 ఏళ్లు నిండాయి. వాస్తవానికి ఆయన వారసుడిగా భావించిన ఇబ్రహీం రైసీ ఇటీవల హెలీకాప్టర్ ప్రమాదంలో మరణించారు. దీంతో ఖమేనీ తర్వాత ఎవరు అనే చర్చ మొదలైంది. తాజాగా అలీ ఖమేని రెండో కుమారుడు మెజ్తాబా (55) వారసుడిగా బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉన్నట్లు న్యూయార్క్ టైమ్స్ కథనంలో పేర్కొంది. ఇజ్రాయెల్ ప్రతీకార దాడులకు ఎలా స్పందించాలనే దానిపై జరుగుతున్న చర్చల సమయంలో ఈ ప్రచారం మొదలైంది. దీనిపై ఇరాన్ నుంచి స్పష్టత రావాల్సి ఉంది.

**కాంగ్రెస్ సీనియర్ నేత ఇంద్రసేనారెడ్డి కన్నుమూత**

**హైదరాబాద్(జనంసాక్షి):**
కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ ఇంద్రసేనారెడ్డి కన్నుమూశారు. అనారోగ్య సమస్యలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.యువజన కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శిగానూ ఇంద్రసేనారెడ్డి సేవలందించారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. ఇంద్రసేనారెడ్డి మృతిపట్ల కాంగ్రెస్ నేతలు సంతాపం తెలిపారు.

## కాంగ్రెస్‌కు ప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలి

ధ్వంసం కాకుండా చూడాలి. బడా నేతలతో సహా రేవ్‌పార్టీలో ఉన్న వాళ్లందరినీ అరెస్టు చేయాలి' అని బండి సంజయ్ డిమాండ్ చేశారు.జన్వాడలో ఫామ్‌హౌస్‌పై సైబరాబాద్ ఎస్‌వోటీ పోలీసులు దాడులు చేశారు. ఇక్కడి రిజర్వ్ కాలనీలో ఉన్న రాజ్ పాకాల ఫామ్‌హౌస్‌లో శనివారం రాత్రి పార్టీ నిర్వహించారు. భారీ శబ్దాలతో ఈవెంట్ నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. 21 మంది పురుషులు, 14 మంది మహిళలను అదుపులోకి తీసుకున్నారు. 35 మందితో నిర్వాహకులు మద్యం పార్టీ నిర్వహించారు. ఫామ్‌హౌస్ యజమానిని కేటీఆర్ బావమరిది రాజ్ పాకాలాగా గుర్తించారు. ఇక్కడ డ్రగ్స్ పరీక్షలు నిర్వహించిన పోలీసులు.. విజయ్ మద్దూరి అనే వ్యక్తి కొకైన్ తీసుకున్నట్లు నిర్ధరించారు. ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు.

## భాజపాతోనే అక్రమ వలసలు నివారణ

చొరబాట్లను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. వీటిని తక్షణమే ఆపాలన్నారు. బంగ్లాదేశ్ నుంచి చొరబాట్లు, అవినీతి ఆగాలంటే 2026లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా ప్రభుత్వం ఏర్పాటుతోనే సాధ్యమన్నారు. బెంగాల్‌లో మహిళలకు భద్రత లేదని చెప్పడానికి సందేశ్ ఖాలీ హింస, ఆర్‌జీ కర్ ఆస్పత్రి ఉదంతాలే నిదర్శనమని చెప్పారు.బంగ్లాదేశ్ నుంచి భారత్‌కు అక్రమ వలసలు పెరగడం వల్ల దేశంలో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా(ఎతిబి రాష్ట్రజీష్ట్ర) ఆందోళన వ్యక్తంచేశారు.అక్రమ చొరబాట్లను ఆపినప్పుడే పశ్చిమ బెంగాల్‌లో శాంతి నెలకొంటుందన్నారు."అక్రమ వలసలు ఇండో-బంగ్లాదేశ్ శాంతికి హాని కలిగిస్తాయి. వీటిని పూర్తిగా నివారించాలంటే బెంగాల్ ప్రజలు 2026 ఎన్నికల్లో భాజపాను గెలిపించాలి. మా ప్రభుత్వం మాత్రమే అక్రమ వలసలను నివారించి, రాష్ట్రంలో శాంతి భద్రతలను నెలకొల్పగలదు" అని తెలిపారు.బెంగాల్లో శాంతిని నెలకొల్పేందుకు ల్యాండ్ పోర్ట్‌లు ముఖ్యమని షా పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య కనెక్టివిటీని, సత్సంబంధాలను మెరుగుపరచడంలో ఈ పోర్ట్‌లు కీలక పాత్ర పోషిస్తూ వాణిజ్య సంబంధాలను మెరుగుపరుస్తాయని అన్నారు. బెంగాల్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను మమతా బెనర్జీ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం దోచుకుంటుందని దుయ్యబట్టారు. గత పదేళ్లలో కేంద్ర ప్రభుత్వం రూ.56,000 కోట్ల నిధులను రాష్ట్రానికి ఇచ్చిందని వెల్లడించారు.పశ్చిమ బెంగాల్‌లోని భారత్-బంగ్లాదేశ్ సరిహద్దుల్లోని పెట్రాపోల్ ల్యాండ్ పోర్ట్‌లో కొత్త ప్యాసింజర్ టెర్మినల్ భవనం, కార్గో గేట్‌ను కేంద్రమంత్రి ప్రారంభించారు. పెట్రాపోల్ ల్యాండ్ పోర్ట్ వద్ద టెర్మినల్ భవన నిర్మాణానికి సుమారు రూ.500 కోట్లు వెచ్చించారు.

## మళ్లీ ఇరాన్ క్షిపణి కార్యక్రమం కోలుకోవడానికి ఏడాదికి పైగానే..!

జనంసాక్షి:ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు శనివారం తెల్లవారుజామున జరిపిన దాడుల్లో ఇరాన్ క్షిపణి కార్యక్రమాన్ని తీవ్రంగా దెబ్బతీశాయి. ఆ దేశ మిసైల్స్‌లో వినియోగించే ఘన ఇంధన మిశ్రమాన్ని తయారు చేసే డజనుకుపైగా ప్రదేశాలను ధ్వంసం చేశాయి. ఇక్కడి పరికరాలను ఇరాన్ సొంతగా తయారు చేయలేదు. వీటిని చైనా లేదా మరేదైనా దేశం నుంచి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. టెహ్రాన్‌లోని అణు శక్తి కేంద్రానికి రక్షణగా ఉన్న ఎస్-300 గగనతల రక్షణ వ్యవస్థను కూడా దారుణంగా దెబ్బతీసినట్లు సమాచారం. ఇక పర్చిన్ మిలిటరీ కాంప్లెక్స్‌లో డ్రోన్ల తయారీ యూనిట్‌ను ధ్వంసం చేశాయి.అరబ్‌కు చెందిన ఎల్పా కథనం ప్రకారం ఖైబర్, హాజ్ ఖాసీం బాలిస్టిక్ మిసైల్స్‌లో వినియోగించే ఘన ఇంధనాన్ని తయారు చేసే కర్మాగారం పూర్తిగా ధ్వంసమైనట్లు తెలుస్తోంది. ఇవే క్షిపణులను ఇజ్రాయెల్‌పై దాడికి గతంలో ఇరాన్ వినియోగించింది. ఈ కర్మాగారం ఇరాన్ మిసైల్ ప్రోగ్రామ్‌కు వెన్నెముకగా భావిస్తారు. దాడి దెబ్బకు అది పనికిరాకుండా పోయింది. ఇక్కడ దాదాపు 20 హెవీ ఫ్యూయల్ మిక్సర్లు ధ్వంసమయ్యాయి. ఒక్కోదాని ఖరీదు 2 మిలియన్ డాలర్ల వరకు ఉంటుందని అంచనా. ఇక్కడ ఆ మిక్సర్లను తిరిగి అమర్చాలంటే కనీసం ఏడాది సమయం పడుతుందని ఎల్పా కథనంలో పేర్కొంది. ఉత్పత్తి పాత స్థితికి చేరాలంటే మాత్రం రెండేళ్లు పట్టొచ్చని తెలిపింది.పర్చిన్ మిలిటరీ కాంప్లెక్స్‌లో మూడు భవనాలు దెబ్బతిన్నట్లు గుర్తించామన్నారు. ఈ ఘన ఇంధనం మిక్సర్‌ను తయారీ, ఎగుమతి చేయడంపై ఆంక్షలు ఉన్నాయి.





## ఏటా సదర్ ఉత్సవాలు అధికారికంగా నిర్వహిస్తాం

తీసుకునే యాదవులు ధర్మం వైపు నిలబడాలని కోరారు. ఇక నుంచి ఏటా ప్రభుత్వమే అధికారికంగా సదర్ ఉత్సవం నిర్వహిస్తుందని స్పష్టం చేశారు. మూసీ ఆధ్వానంగా తయారైందని, అందుకే మూసీని ప్రక్షాళన చేసి పునరుద్ధరించి అద్భుతమైన నగరంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ నగరం అభివృద్ధి చేయడం యాదవుల బాధ్యత కూడా అని ఉద్ఘాటించారు. యువకుడైన అనిల్ కుమార్‌ను రాజ్యసభకు పంపడం యాదవులపై ముఖ్యమంత్రికి ఉన్న ప్రత్యేక దృష్టికి నిదర్శనమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కాగా ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి యాదవులు తరలివచ్చారు. అలాగే నగర నలుమూలల నుంచి యాదవులు సదర్ దున్నలను తీసుకువచ్చి ఆడించారు. ఈ సందర్భంగా ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్ కోరిక మేరకు సీఎం రేవంత్‌రెడ్డి సదర్ స్టెప్పులు వేసి అందరిని అలరించారు.

## త్వరలోనే ఎల్‌ఏసీ వద్ద గస్తీలు మొదలవుతాయి

గస్తీ ఏర్పాట్లు పునరుద్ధరిస్తారని భావిస్తున్నా. దీనికి కొంత సమయం పట్టొచ్చు" అని ముంబయిలో ఆదివారం జరిగిన ప్రెస్‌కాన్ఫరెన్స్‌లో పేర్కొన్నారు. ఈ ఒప్పందంతో పలు ఆంక్షలు తొలగిపోనున్నట్లు పేర్కొన్నారు.బోర్డర్ మేనేజ్‌మెంట్, ఉద్రిక్తతలను తగ్గించడం కోసం ఏర్పాటు చేసినట్లు జైశంకర్ వెల్లడించారు. కొన్ని అంశాలు ఇంకా పరిష్కారం కావాల్సి ఉందన్నారు. భవిష్యత్తులో జరగబోయే చర్చల్లో సరిహద్దుల నిర్వహణ, స్థిరత్వంపై మాట్లాడతామన్నారు.చైనాతో చర్చల్లో పురోగతికి సైన్యం, దౌత్యబృందాల కృషే కారణమని జైశంకర్ పేర్కొన్నారు. దేశాన్ని రక్షించడం కోసం సైన్యం మన ఊహకు కూడా అందనంత కఠిన పరిస్థితుల్లో పనిచేస్తోందని కొనియాడారు. ఇటీవల ఒప్పందంతో కీలక ప్రాంతాలైన దెప్సాంగ్, దెమ్‌చోక్‌లో ఇరు దేశాలు బలగాల ఉపసంహరణ మొదలుపెట్టాయి. త్వరలో ఈ ప్రక్రియ పూర్తవుతుందని భావిస్తున్నారు. కొత్త ఒప్పందం కొన్ని ప్రాంతాలకే పరిమితమైంది. మిగిలిన చోట్ల పరిస్థితులపై చర్చలు జరుగుతున్నాయి. శనివారం జరిగిన కార్యక్రమంలో ఓ ప్రశ్నకు సమాధానం ఇస్తూ "అతి త్వరలోనే ఇరు దేశాల మధ్య మునుపటి తరహా సబంధాలు సాధ్యం కావొచ్చని భావిస్తున్నాను. దేనికైనా కొంతకాలం వేచి చూడాలి. వాళ్లు కూడా సర్దుకోవాలి కదా. దాదాపు నాలుగేళ్లుగా ఉద్రిక్తతలు కొనసాగాయి. సాధారణ పరిస్థితులు నెలకొనేందుకు కొంత సమయం అవసరమవుతుంది." అని జైశంకర్ సమాధానమిచ్చారు.

'బాంద్రా రైల్వేస్టేషన్‌లో

## భారీ తొక్కిసలాట

ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌కు వెళ్లాల్సిన నంబర్ 22921 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ప్లాట్ ఫామ్ మీదికి వచ్చింది. దాంతో జనం ఒక్కసారిగా రైలు ఎక్కేందుకు పరుగులు తీశారు. దాంతో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ తెల్లవారుజామున 5.56 గంటలకు ఈ విషాద ఘటన సంభవించింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ తొమ్మిది మంది ప్రయాణికులను రైల్వే భద్రత సిబ్బంది, జనరల్ పోలీసులు హుటాహుటిన సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. గాయపడ్డ వారిలో ఒకరిద్దరి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. ప్లాట్ ఫామ్ నంబర్ 1పై ప్రయాణికులు పోటెత్తడం, గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ అక్కడికి చేరుకోగానే తోపులాట చోటు చేసుకోవడానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.





## పంజాబ్‌లో భారీగా డ్రగ్స్ స్వాధీనం

ఇంటెలిజన్స్ వర్గాలకు సమాచారం అందడంతో.. పోలీసులు ఆపరేషన్ నిర్వహించారు.పాకిస్థాన్ నుంచి జలమార్గాల్లో మాదక ద్రవ్యాలను సరఫరా చేస్తున్న స్మగ్లర్లను అదుపులోకి తీసుకున్నామని రాష్ట్ర డీజీపీ గౌరవ్ పేర్కొన్నారు. వారి వద్ద ఉన్న పెద్ద రబ్బరు ట్యూబ్‌లు, తుపాకులు, 105 కేజీల హెరాయిన్, 31.93 కేజీల కెఫిన్ అన్‌హైడ్రస్, 17 కేజీల డీఎంఆర్ ఉన్నట్లు గుర్తించామన్నారు. పాకిస్థాన్‌కు చెందిన డ్రగ్ స్మగ్లర్‌తో సంబంధం ఉన్న నవజ్యోత్ సింగ్, లవ్‌ప్రీత్ కుమార్‌లను అదుపులోకి తీసుకున్నామని వెల్లడించారు. ఇందులో ప్రమేయం ఉన్న మరింత మంది నిందితుల కోసం గాలింపు చర్యలు చేపడుతున్నామన్నారు.

## క్షమాపణ చెబితే ప్రమాదం తప్పుతుంది

తెరపైకి వచ్చింది.బిష్ణోయ్ తెగకు బహిరంగ క్షమాపణలు చెప్తే ప్రమాదం తప్పే అవకాశముంటుందని రైతు నాయకుడు రాకేశ్ టికాయత్ ఇప్పటికే సల్మాన్‌కు సలహా ఇచ్చారు."బిష్ణోయ్ తెగతో సల్మాన్ ఖాన్‌కు ఎప్పటి నుంచో వివాదం ఉన్న విషయం తెలిసిందే. ఇది ఒక వ్యక్తి సమస్య కాదు. ఒక తెగ నమ్మకాలకు సంబంధించినది. అందుకే సల్మాన్ ఇప్పటికైనా బిష్ణోయ్‌లకు సంబంధించిన ఏదైనా ఆలయానికి వెళ్లి, గతంలో తాను చేసిన తప్పునకు బహిరంగ క్షమాపణలు చెప్పాలి. దీని వల్ల వారిలో ఆయనపై ఉన్న కోపం పోతుంది. లేదంటే ఈ సమస్య ఇంతటితో ఆగదు. ఆయన ప్రాణాలకు ముప్పు తెస్తుంది" అని టికాయత్ ఆందోళన వ్యక్తం చేశారు. వారు (లారెన్స్ గ్యాంగ్) దుర్మార్గులని.. జైల్లో ఉండి ఇదంతా నడిపిస్తున్నారన్నారు. అతడు ఎప్పుడు ఎవరికి, ఏ రకంగా హానీ తలపెడతాడో తెలియదని.. క్షమాపణ కోరితే విభేదాలు తొలగిపోయి ప్రశాంతంగా ఉండొచ్చని సల్మాన్‌కు సూచించారు.కృష్ణజింకలను వేటాడిన కేసు నేపథ్యంలో ఇప్పటికే పలుమార్లు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి సల్మాన్‌ఖాన్‌కు బెదిరింపులు వస్తున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్‌లో బాంద్రాలోని గెలాక్సీ అపార్ట్‌మెంట్ వద్ద ఇద్దరు వ్యక్తులు కాల్పులు జరిపారు. ఇటీవల ఎన్సీపీ నేత బాబా సిద్దీఖీ దారుణహత్యకు గురయ్యారు. దానిని తామే చేశామని లారెన్స్ ముఠా ప్రకటించుకుంది. దీంతో సల్మాన్ నివాసం వద్ద మహారాష్ట్ర ప్రభుత్వం భద్రతను పెంచింది. తాజాగా ఆయన బుల్లెట్ ప్రూఫ్ కారు సైతం కొనుగోలు చేశారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆయన తండ్రి సలీం ఖాన్ మాట్లాడుతూ "సల్మాన్‌కు మూగజీవాలను వెంటాడటం ఇష్టం ఉండదు. జంతువులను ప్రేమిస్తాడు. క్షమాపణ చెబితే తప్పు చేసినట్లు అంగీకరించినట్లే. బొద్దింకలను చంపడం కూడా తనకు తెలియదు" అని పేర్కొన్నారు.

## స్కామ్‌ల వలలో పడొద్దు

ఏ దర్యాప్తు సంస్థలు ఫోన్లు, వీడియో కాల్స్ ద్వారా మిమ్మల్ని సంప్రదించవన్నారు. నేరగాళ్ల నుంచి కాల్స్ వస్తే 1930 నంబర్ లేదా సైబర్ క్రైమ్ పోర్టల్ సాయంతో ఫిర్యాదు చేయాలన్నారు.

దోచుకోవడానికే

## మూసీ పునరుజ్జీవం

నాచారంలో ఎస్టీపీని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి కేటీఆర్ పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. హైదరాబాద్ విశ్వనగరంగా ఎదగడంలో తమ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళుతున్నదని చెప్పారు. పదేండ్లపాటు ప్రణాళికబద్ధంగా ఒక్కో రంగాన్ని సరిదిద్దుకుంటూ వచ్చామన్నారు. ఇంటింటికీ నీళ్లు ఇచ్చే తొలి రాష్ట్రంగా తెలంగాణను మార్చామని తెలిపారు.'హైదరాబాద్‌లో తాగునీరు, కరెంటు కష్టాలు లేకుండా చేశామన్నారు. వర్షాలతో వరదలు పోటెత్తకుండా చర్యలు తీసుకున్నాం. కోట్ల రూపాయలతో సిటీలోని నాలాలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీని అభివృద్ధి చేశాం. మూసీ నీరు శుద్ధి కోసం ఎస్టీపీలు ఏర్పాటు చేశాం. ప్రతిరోజు దాదాపు 20 కోట్ల లీటర్ల మురుగు నీటిని శుద్ధి చేసేలా చర్యలు తీసుకున్నాం. వందశాతం మూసీ నీటి శుద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం చర్యలు తీసుకున్నది. మురుగునీటి శుద్ధితో ఆరోగ్య సమస్యలు దూరమవుతాయి. సుమారు నాలుగు వేల కోట్లతో ఎస్టీపీలు ఏర్పాటు చేశాం. బీఆర్ఎస్ హయాంలో కట్టిన ఎస్టీపీలతోనే మురుగునీరు శుద్ధి అవుతున్నది. ఎల్బీనగర్‌లో భారతదేశంలోనే అతిపెద్ద ఎస్టీపీని నిర్మించాం. మూసీపై 14 బ్రిడ్జిలు కట్టడానికి ప్రణాళిక రచించాం. మొత్తం రూ.20 వేల కోట్లతో మూసీ అభివృద్ధికి ప్రణాళిక రచించాం. ఇప్పుడు రేవంత్ లక్షన్నర కోట్లతో మూసీ సుందరీకరణ అంటున్నారు. ఢిల్లీకి మూటలు పంపేందుకు మూసీ మాటున మూటలు వెనకేస్తున్నారు.కేసీఆర్ ఎప్పుడో మూసీ పునరుజ్జీవనం పనులు మొదలుపెట్టారు. ఇప్పుడు మీరు వచ్చి కొత్తగా చేయాల్సింది ఏమీ లేదు. రుణమాఫీకి, రైతుబంధుకు ప్రభుత్వం వద్ద పైసలు లేవు. ఏ పథకం అమలు చేయాలన్నా పైసలు లేవని మంత్రులు అంటున్నారు. మూసీ పునరుజ్జీవనానికి మాత్రమే ప్రభుత్వం వద్ద పైసలు ఉన్నాయి. మూసీ పునరుజ్జీవనానికి రూ.లక్షన్నర కోట్లు ఖర్చవుతాయని సీఎం రేవంత్ చెప్పారు. మూసీ పునరుజ్జీవం ఎవరికోసం చేస్తున్నారు. స్థిరాస్తి వ్యాపారానికి కాదా?. మూసీ పేరు చెప్పి కాంగ్రెస్ దోచుకుంటుంది. మూసీ సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదు.. లూటిఫికేషన్‌కే వ్యతిరేకం. పేదలకు బీఆర్ఎస్ ఎప్పుడూ అండగా ఉంటుంది. ఆరు గ్యారంటీలు అమలు చేసే వరకు పోరాడుతాం. ప్రజా సమస్యల పరిష్కారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ముందుంటారని' కేటీఆర్ చెప్పారు.

## కానిస్టేబుళ్లపై తక్షణమే సస్పెన్షన్ ఎత్తివేయాలి

జితేందర్‌ను హరీశ్ రావు కోరారు.గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో ఏక్ పోలీస్ విధానాన్ని అమలు చేయాలని బెటాలియన్ పోలీసుల కుటుంబ సభ్యులు, కానిస్టేబుళ్లు ఆందోళనలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అయితే శనివారం బెటాలియన్లలో ఆందోళనలు నిర్వహించిన కానిస్టేబుళ్లపై ప్రభుత్వం శాఖాపరమైన చర్యలు తీసుకున్నది. క్షమశిక్షణా రాహిత్యంగా పరిగణిస్తూ 39 మంది కానిస్టేబుళ్లను సస్పెండ్ చేసింది. ఈ నేపథ్యంలో వారిపై సస్పెన్షన్ ఎత్తివేసి తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని హరీశ్ రావు డీజీపీని కోరారు. మరోవైపు కానిస్టేబుళ్ల సస్పెన్షన్‌పై రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు ఆందోళనలు నిర్వహిస్తున్నారు.

## పేదల సంక్షేమమే ఎజెండా..

మాట్లాడుతూ యడవల్లి లో కొలువై ఉన్న మనందరి ఆరాధ్య దైవమైన యోగానంద లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో మనందరికీ శుభం జరగాలని ప్రతి కార్యక్రమాన్ని ఇక్కడి నుంచే తాను ప్రారంభిస్తానని చెప్పారు. నియోజకవర్గంలో చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర, ఎన్నికల ప్రచారం ఈ దైవ సన్నిధి నుంచే ప్రారంభించడం దేవుడు ఆశీస్సులు, మీ అందరి దీవెనలతో విజయం సాధించానని వివరించారు. యడవెల్లి గ్రామ అభివృద్ధికి ఇప్పటికి 13 కోట్ల రూపాయలు కేటాయించినట్లు వివరించారు. యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవాలయం అభివృద్ధి కోసం రూ.4.74 కోట్లు, యడవెల్లి గ్రామం నుంచి మాదాపూర్ కట్టలూరు గ్రామానికి 8 కోట్ల రూపాయలతో బిటి రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు చెప్పారు. గత పది సంవత్సరాలు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించకపోవడం వల్ల అనుకున్నంత అభివృద్ధి చేయలేకపోయమన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మధిర నియోజకవర్గ అభివృద్ధికి పెద్ద ఎత్తున



నిధులు తీసుకు వస్తున్నట్లు చెప్పారు. మధిర శాసనసభ్యుడిగా గెలిపించడం వల్ల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ఉన్న నేను ప్రభుత్వంలో కీలకంగా ఉండటంవల్ల నిధులు తీసుకురాగలుగుతున్నానని వివరించారు. ఈ ఐదు సంవత్సరాలు ఒక నిమిషం కూడా వృధా చేయకుండా గురుకుల పరుగులతో రాష్ట్రాన్ని, మన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని చెప్పారు. ఒక నిమిషం వృధా చేసిన అభివృద్ధిలో వెనుకబడి పోతామన్న విషయాన్ని గ్రహించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**మరికొద్ది రోజుల్లో బస్సు యజమానులుగా ద్వాక్రా మహిళలు**

మహిళాభివృద్ధిలో దేశానికి తెలంగాణ ఆదర్శమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం కలెక్టరేట్‌లోని మహిళా శక్తి క్యాంటీన్, బస్సు షెల్టర్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.వడ్డీలేని రుణాలు ఇచ్చి మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతామన్నారు. వాళ్లకు రూ.25 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు."ఆర్టీసీలో ద్వాక్రా సంఘాలను భాగస్వామ్యం చేయాలని ఆలోచిస్తున్నాం. మరికొద్ది రోజుల్లో ద్వాక్రా మహిళలు బస్సు యజమానులుగా మారతారు. వాళ్లకు వడ్డీ లేని రుణాలు ఇచ్చి ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేయిస్తాం. ఆ వాహనాలను ఆర్టీసీకి అద్దెకు ఇప్పిస్తాం. మహిళల భాగస్వామ్యంతో ఖమ్మంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తాం. వడ్డీ లేని రుణాల పంపిణీని ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలి" అని భట్టి విక్రమార్క తెలిపారు.

## జన్వాడలో ఫామ్‌హౌస్‌లో రేవ్‌పార్టీ

మహిళలు సహా మొత్తం 42 మందితో నిర్వాహకులు మద్యం పార్టీ నిర్వహించారు.ఫామ్‌హౌస్ యజమానిని కేటీఆర్ బంధువు రాజ్ పాకాలగా గుర్తించారు. ఇక్కడ డ్రగ్స్ పరీక్షలు నిర్వహించిన పోలీసులు.. విజయ్ మద్దూరి అనే వ్యక్తి కొకైన్ తీసుకున్నట్లు నిర్ధరించారు. ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. విదేశీ మద్యం సహా భారీగా మద్యం స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ యాక్ట్ సెక్షన్ 34 కింద మరో కేసు నమోదు చేశారు. క్యాసినో పరికరాలు, ప్లేయింగ్ కార్డ్స్, ప్లాస్టిక్ కాయిన్స్ సైతం ఇక్కడ లభ్యమయ్యాయి. దీంతో క్యాసినో నిర్వహించినట్లు పోలీసులు అనుమానిస్తున్నా రు.

**పరారీలో రాజ్ పాకాల**

జన్వాడ ఫామ్‌హౌస్ పార్టీ కేసులో విచారణ చేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ శ్రీలత తెలిపారు. ఏ1గా ఫామ్‌హౌస్ సూపర్‌వైజర్ కార్తిక్, ఏ2గా రాజ్ పాకాలను చేర్చామన్నారు.నిబంధనలను ఉల్లంఘించి పార్టీ నిర్వహించారని చెప్పారు. కర్ణాటక లిక్కర్‌తో పాటు విదేశీ మద్యం కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు. ఏడు లీటర్ల విదేశీ మద్యాన్ని సీజ్ చేశామని చెప్పారు. ఫామ్‌హౌస్ యజమాని, మాజీ మంత్రి కేటీఆర్ బంధువు రాజ్ పాకాల పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ విచారణలో మరికొన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని సీఐ వివరించారు.జన్వాడ ఫామ్‌హౌజ్‌లో మద్యం పార్టీకి ఆతిథ్యం ఇచ్చారన్న కారణంతో రాయదుర్గంలోని రాజ్‌పాకాల ఇంటి వద్ద ఉద్రిక్తత నెలకొంది. రాయదుర్గంలోని ఓరియన్ విల్లాలో రాజ్ పాకాల ఉన్నట్లు సమాచారం అందుకున్న ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు నిర్వహించేందుకు అక్కడికి వెళ్లారు. విల్లాకు తాళం వేసి ఉండటంతో ఎక్సైజ్ సిబ్బంది కాసేపు వేచి చూశారు. సమీపంలోని మరో విల్లాలో ఉన్నారని సమాచారం రావడంతో అధికారులంతా అక్కడికి వెళ్లారు.ఈలోగా భారీ సంఖ్యలో అక్కడికి చేరుకున్న భారాస నేతలు, కార్యకర్తలు ఆందోళనకు దిగారు. తనిఖీలకు ప్రయత్నించిన ఎక్సైజ్ అధికారులతో వాగ్వాదానికి దిగారు. సెర్చ్ వారెంట్ లేకుండా ఎలా తనిఖీలు చేస్తారని ప్రశ్నించారు. ఇదంతా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కనుసన్నల్లోనే జరుగుతోందని, ప్రజా సంక్షేమం మరిచి ప్రభుత్వం వ్యక్తిగత కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని భారాస నేతలు విమర్శలు గుప్పించారు.

**జన్వాడలో సోదాలు చేసి.. రాయదుర్గంలో రచ్చ చేయడం సరికాదు: భారాస**

జన్వాడ ఫామ్‌హౌస్‌పై దాడుల నేపథ్యంలో రాయదుర్గంలోని ఓరియన్ విల్లాస్‌లో పోలీసులు సోదాలు నిర్వహించారు. దీనిపై భారాస నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జన్వాడ ఫామ్‌హౌజ్‌కు ఓరియన్ విల్లాస్‌కు సంబంధమేంటని ప్రశ్నించారు. పార్టీ జరిగిన ప్రదేశం వదిలేసి గేటెడ్ కమ్యూనిటీలో ఎలా తనిఖీలు నిర్వహిస్తారని మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, వేముల ప్రశాంత్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సబితా ఇంద్రారెడ్డి తదితరులు మాట్లాడారు."కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల జన్వాడలో సొంతిల్లు కట్టుకొని గృహప్రవేశం చేశారు. వారి కుటుంబ సభ్యులంతా అక్కడ కలుసుకున్నారు. పోలీసులు మాత్రం అక్కడ సీన్ మొత్తం మార్చారు. కేటీఆర్ ఎదుగుదల ఓర్వలేకే ఇలాంటి చర్యలకు దిగుతున్నారు. అక్కడ కేవలం 4 బాటిళ్లు మాత్రమే ఉన్నాయి. దీనికి అంత రాద్ధాంతం చేయాల్సిన అవసరం ఏముంది? నాలుగు బాటిళ్లు ఎక్కువగా ఉన్నాయని కేసు నమోదు చేస్తామన్నారు. అంతవరకు బాగానే ఉంది. డ్రగ్స్, క్యాసినో ఇవన్నీ తెరమీదకు ఎందుకు తీసుకొస్తున్నారు? జన్వాడ ఎక్కడుంది. గేటెడ్ కమ్యూనిటీలోని రాజ్ పాకాల ఇల్లు ఎక్కడుంది. అక్కడ పార్టీలు జరిగితే.. ఇక్కడ సోదాలు చేయడమేంటి? రాజకీయాల్లో విమర్శ, ప్రతి విమర్శలు ఉంటాయి. కానీ, వ్యక్తిగతమైన కక్షలు రాజకీయాల్లో మొదటిసారి చూస్తున్నా. సెర్చ్ వారెంట్ లేకుండా బలవంతంగా ఇంట్లోకి వెళ్లడం ఏంటి? ప్రజాస్వామ్యం అంటే ఇదేనా? కచ్చితంగా దీనిపై న్యాయ పోరాటం చేస్తాం. ఇలాంటి ఉద్దేశ పూర్వక కుట్రలకు స్వస్తిపలకాలి" అని తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. కాంగ్రెస్ నేతల స్కామ్‌లను ప్రశ్నిస్తున్నందుకే కేటీఆర్ బంధువులను రేవంత్‌రెడ్డి టార్గెట్ చేశారని మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఆరోపించారు. కేటీఆర్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక కుటుంబ సభ్యులను లాగుతున్నారని మండిపడ్డారు. "తనిఖీల్లో డ్రగ్స్ లాంటివి దొరకలేదు. కేవలం 7 బాటిళ్లు ఉన్నాయి. 4 బాటిళ్లు ఎక్కువగా ఉండడంతో కేసు నమోదు చేస్తున్నాం అని పోలీసులు అన్నారు. జన్వాడలో పార్టీ జరిగితే, గేటెడ్ కమ్యూనిటీలో సోదాలు చేస్తున్నారు. సెర్చ్ వారెంట్ లేకుండా ఇంట్లోకి వెళ్లి, వాళ్లే ఏదో పెట్టి.. ఇదిగో దొరికిందంటూ కొత్త వివాదానికి తెరలేపుతారేమో. మా న్యాయవాది, లేదా ఓ జడ్జి సమక్షంలో సోదాలు చేయండి. ఓ పెద్ద నేత నేతృత్వంలో ఇదంతా జరుగుతోందని మాకు తెలుసు. నలుదిక్కులా కెమెరాలు పెట్టి తనిఖీలు చేయండి. లేదంటే తక్షణమే అక్కడ సోదాలు ఆపండి" అని వేముల డిమాండ్ చేశారు. " తెలంగాణలో ప్రతి కార్యక్రమానికి మద్యం సహజమన్నారు.



## పారమిత హెరిటేజ్ పాఠశాల హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో 2కె వాక్

కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 27 (జనంసాక్షి) : స్థానిక కొత్తపల్లి మండలం పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాల హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో మానేరు డ్యాం దగ్గర నిర్వహించిన 2కె వాకింగ్ మారథాన్‌ను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా??ఇ. ప్రసాదరావు పాఠశాల జెండాను ఊపి ప్రారంభించారు. ఈ వాక్ మారథాన్ లో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు అనూకర్ రావు, రమణ, హన్మంతరావు, ప్రిన్సిపాల్ గోపీకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సుమారు 350 మంది ఉత్సాహంగా పాల్గొని దిగువ మానేరు డ్యాం కరకట్ట వెంబడి 2 కి.మీ ల వాక్ ని విజయవంతంగా పూర్తిచేశారు. ఇందులో భాగంగా హెల్త్ క్లబ్ విద్యార్థులు సందేశాత్మక పోస్టర్లు, కరపత్రాలను రూపొందించి తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. రోజువారీ నడక యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహిస్తూ కుటుంబాలతో నేరుగా కలుసుకోవడానికి వారు చొరవ తీసుకున్నారు. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాదరావు మాట్లాడుతూ... ప్రతీ ఒక్కరు శారీరకంగా, మానసికంగా సమయం కేటాయించి యోగా, వాకింగ్ లాంటివి చేసినప్పుడే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఏ పనినైనా సమర్థవంతంగా చేయగలుగుతామని చెప్పారు. విద్యార్థులలో రోజువారీ నడక యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడం, ఒత్తిడి స్థాయిలను తగ్గించడం ఈ కార్యక్రమ ముఖ్యోద్దేశం అని ప్రిన్సిపాల్ గోపీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు, డైరెక్టర్లు అనూకర్ రావు, రమణ, హన్మంత రావు, ప్రిన్సిపాల్ గోపీకృష్ణ, సమన్వయకర్తలు నాగరాజు, రాము, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ పథకాల్లో చిత్తశుద్ధి

- గత ప్రభుత్వంలో గొర్రెల, చేప పిల్లల పంపిణీలో అవినీతి
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ
- మత్స్యకారుల అభివృద్ధి కోసం నూరుశాతం రాయితీతో చేప పిల్లల పంపిణీ



రేగొండ, అక్టోబర్ 27 (జనం సాక్షి) : కాంగ్రెస్ ప్రభుత్వ పథకాల్లో చిత్తశుద్ధి ఉందని, గత ప్రభుత్వంలో గొర్రెల, చేప పిల్లల పంపిణీలో అవినీతి జరిగిందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ ఆరోపించారు. మండల కేంద్రంలోని జాతీయ రహదారి పక్కన ఉన్న చౌటుకుంట లో ఆదివారం జిల్లా మత్స్య శాఖ అధికారి అవినాష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత చేప పిల్లల పంపిణీలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చెరువులో మొత్తం 13,500 చేప పిల్లలను కాంగ్రెస్ నేతలు, మత్స్య శాఖ అధికారులతో కలిసి వదిలారు.మండలంలో మొత్తం మరో 6 లక్షల చేప పిల్లలను మత్స్య సంఘాల ద్వారా వివిధ చెరువుల్లో వదిలారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మత్సకారుల ఆర్థికాభివృద్ధికి నూరు శాతం రాయితీపై ఉచిత చేప పిల్లలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మత్యకారుల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందన్నారు. ఉచిత చేప పిల్లలు పంపిణీ ద్వారా మత్యకారులకు ఆదాయ వనరులను మెరుగుపరుచుకోవడంతో పాటు జలాశయాలల్లో చేపల ఉత్పత్తిని పెంచేందుకు దోహదపడుతుందన్నారు.గత ప్రభుత్వ హయాంలో గొర్రెలు, చేపలు పథకాలలో అవినీతికి పాల్పడినట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలులో చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు తెలిపారు.

**సీఎం రిలీఫ్ చెక్కులను లబ్దిదారులకు అందజేసిన ఎమ్మెల్యే గండ్ర**

మండల కేంద్రంలోని రైతు వేదికలో రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 41 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అందజేశారు. ఆ చెక్కుల మొత్తం విలువ రూ.10.38 లక్షలు కాగా ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజల కుటుంబాలకు ఎంతో ఆసరా గా నిలుస్తుందని, అవసరమైన బాధితులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య, జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కృష్ణయ్య,నాయకులు పున్నం రవి,మేకల బిక్షపతి,పట్టెమ్ శంకర్,నిమ్మల విజేందర్, నీరటి భద్రయ్య,మైస బిక్షపతి,ముప్పు శ్రీను, ప్రతాప్ రెడ్డి,రవి సామ్రాట్,వావిలాల రమేష్,పల్నాటి శ్రీనివాస్, కోలేపాక సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## మతోన్మాద దోపిడీ విదానాలకు ప్రత్యామ్నాయం

# మార్క్సిజం, అంబేద్కర్ ఆలోచన విధానమే

- ఎంసిపిఐయు మంచిర్యాల జిల్లాకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్



బెల్లంపల్లి, అక్టోబర్ 27 (జనంసాక్షి) : దేశంలో పెట్రేగిపోతున్న మతోన్మాద దోపిడి విధానాలకు ప్రత్యామ్నాయం మార్క్సిజం అంబేద్కర్ ఆలోచన విధానమే ఏకైక మార్గమని అందుకోసం నికరంగా నిలబడి ముందుకు సాగుతున్న పార్టీ ఎంసిపిఐయు మాత్రమే అని ఆజిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ అన్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలో పార్టీ జిల్లాసహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ అధ్యక్షతన ప్రస్తుత రాజకీయాలు, మార్క్సిజం, అంబేద్కర్ ఆలోచన విధానం అనే అంశంపై ఎంసిపిఐయు వ్యవస్థాపకుడు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ 16వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన స్మారక స్థూపం వద్ద వారి చిత్రపటానికి పార్టీ, ప్రజా సంఘాల నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లాకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సభ అధ్యక్షుడు పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ 77 సంవత్సరాల స్వాతంత్ర భారత దేశంలో ఆకలి, దారిద్రం, నిరుద్యోగం. ఆత్మహత్యలు, అత్యాచారాలు, హింసతో పాటు కుల-మత బేధాలు, ప్రాంతీయ తత్వాలను పాలకవర్గాలు అనైతిక రాజకీయ విధానాలతో పెంచి పోషిస్తూ సెక్యులర్ పేరుతో కాంగ్రెస్ పార్టీ దేశాన్ని సుదీర్ఘ కాలం పాలించిన ఆర్థిక దోపిడితో పాటు కులమత తత్వాలను పెంచి పోషించిందని, ఆర్ఎస్ఎస్ భావజాలంతో మూడోసారి కేంద్రాన్ని పాలిస్తున్న బిజెపి కూడా తన మత భావాజాలన్నీ పెంపొందించుకుంటూ మైనార్టీ మతాలపై, దళిత, గిరిజన, అట్టడుగు వర్గాలపై మనువాద పాలన పేరుతో దాడులకు పూనుకుంటూ వస్తుందని అన్నారు. గత పాలకవర్గం లాగానే కార్పొరేట్, పెట్టుబడుదారి వర్గాలకు దేశ సంపదను ఆదాని, అంబానీలకు కట్టబెట్టిందని, తన మతోన్మాద పెట్టుబడుదారి, ఆర్థిక విధానాలను ప్రశ్నించిన వారిపై పాసీజంతో దురాహంకార పూరితమైన ఉన్మాదా చర్యలకు పూనుకుంటుందని, ఎన్నికల కమిషన్, న్యాయవ్యవస్థ లాంటి స్వతంత్ర వ్యవస్థలను తన గుప్పిట్లో పెట్టుకొని దేశ రాజకీయ వ్యవస్థలను కలుషితం చేస్తుందని అన్నారు. భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉన్నదని, ఒకే దేశం, ఒకే మతం, ఒకే భాష అంటూ ఒకే ఎన్నికల పేరుతో జమిలి ఎన్నికల విధానానికి ఒడిగట్టి ప్రజాస్వామ్య విలువలను, రాజ్యాంగ విలువలను సమాధి చేస్తుందని అన్నారు. అనేక ఆంక్షల నేపథ్యంలో సాధించుకున్న మన తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన గత బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ కూడా రాష్ట్ర అభివృద్ధి పేరుతో కేంద్రంలోని బిజెపి చేసిన తప్పుడు చట్టాలను ప్రజా వ్యతిరేక విధాలను బలపరుస్తున్నాయని, కేంద్రంలోని బిజెపి అనుసరిస్తున్న పాసిస్ట్, మనువాద విధానాలకు, సెక్యులర్ ముసుగులో ఉన్న కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకంగా కార్పొరేట్, పెట్టుబడిదారీ ఆర్థిక విధానాలను కొనసాగిస్తున్న దోపిడి వర్గాల పాలనలో సమస్త హక్కులు కోల్పోతున్న శ్రామిక వర్గ ఐక్య పోరాటాల బలోపేతానికి మార్క్సిజమే మార్గదిశగా, తరతరాలుగా అసమానలతో అణిగిమనిగి ఉన్న భారత సమాజాన్ని అంబేద్కర్ ఆలోచన విధానంతో నిర్మూలించే దిశగా రాజకీయ ఆర్థిక సామాజిసమానత్వాన్ని బహుజనులకు రాజ్యాధికారాన్ని సాదించేందుకు ఎంసిపిఐయు పార్టీ ముందుండి పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్, మండల కార్యదర్శి సతీష్, మహిళ సమాఖ్య నాయకులు కాంపల్లి రాధ, దుర్గం లక్ష్మి, కామెర పద్మ, యువజన, విద్యార్థి నాయకులు నరేష్, శేఖర్, సాయి, రాం, మహేష్, ఆకాష్, అరుణ్ వివిధ మండలాల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రక్త దానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి

- స్టేషన్ ఘన్పూర్ ఏసిపి భీమ్ శర్మ



స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 27, ( జనం సాక్షి ) : యువత రక్తదానంచేసి మరొకరి ప్రాణాలు కాపాడేందు కు ప్రాణదాతలుగా నిలవాలని స్టేషన్ ఘన్పూర్ ఏసిపి భీమ్ శర్మ అన్నారు. సిపి వరంగల్ దేశానుసారం ఆది వారం రోజున అమరవీరుల సంస్మరణ దినోత్సవం లో భాగంగా ఘనపూర్ సబ్ డివిజన్ పోలీస్ పోలీస్ వారి ఆధ్వర్యంలో మాగార్డెన్ నందు రక్తదాన శిబిరం ఏర్పా టు చేయడం జరిగింది. ఈ రక్తదాన శిబిరాన్ని ఏసీపీ భీమ్ శర్మ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ ఈ శిబిరంలో మొత్తం 102 యూనిట్స్ బ్లడ్ ను 102 మంది దాతల ద్వారా రెడ్‌క్రాస్ సొసైటీ తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ రక్త దానం చేయడం వల్ల ఎంతోమందికి ప్రాణదానం చేయ డం జరుగుతుందని అన్నారు. రక్తదానం చేసి మరో ముగ్గురు ప్రాణాలు కాపాడవచ్చని అన్నారు. రక్తదానం చేసిన యువతకు ఏసీపీ బీమ్ శర్మ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ఘన్పూర్ సిఐ జి వేణు , రఘునాథ్ పెల్లి సిఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, స్టేషన్ఘన్పూ ర్ ఎస్ఐ వినయ్ కుమార్, చిల్పూర్ ఎస్ఐ నవీన్ కుమార్, డాక్టర్లు, వైద్య సిబ్బంది, ఘనపూర్ పోలీస్ సిబ్బంది, యువత పాల్గొన్నారు.

# రాళ్లవాగు కరకట్ట నిర్మాణానికి 255కోట్ల నిధులు

- సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



మంచిర్యాల ప్రతినిధి, అక్టోబర్ 27 (జనంసాక్షి) : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాళ్లవాగు కరకట్ట నిర్మాణానికి నిధులు తీసుకువస్తానని శాసనసభ ఎన్నికల్లో ఇచ్చిన హామీని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నిలబెట్టుకున్నారని, కరకట్ట నిర్మాణానికి 255 కోట్ల నిధుల మంజూరుకు ఎమ్మెల్యే కృషి చేశారని మంచిర్యాల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తుమ్మల నరేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాళ్లవాగు కరకట్ట నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, నీటిపారుదల శాఖ మాత్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ సాగర్ రావు ల చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా పట్టణాధ్యక్షుడు తూముల నరేష్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాళ్లవాగు ప్రతి వర్షాకాలంలో ఉప్పొంగడంతో పలు కాలనీల ముంపుకు గురై ఆర్థికంగా బాగా నష్టం వాటిల్లేదన్నారు. రాళ్లవాగు పాత మంచిర్యాల సమీపంలో గోదావరి నదిలో కలుస్తున్న ప్రాంతంలో బ్యాక్ వాటర్ మూలంగా పట్ట ణంలోని పలు కాలనీలు వర్షాకాలంలో ముంపుకు గురై ప్రజలు కట్టుబట్టలతో పునరావాస కేంద్రాలకు తరలివెళ్లేవారని అన్నారు. రాళ్లవాగు కరకట్ట నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపించి నిధులు రావడానికి కృషి చేసిన మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ కు కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిట్ల సత్యనారాయణ ,బానేశ్ తదితరులు పాల్గొన్నారు.

# రంగాపూర్‌కు రహదారి వేయండి

- విలేకరులకు రహదారి కష్టాలు వెల్లబోసుకున్న గ్రామస్తులు



గోవిందరావుపేట అక్టోబర్ 27 (జనం సాక్షి) : రంగాపురం రహదారికి మోక్షం ఎప్పుడు ఎక్కడ అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఆదివారం ప్రింట్ మీడియా తో రహదారి బాధలను గ్రామస్తులు చెప్పుకున్నారు. మండల కేంద్రం నుండి సుమారు నాలుగు కిలోమీటర్ల దూరంలో రంగాపురం గ్రామం ఉంది. గతంలో చిన్నచిన్న గుంతలతో రహదారి ఓ మాదిరిగా ఉండేది. సుమారు కోటి రూపాయల వ్యయంతో రహదారి వరమ్మత్తులకు మంజూరి కాగ సంబంధిత కాంట్రాక్టర్ పనులు ప్రారంభించి సంవత్సరాలు గడుస్తున్న పూర్తి చేయకపోవడంతో గ్రామానికి ప్రస్తుత పరిస్థితుల్లో వాహనాలు వెళ్ళలేనీ పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం వ్యవసాయం వరి కోతలు మొదలయ్యాయి. గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తారు. ధాన్యం లోడింగ్ కు లారీల వాళ్లు రాము అంటున్నారు. రహదారి బాగా లేనందున లారీలు అక్కడి వరకు రావని మరో రెండు కిలోమీటర్ల దూరం ధాన్యాన్ని తరలిస్తే లోడు చేసుకుంటామని అంటున్నారు. ధాన్యాన్ని తరలించేందుకు ఒక్కొక్క ట్రాక్టర్ కు వెయ్యి రూపాయల అదనపు భారం పడుతుందని గ్రామస్తులు రైతులు అంటున్నారు. వర్షాకాలం అన్ని రోజులు నరకం చూసామని ఆటోలు కూడా వెళ్లలేని పరిస్థితులను చూసామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. పనులు పూర్తి చేయాల్సిన గుత్తేదారు పత్త లేకుండా పోయాడని, పనులను పర్యవేక్షించాల్సిన అధికారులు అడ్రస్ లేకుండా పోయారని ఏం చేయాలో తెలియని దిక్కుతోచని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నామని తెలుపుతున్నారు. సంవత్సరాల తరబడి పూర్తి చేయని కాంట్రాక్టర్కు ఇప్పటివరకు అధికారులు నోటీసులు కూడా ఇవ్వకపోవడం దురదృష్టకరమని అంటున్నారు. గుత్తేగారు ఇచ్చే మామూళ్లకు కక్కుర్తి పడి అధికారులు తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అంటున్నారు. గతంలో ఎన్నోసార్లు అధికారులకు మంత్రులకు మొరపెట్టుకున్న లాభం లేకపోయిందని మరోమరు మరో ప్రయత్నం చేద్దామని ఇప్పుడు పత్రికల ద్వారా విన్నవించుకుంటున్నావని అన్నారు. ఏ అధికారి కూడా గ్రామానికి రావడానికి సాహసించడం లేదని, అత్యంత దుర్భరమైన పరిస్థితులను రహదారి ద్వారా వెళ్లదీస్తున్నామని గ్రామస్తులు అక్కసు వెళ్ళగకుతున్నారు. మంత్రి సీతక్కకు కూడా పలుమార్లు విజ్ఞప్తి చేయడం జరిగిందని, ఇప్పటికైనా మంత్రి గాయపరిచి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నామని అన్నారు. స్కూలు బస్సు మరియు అత్యవసర పరిస్థితుల్లో రావలసిన అంబులెన్సులు అతి కష్టం మీద వస్తూ మీరేమో గ్రామస్తులు ఏమి రహదారి ఎందుకు పట్టించుకోవడం లేదు అని అంటున్నారని అన్నారు. ఇప్పటికైనా పంచాయతీరాజ్ ఏఈ ,డీఈ, ఈఈ లు స్పందించి, మా గ్రామస్తుల బాధతో చలించి, రహదారి మరమత్తుల పనులలో కదలిక తీసుకువస్తారని ఆశిస్తున్నామని అన్నారు. లేకుంటే వేరే కాంట్రాక్టర్ ద్వారా రహదారి మరమ్మత్తుపరులు పూర్తి చేయాలని లేనియెడల 163 వ జాతీయ రహదారిపై మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల ముందు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వాసం రాము, వాసం కన్నయ్య, వంక నాగేశ్వరరావు, వంక రాము, అంబాల నరేందర్, గడ్డం కర్ణ, భూక్య జగన్, వంకా నరసింహారావు అజ్మీర సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆయన పనితీరు చాలా విచిత్రం!

- డిప్యూటేషన్‌లో ఉన్న ఉపాధ్యాయుడి తీరుపై సర్వత్రా చర్చ
- ఆయన జాబ్ చార్ట్‌పై ఒక్కో అధికారి ఒక్కో తీరు..
- ఎక్కడ పనిచేస్తున్నాడో నాకు తెలియదంటున్న డిఈఓ..
- ఆర్జెడి కార్యాలయంలోనే పనిచేస్తున్నాడంటున్న ఆర్జెడి..



షాద్‌నగర్, అక్టోబర్ 27 (జనంసాక్షి) : ఆయన లెక్కలు బానే చేస్తారు కూడికలు, తీసివేతలు, బాగాహారాలు ,కానీ జీతం తీసుకుంటున్న ప్రభుత్వ పాఠశాలలో కాదు డీఈఓ, ఆర్జెడి కార్యాలయాల్లోనే ఇక ఆయన పని తీరుపై విద్యాశాఖ అధికారులని వివరణ కోరగా ఆయన చాలా తెలివిపరుడని ఆయన సర్వీస్ తమకు అవసరమని ఆయనకున్న నాలెడ్జి ఎవరికి ఉండదని విద్యాశాఖ అధికారులే చెబుతుంటే విద్యార్థి సంఘాలు ఉపాధ్యాయ సంఘాలు మాత్రం మండిపడుతున్నాయి ఆయన తెలివిని జీతం తీసుకుంటున్న ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు ఉపయోగిస్తే విద్యార్థులే మేధావులవుతారని మండిప డుతున్నారు. మహబూబ్ నగర్, రంగారెడ్డి, వయా ఎలికట్ట కాదు కాదు ఆర్జెడి కార్యాలయం ఈ ఉపాధ్యాయుడు ఎక్కడ పనిచేసిన డిప్యూటేషన్ పై విద్యాశాఖ కార్యాలయాలను వదిలిపెట్టడు అని, కొంతమంది ఉపాధ్యాయులు చెబుతున్న మాటలను గమనిస్తే ఇన్ని సంవత్సరాలలో ఏ ఒక్కరోజు కూడా విద్యార్థులకు విద్యను బోధించినట్లు లేదని అటు మహబూబ్ నగర్ ఇటు రంగారెడ్డి జిల్లాలలో ఈయనపై చర్చ జోరుగా కొనసాగుతుంది గతంలో మహబూబ్ నగర్ జిల్లాలో మరియు రంగారెడ్డి జిల్లాలోని కొందుర్గ్ మండలంలో ప్రస్తుతం ఫరూఖ్ నగర్ మండలంలోని ఎలికట్ట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో గణిత శాస్త్ర ఉపాధ్యాయుడుగా కొనసాగుతున్న వెంకటేశ్వరరావు గత ఏడేళ్లుగా ఒక్కరోజు కూడా పాఠశాలకు రాలేదు పేద విద్యార్థులకు విద్యను బోధించలేదు కానీ లక్షలలో జీతం మాత్రం ఇదే పాఠశాలలో పనిచేస్తున్నట్లుగా హైదరాబాద్ ఆర్జెడి కార్యాలయంలో ఉంటూ జీతం తీసుకుంటున్నారు అయితే ఇతను ఎక్కడ పని చేస్తున్నాడని రంగారెడ్డి జిల్లా డీఈఓ సుశిందర్ రావు ను వివరణ కోరగా తనకు తెలియదని చెప్పడం గమనార్హం. అయితే ఈ అంశంపై ఆర్జెడి విజయలక్ష్మి ని వివరణ కోరగా వెంకటేశ్వరరావు తమ దగ్గరే పనిచేస్తున్నాడని ఆయన తెలివిలో చాలా గొప్పవాడని ఆయన పని తీరు సర్వీస్ బావుంటుందని అందుకే ఇక్కడ పనిలో పెట్టుకున్నామని నాకు తెలివి ఉన్నవారే కావాలి తెలివి లేని వారు కొందరు పాఠశాలలో విధులు నిర్వహించకుండా డ్యూటీ పేరుతో బయట తిరుగుతుంటారు అలాంటివి వెంకటేశ్వరరావు చేయడని వివరణ ఇచ్చారు.. ఆయన తెలివిని నిరుపేద విద్యార్థులకు ఉపయోగిస్తే మేధావులవుతారని అధికారుల తీరుపై విద్యార్థి ఉపాధ్యాయ సంఘాల నాయకుల ఆగ్రహం వ్యక్తం చేశారు.

**డిప్యూటేషన్ రద్దుచేసి పాఠశాలకు పంపాలి..**



ఏడు సంవత్సరాలుగా పాఠశాలకు వెళ్లకుండా డీఈఓ ఆర్జెడి కార్యాలయాల్లో కాలయాపన చేస్తూ పేద విద్యార్థులను నష్టపరుస్తున్న గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు వెంకటేశ్వరరావు డిప్యూటేషన్ ను వెంటనే రద్దుచేసి తక్షణమే ఆయనను పాఠశాలకు పంపాలని టీఎస్ యూటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య డిమాండ్ చేశారు దీంట్లో విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుందన్నారు ఆయనకు తెలివి ఎక్కువగా ఉంటే పేద విద్యార్థులకు చదువు చెప్పి వారిని మేధావులుగా తీర్చిదిద్దాలని కోరారు..

- టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య..

**ఆ ఉపాధ్యాయుడి డిప్యూటేషన్ రద్దు చేయాలి..**



ఏడేళ్లుగా ఒక్క రోజు కూడా పాఠశాలకు రాకుండా లక్షల రూపాయలు జీతం తీసుకుంటూ పేద విద్యార్థులకు అన్యాయం చేస్తున్న గణితశాస్త్ర ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్ రావు డిప్యూటేషన్ వెంటనే రద్దు చేయాలి. లేకుంటే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని డిప్యూటేషన్లకు వ్యతిరేకంగా పోరాడుతామని ఇంత జరుగుతున్న విద్యాశాఖ అధికారులకు నిర్లక్ష్యం ఎందుకు. పెద్ద ఎత్తున లక్షల రూపాయలు అమ్యామ్యాలు తీసుకొని డిప్యూటేషన్లు ఇస్తున్నారు.

- ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పవన్ కుమార్

# దేశమంతా పరివార్, పైసావాద్



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

దేశమంతా రాజకీయాలు ఇప్పుడు పరివార్ వాద్, పైసా వాద్ అయిపోయాయి. మహారాష్ట్ర, ఝార?ండ్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రస్తుతం అన్ని రాజకీయ పార్టీ లలో ఇదే పరిస్థితి ఉన్నది.మన పీఎం నరేంద్ర మోడీ కాంగ్రెస్ ను ఉద్దేశించి పదే, పదే పరివార్ వాద్ కోసం మాట్లాడుతారు.ఆ పార్టీ లో పుష్కలంగా పరివార్, పైసా వాద్ ఉన్నది!ఈ విషయం నిజం కాదని పీఎం మోడీ చెప్ప గలరా?

**మహారాష్ట్రలో బీజేపీ పరివార్ వాద్**

ఇప్పుడు మహారాష్ట్రలో ప్రకటించిన బీజేపీ టికెట్ లు సగం పార్టీ లోని పరస్పర నేతల బందు గణం కే ఇచ్చారు. మొన్న పార్లమెంట్ లోనూ అలాగే టిక్కెట్ లు ఇచ్చారు. దేశంలో ని ఝార?ండ్ లో మాజీ సీఎం సిబు సోరెన్ తర్వాత ఆయన కొడుకు హేమంత్ సోరెన్ సీఎం గా ఉన్నారు. తమిళనాడు లో కరుణానిధి తర్వాత ఆయన కొడుకు స్టాలిన్ సీఎం గా ఉన్నారు. ఆయన కొడుకు ఉదయనిధి ఇటీవలే ఉప ముఖ్యమంత్రి గా ప్రమాణం చేశారు. ఏపీ లో మాజీ సీఎం వై ఎస్ రాజశేఖర్ రెడ్డి కొడుకు మొన్నటి దాకా సీఎం గా ఉన్నారు. ఇప్పుడు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కొడుకు లోకేష్ మంత్రిగా, బావమరిది మాజీ సీఎం ఎన్టిఆర్ కొడుకు బాలకృష్ణ ఎమ్మెల్యే గా ఉన్నాడు. యూపీ లో మాజీ సీఎం మూలాయం సింగ్ యాదవ్ కొడుకు మాజీ సీఎం అఖిలేష్ యాదవ్, అటు బీహార్ మాజీ సీఎం లల్లూ ప్రసాద్ యాదవ్ కొడుకు తేజస్వి యాదవ్ ఉప ముఖ్యమంత్రి గా పని చేసాడు,తేజస్వి తల్లి రాబ్రీదేవి సీఎం గా పని చేసారు. ఇప్పుడు తేజస్వి అక్క ఎంపీగా, సోదరుడు ఎమ్మెల్యే గా ఉన్నారు. జమ్మూ కాశ్మీర్ లో మాజీ సీఎం ఫారుక్ అబ్దుల్లా కుమారుడు ఉమర్ అబ్దుల్లా సీఎం గా ఉన్నారు.ముఫ్తీ ముహమ్మద్ కూడ వారసత్వం నుంచే వచ్చారు.అటు ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్ తండ్రి బిజు పట్నాయక్ కూడ సీఎం గా పని చేసారు.బీజేపీ కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధ్య తండ్రి కేంద్ర మంత్రిగా, అత్త వసుందర సీఎం గా పని చేసిన వారే,మధ్యప్రదేశ్ లో మాజీ కేంద్ర మంత్రి రాజేష్ పైలెట్ కొడుకు మాజీ ఉపముఖ్య మంత్రి సచిన్ పైలెట్, మొన్నటికి మొన్న కుస్తీ బిడ్డల ను లైంగిక వేధింపులకు గురి చేసిన ఆరోపణలు ఎదురుకున్న బీజేపీ మాజీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరన్ సింగ్ కొడుక్కు మొన్నటి ఎంపీ ఎన్నికల్లో టికెట్ ఇచ్చారు, గెలిపించు కున్నారు. మాజీ ప్రధాని దేవగౌడ కొడుకు కర్ణాటక సీఎం గా పని చేశారు. అటు మాజీ సీఎం యద్యూరప్ప కుటుంబం, ఏఐసీసీ అధ్యక్షులు మల్లి కార్జున్ ఖర్గే కొడుకు, ఇక ఇందిరా గాంధీ,మాజీ ప్రధానులు రాజీవ్ గాంధీ, మాజీ ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ,మేనకా గాంధీ, ప్రియాంక గాంధీ ఇలా ఎందరో రాజకీయ వారసత్వం లో ఉన్న వారే తెలంగాణ లోనూ ఈ రాజకీయ వారసత్వం చాంతాడు అంతా ఉన్నది. బీజేపీ అధికారం లో ఉన్న అన్ని రాష్ట్రాల్లో ను రాజకీయ వారసులు ఆయా నేతల కుటుంబ సభ్యులు ఉన్నారు.సహజం గానే రాజకీయాల్లో కుటుంబం నుంచి ఎవరైనా ఉంటే ఆ కుటుంబం సభ్యులు ఆ నేత వెంట ఉంటారు.ఇందులో అందరు వారసులు ఏదో వారి తల్లితండ్రుల వల్ల రాజకీయాల్లోకి వచ్చారు.







**నిలదొక్కుకున్నవారున్నారు..**

నిల దొక్కుకున్నవారు, ప్రజల మన్ననలు పొందిన వారు ఉన్నారు. నవీన్ పట్నాయక్, అఖిలేష్ యాదవ్, స్టాలిన్, తేజస్వి యాదవ్ లాంటి వారు ప్రజల మన్ననలను పొందారు.అయితే ఇక్కడ చెప్పబోయేది ఏమంటే ఇండియన్ పాలిటిక్స్ లో పరివార్ వాదం లేని రాజకీయ పార్టీ లేదు,ఎన్నికల్లో ఇప్పుడు డబ్బు ఉన్నోడికే టిక్కెట్ లు అనే పరిస్థితి ఉన్నది. పశ్చిమ బెంగాల్ లో అక్కడి సీఎం మమతా బెనర్జీ మేనల్లుడు కూడ కీలకంగా నే ఉన్నారు. అయితే మమతా బెనర్జీ వారసత్వం నుంచి వచ్చిన నేత కాదు! కాంగ్రెస్ పార్టీ నుంచి అమె ఎదిగి పార్టీ పెట్టుకున్నారు. మహారాష్ట్ర లో మాజీ సీఎం ఉద్దవ్ థాక్రే,మాజీ సీఎం పడ్నావిస్ అయినా, ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ అయినా వారసత్వం నుంచే ఎదిగిన నేతలు గా పేర్కొన వచ్చు!ఆమ్ఆద్మీ పార్టీ, కమ్యూనిస్ట్ పార్టీ లలో కుటుంబం ప్రవేశం అంతంత మాత్రమే అనక తప్పదు.

**వారసత్వం ముదిరింది**

దేశంలో వారసత్వ రాజకీయం ముదిరిపోయింది.ఏది ఏమైనా రాజకీయ కుటుంబ వారసత్వం విషయానికి వస్తే అందుకు అతీతం అయినది భారతదేశం లో లేదనే చెప్పాలి! దీనికి తోడు డబ్బు ఉండాలి. ఇక పార్టీ ల టిక్కెట్లకు ధోకా ఉండదు! ఇక్కడ పీఎం నరేంద్ర మోడి ఆరోపించినట్లు కాంగ్రెస్ పార్టీ లోనే పరివార్ వాద్ లేదు! బీజేపీ లోనూ పుష్కలంగా ఉన్నది. ఇక పైసల్లోను బీజేపీ రిచ్ అనేది పార్టీ ఫండింగ్ ఎలక్టోరోల్ బాండ్స్ లెక్కలు తేల్చేశాయి!ఇంకా ఈ విషయాల మీద మాట్లాడుడు ఎందుకు?పరివార్ వాద్, పైసా వాద్ జిందాబాద్ తో ఫిర్ అబ్ కమీ క్యా హై. అవును తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాదిరి ఏ వాద్ లేకుండా ఎదిగిన తీరు అందుకే కాబోలు చాలా మందికి మింగుడు పడడం లేదు. (ఎవరికి వర్తిస్తే వారికే)

# నేను మీ నాన్నను!

నేను మీ నాన్నను
నా కలల్ని త్యాగం చేసుకుని
మీ కలలను సాకారం చేశాను
నేను ఆత్మను ఎవరైతే ప్రళయం సృష్టించారో...!
మీరు సుఖాలను పొంది
నాకు ప్రతిగా ఏమి చ్చారు..?
బహుమతిగా ఇచ్చిందేమిటి...?
నాకు చూయించండి నా ఇల్లు ఎక్కడ...?
వినండి నా ప్రియ తనుజులారా...
నా కథను,గాధను
ఎప్పుడైనా అడిగారా...?
"నాన్న "ఎటు వెళ్లింది మీ "రంగుల బాల్యం" అని...?
గుర్తుంచుకోండి మీరు లేని ప్రపంచాన్ని నేను
ఊహించలేదు...!
నా "యవ్వనం" మొత్తాన్ని మీ "క్షేమం" కోసమే
ధారపోశాను.
మీరు యవ్వనంలో నేను వృద్ధాప్యంలో..!
చూస్తుండగానే రోజులు గడిచి మృత్యువుకు దగ్గరగా..!
నాకు చూయించండి నా ఇల్లు ఎక్కడ..?
నేను మీ నాన్నను
నా కలల్ని దూరం చేసుకుని
మీ కలల్ని సాకారం చేశాను....



డాక్టర్. మహమ్మద్ హసన్
సహాయ ఆచార్యులు
సెల్ :9908059234

## 'జీవో 29'పై రాదంతం..

# మెరిట్ విద్యార్థులకు నష్టం..!

***గ్రూప్ వన్ పరీక్ష, జీవో 29 విషయంలో బీఆర్ఎస్ ఇతర ప్రతిపక్షాలు చేస్తున్న రాద్ధాంతం కేవలం ఈ పరీక్షలు సజావుగా సాగకుండా చూడటమే ఉద్దేశంగా సాగుతున్నాయి. అధికారంలో ఉన్న పదేళ్లలో కనీసం ఒక్క గ్రూప్ వన్ పరీక్ష కూడా సరిగా నిర్వహించలేక, నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్న బీఆర్ఎస్ లాంటి పార్టీ ఇప్పుడు గ్రూప్ వన్ ప్రిలిమ్స్ సరిగా నిర్వహించబడటం, మెయిన్స్ పరీక్ష కూడా సజావుగా సాగుతుండటం చూసి భరించలేక ఈ గందరగోళం సృష్టించింది.***




మెయిన్స్ పరీక్ష రాస్తున్న 31వేల మంది జీవితాలను ఆగం చేసే విధంగా ఎలాగైనా ఈ పరీక్ష జరగకుండా చూడాలని అబద్దాలను ప్రచారం చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదలగల నాయకుడు కావడం వల్ల తాను అధికారం చేపట్టిన సంవత్సరంలోపే గ్రూప్ వన్ పరీక్ష సరిగ్గా నిర్వహించి నిరుద్యోగులకు ఈ రాష్ట్రం ఇచ్చే అత్యున్నత ప్రభుత్వ ఉద్యోగాలను ఇవ్వాలని కంకణం కట్టుకున్నారు. ఇంతటి నిబద్ధత తో పకడ్బందీగా పరీక్ష నిర్వహణ, ఫలితాల వెల్లడి జరగబోతుండడం ఉద్యోగాలు ఇవ్వాలన్న చిత్తశుద్ధి లేని బీఆర్ఎస్ కు కంటగింపుగా మారింది. నిరుద్యోగులు అంటేనే చులకన భావంతో కెసిఆర్ కూ బాధలు చెప్పుకోవడానికి సమయం ఇప్పించని కేటీఆర్, హరీష్ ఇప్పుడు నిరుద్యోగుల పక్షాన మొసలి కన్నీరు కారుస్తున్నారు.వారు నిరుద్యోగుల పక్షాన మాట్లాడే ముందు గత పది సంవత్సరాలుగా ఒక్క గ్రూప్ వన్ పరీక్ష కూడా సక్రమంగా నిర్వహించలేకపోయినందుకు ప్రజలకు క్షమాపణ చెప్పాల్సిన అవసరం ఉంది. వివిధ పరీక్షల ప్రశ్నాపత్రాలు బహిరంగ మార్కెట్లో ఎవరి ప్రోద్బలం తో అమ్మకానికి పెట్టారో... నిరుద్యోగులకు వివరణ ఇవ్వాల్సి ఉంది. సుప్రీం కోర్టు చెప్పినప్పటికీ పరీక్షలను ఎందుకు అడ్డుకోవాలని చూస్తున్నారో వారు మొదట బహిరంగంగా క్షమాపణలు చెప్పాలి. నీళ్ళు, నిధులు నియామకాలు అనే నినాదంతో తెలంగాణ ఏర్పాటు తర్వాత కెసిఆర్, కేటిఅర్, హరీష్, కవితలకు మాత్రమే ఉద్యోగాలు వచ్చినాయి, కేసీఆర్ హయాంలో మేఘా కుంభమేళా జాబ్ నోటిఫికేషన్ ఇచ్చి ప్రశ్నపత్రాల లీకులతో అపఖ్యాతి మూటకట్టుకుంది, పతనమైన బిఆర్ఎస్ డ్యామేజిని కప్పి పుచ్చుకోవడానికి గ్రూప్ వన్ మెయిన్స్ పై వితండవాదం చేస్తుందనే విమర్శ ఉంది.

న్యాయ వివాదాలను అధిగమించేందుకు నాటి జీ వో 55 నేటి ప్రభుత్వం సవరించి జీ వో 29 తీసుకొచ్చింది. కొత్త జీ వో 29 పేరిట లేని అపోహలు సృష్టించి తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారో జవాబు ముందుగా చెప్పాలి. కేవలం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజయవంతంగా నిర్వహించాడు అన్న క్రెడిట్ రాకుండా చూడటానికి వీలుగా ఈ కృత్రిమ ఉద్యమాలు చేస్తున్నారనేది సుస్పష్టం. ఇక్కడ నిరుద్యోగుల పక్షాన ఉద్యమం కంటే.. బావా బామ్మర్దులు వంతుల వారిగా ఎక్కువ ప్రతిపక్ష నాయకుడో నిరూపించుకోవడానికి ఒకరిని మించి ఒకరు ప్రయత్నిస్తున్నట్టుగా కన్పిస్తుందనడంలో సందేహం లేదు. తాము గ్రూప్ వన్ పరీక్షలు 10 సంవత్సరాలలో నిర్వహించలేకపోయాం కాబట్టి రేవంత్ రెడ్డి కేవలం ఒక్క సంవత్సరంలోనే ఎలా నిర్వహిస్తాడో అన్న దుగ్ధ వీళ్ళని నిలువనీయడం లేదు. జీవో 29 ద్వారా అందరికీ సమన్యాయం ఇవ్వడం, ఏ ఒక్క కేటగిరీకి అన్యాయం జరగకపోవడం వీరికి ఎందుకు కనబడటం లేదు, అర్థం కావడం లేదు. జీవో 29 లో తప్పిదాలు ఉంటె సర్వోన్నత న్యాయస్థానం హై కోర్టు , సుప్రీంకోర్టు పరీక్ష జరగాలి, పరీక్షలు ఆపలేము అని చెప్పదు కదా? అయినా ఇంకా ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారో వివరణ ఇవ్వాలి. ఇంత అవగాహన ఇంత ఆవేదనే ఉంటే మీ ప్రభుత్వ హయాంలో గ్రూప్ వన్ రెండుసార్లు ఎందుకు రద్దయింది. ఒక్కసారి కూడా పోస్టులు ఎందుకు నింప లేకపోయారు. మొదట ఆ విషయం పట్ల క్షమాపణ కోరాలి. మీరు ఎన్నుకున్న పద్ధతి మీకు కోర్టులో చుక్కెదురైన సంగతి నిరుద్యోగులకు ప్రజలందరికీ తెలుసు. మళ్లీ అదే తరహాలో.. అదే తప్పు చేస్తూ పరీక్ష నిర్వహిస్తే అదేవిధంగా రద్దవుతుందన్నది కనీస అవగాహన ఉన్న వారికి ఎవరికైనా తెలుసు. ఇవన్నీ తెలిసి కూడా ప్రభుత్వం అదే పని చేసి, అదే విధంగా పరీక్షలు రద్దు చేయడం బావ్యమా ? మీరు కోరుకుంటున్నది అదేనా అనేది నిరుద్యోగ యువతకు తెలియజేయాల్సిన అవసరం ఉంది. గత రెండు పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ద్వారా కొన్ని నోటిఫికేషన్ల ద్వారా మీరు నింపిన అనేక పోస్టులలో అవినీతి జరిగింది నిజం కాదా. దొరికితేనే దొంగ అన్నట్టు కేవలం లీక్ బయటపడిన పేపర్లు కు సంబంధించిన నోటిఫికేషన్ మాత్రమే రద్దు చేశారు. మిగతా నోటిఫికేషన్లు ఎందుకు రద్దు చేయలేదు. అందులో మీ అనుయాయులకు ఉద్యోగాలు వచ్చినాయని.. లీకులు, అక్రమాలకు నిరుద్యోగ యువత ఎన్నికల్లో సమాదానం చూపెట్టింది నిజం కాదా ? ఎలాగూ నమ్మడం లేదు కదా ? పసలేని ప్రశ్నలతో పజితపాలు కావడం దేనికి ? అసలు మీకు ఈ గ్రూప్ వన్ నోటిఫికేషన్ గురించి మాట్లాడే అర్హత ఉందా అన్నది ఆత్మ విమర్శ చేసుకోవాలి.

ఏ కేటగిరి లోనైనా 1: 50 అభ్యర్థులు లేరా అన్నది మీరు బహిరంగంగా ప్రకటించండి. జీవో 29 ప్రకారం ప్రతి కేటగిరి నుండి వన్ 1: 50 అభ్యర్థులు మెయిన్స్ రాయడానికి అదనంగా 323 మంది వివిధ కేటగిరీలకు చెందిన వారికి అవకాశం ఇచ్చింది మీకు తెలియదా? ప్రిలిమ్స్ ముందే 1:50 ప్రకారం మెయిన్స్ కు ఎంపిక చేస్తామని చెప్పినప్పటికీ ఎలాంటి ఆందోళన చేపట్టని బీఆర్ఎస్ వందిమాగదులు మెయిన్స్ జరిగే కొద్ది రోజుల ముందు 1:100 అని ఎలా గందరగోళం సృష్టిస్తారు. బీసీ ఛాంపియన్ అని చెప్పుకునే తీన్మార్ మల్లన్న లాంటి వ్యక్తులు ఇతర బీసీ సంఘాల నాయకులు బీసీలకు జరిగిన అన్యాయం ఏమిటన్నది స్పష్టంగా చెప్పలేకపోతున్నారు. దీనికి మూలం వెతికే ప్రయత్నం చేయాలి. అటువంటిది ఈ ఆందోళనలన్నీ ప్రభుత్వ వ్యతిరేక కుట్రలు అని అందులో తమ భాగస్వామ్యం కావడం తప్పని తెలిసి ఎందుకు పాలుపంచుకుంటున్నారో అర్థం కావడం లేదు. ఓకే నోటిఫికేషన్లో రెండు స్థాయిలో రిజర్వేషన్ అమలు చేయకూడదన్న సుప్రీం కోర్టు నిబంధనను ప్రభుత్వంచే ఎలా ఉల్లంఘింపజేయాలని కుట్ర చేస్తున్నారు. ఇది తప్పని తెలిసీ, ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి ఉద్యమాలు చేస్తున్నారన్నది జగమెరిగిన సత్యం. ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు బిజెపి, బీఆర్ఎస్ పుణ్యం అని తెలిసి కూడా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఎందుకు బదనాం చేయాలని చూస్తున్నారు. ఇప్పటికైనా మేము ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ తీసేస్తాం లేదా తగ్గిస్తా అని టిఆర్ఎస్ ప్రకటించిందా? ప్రకటించగలరా? అలాంటప్పుడు ఆ పార్టీ నాయకులను ఎందుకు మీరు కలిసి గవర్నర్ దగ్గరికి తీసుకువెళ్లారు. బీఆర్ఎస్ తన పదేళ్ల పాలనలో బీసీలను అన్ని రకాల ప్రభుత్వ పదవులలో, పాలనలో అణగదొక్కింది నిజం కాదా? ఇప్పుడు బీసీ మంత్రం జపిస్తే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ బిసి నాయకుడుగా, ప్రభుత్వంలో భాగస్వామిగా నిరుద్యోగులు ఇచ్చిన అధికారంతో గద్దేనెక్కినామని గుర్తుచేసుకుంటూ రిజర్వుడు కేటగిరి అభ్యర్థులకు అన్యాయం జరుగదని భరోసా ఇవ్వడం ముదావహం.

బీఆర్ఎస్ ఇప్పటికైనా తన ప్రభుత్వ పాలనలో ఒక్క గ్రూప్ వన్ పరీక్ష కూడా నిర్వహించలేకపోయినందుకు క్షమాపణ చెప్పాలి. ఈ డబ్ల్యు ఎస్ రిజర్వేషన్ను స్వార్థంతో వాళ్లకు ఉన్న జనాభా కన్నా ఎక్కువ ఇవ్వడానికి అంగీకరించినందుకు క్షమాపణ చెప్పాలి. స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లు తమ హయాంలో తగ్గించినందుకు క్షమాపణ చెప్పాలి. పదేళ్ల పాలనలో నిరుద్యోగ యువతను దారుణంగా వంచించినందుకు బహిరంగ క్షమాపణ చెప్పాలి. వాస్తవాలు అన్నీ తెలిసి కూడా కేవలం ప్రభుత్వాన్ని బదనాం చేయడానికి గ్రూప్ వన్ జరగకుండా, తెలంగాణ యువతకు ఉన్నత ఉద్యోగాలు రాకుండా చేయాలని కుట్ర పన్నుతున్న బీఆర్ఎస్ ది కేవలం కొంగ జపమేనని నిరుద్యోగ యువత గ్రహించాలి. తెలంగాణ స్వరాష్ట్రంలో మొట్టమొదటి తెలంగాణ గ్రూప్ వన్ ఆఫీసర్లు గా తెలంగాణ బిడ్డలు ఉద్యోగాలు పొందే సువర్ణ అవకాశాన్ని కాల రాయాలని చూస్తున్న బీఆరెస్ ఇతర ప్రతిపక్షాల కుట్ర లను యువత గ్రహించాలి. ఒక పరీక్ష సజావుగా జరిగితే, ఫలితాలు వెల్లడైతే, ఉద్యోగాలు పొందితే మరెన్నో నోటిఫికేషన్లు వస్తాయి. ఇదే తరహాలో సజావుగా జరుగుతాయి... మరెన్నో వేల మందికి ఉద్యోగాలు వస్తాయన్న నిజాన్ని గ్రహించాలి. జీ వో 29 సుప్రీం కోర్టు తీర్పునకు అనుగుణం జనరల్ మెరిట్ ఆధారంగా ఉంది. ఏ ఒక్క వర్గానికీ అన్యాయం జరగదు అని తెలిసి కూడా బీ ఆర్ ఎస్ చేస్తున్న ఆందోళనకు ...సజావుగా సాగుతున్న గ్రూప్ వన్ పరీక్షలు, హాజరవుతున్న అభ్యర్థులు చెంపపెట్టు పెట్టారు. ఇక బిజెపి ఈ అపవాదు ఉహించక మేమేం తక్కువనా అన్న రీతిలో కేంద్రమంత్రి బండి సంజయ్ సినిమా పక్కిలో ఎంట్రి ఇచ్చి నిష్క్రమించారు. విపక్షాలు చేసిన గందరగోళంలో మెరిట్ విద్యార్థులు కూడా రద్దు అవుతుందా ? పరీక్ష జరుగుతుందా ? అనే ఊగిసలాటలో ఏకాగ్రత దెబ్బతినడానికి కారణం అయ్యారనే బావం ఏర్పడింది. సుప్రీం కోర్టు తీర్పుతో ఖంగుతిన్న ఓబీసీ మేధావులు, నాయకులు తీర్పును గౌరవించాలని చెప్పుకుంటూనే అత్యున్నత న్యాయస్థానాల్లో న్యాయమూర్తుల నియామకాల్లో కూడా సామాజిక న్యాయం కొరవడినందునే తీర్పులపై అనుమానపడాల్సి వస్తుందని, దీనికి కులగణన మాత్రమే విద్య, ఉద్యోగ రిజర్వేషన్లకు పరిష్కారం చూపెడుతుందనే అభిప్రాయం వెల్లడించారు.



డాక్టర్ సంగని మల్లేశ్వర్
విభాగాధిపతి, జర్నలిజం శాఖ,
కాకతీయ విశ్వవిద్యాలయం,
వరంగల్,
సెల్-9866255355

# మనిషిలోని భావాలకు నా భాష

**తెలుగు సాహిత్యంలో కవిత్వం ఒక చైతన్య గీతిక, తెలుగు సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవటంలో తెలుగు భాష పట్ల బాధ్యత పెంచడంలో మనిషిలోని భావాలను,బంధాలను, ఆలోచింపచేసి, అనుబంధాలను, భావయుక్తంగా, చెప్పగలిగే సాహితీ ప్రక్రియ కవిత్వం. మనిషిలోని తత్వాన్ని, తాత్వికతను, ఆలోచింపజేసే విధంగా, తనదైన శైలిలో కవిత్వాన్ని అందించారు కవి కిల్లాడ సత్యనారాయణ.**




కవి రచించిన "మనిషి నా భాష" అనే కవితా సంకలనం, మానవ జీవితం యొక్క వివిధ అంశాలను ఒక అద్భుతమైన, కళాత్మక,దృక్పథంతో కవి తన కవితల ద్వారా మనసులోని ఆలోచనలను, భావాలను, అనుభవాలను మనతో పంచుకుంటూ,మనల్ని ఆలోచింపజేస్తున్నారు. సామాజిక సమస్యలను, ఆధ్యాత్మిక అన్వేషణలను, తనదైన శైలిలో పాఠకుల హృదయాలకు మేల్కొలుపుతు,మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని కొత్త కోణంలో చూడటానికి ప్రేరేపిస్తున్నారు. సుగంధం పంచే/మల్లెను నేను/మకరందం పంచే/మందారాన్ని నేను/గతిని రేకుల్లో దాచుకున్న పువ్వును నేను/శృతిని కొమ్మల్లో వినిపించే/ఆకుల మధ్య కోకిలను నేను/అని,పువ్వు స్వగతం కవితతో మనకు స్వాగతం చెబుతున్నారు. గర్భసంచి తన నుండి/నిర్దాక్షణంగా నెట్టేసినప్పుడు/అతడు ఒంటరి వాడు/జన్మం నుండి మృత్యువు దాక/అతడు ఒంటరివాడు/ఈ ఒంటరితనాలన్నీ కొందరికి/సమూహాల నిచ్చాయి/సమూహంలో బ్రతకటం నేర్పాయి/మనిషి ఒంటరితనం గురించి ఆలోచింప చేస్తున్నారు. పొద్దును చూసి టైమూ/ఆకుల్ని చూసి సీజనూ/చెప్పగలిగే తాతలేరీ?/కాలాన్ని ఓడించాలని పరుగులు/సైటుల్లో పెట్టుబడులు/సైటుల్లో సరదాలు/వెబ్ సైటే గురువు నేటి సాంకేతిక యుగంలో వెబ్సైట్ తోనే వెబ్సైట్లోనే/చినుకు పైరాయడం నాకు ఆనందం/చినుకులో తడవడం నీకు ఆనందం/ రాత్రంతా అక్షరాల జల్లుకురుస్తుంది/ఇంద్రధనస్సు కనిపించదు కాగితం మీద/ఆ కాగితాన్నే పడవ చేసుకుని/నీ వద్దకు బయలుదేరుతాను/అని అక్షర చినుకులతో మనల్ని తడిపిస్తున్నారు. చెదిరిన ప్రశాంతతను/విగిన అలలను/తనలోనే దాచుకుని/నిశ్శబ్దంగా/ఉన్న మొదటి సూర్యకిరణానికి/నీటి ముత్యాన్ని హారతిగా ఇస్తుంది/అందుకే-సముద్రం అందరికీ నచ్చుతుంది అంటారు కవి.ముడతలు పడ్డ చర్మం కాదిది/ కాంక్షలు లేని శరీరం నాది/కాటికి కాళ్లు చాపిన జీవితం కాదిది/ కష్టసుఖాలు చూసిన అనుభవం నాది/తెరచాటుకి పోతున్న తరుణంలో/ఇల్లు కావాలి కానీ/ఓల్డ్ ఏజ్ హోమ్ కాదుగా? అని వృద్ధాశ్రమంలోని వారి జీవితాలు గురించి తెలియజేస్తూ ఈ కవిత మన హృదయాలను కదిలిస్తుంది. అలసిపోయిన వాడంటే/ పోటీ నుండి పారిపోయినవాడు కదా/ఓడిపోయిన వాడంటే/ ఓటమిని ఓడించే దాకా/చల్లారదు నా ప్రతినెత్తురు చుక్కా/ అలుపెరగని పోరాటం/ఓటమి సైనికుడికి ఎంత గెలుపునిస్తుం దని/ అక్షరానికి ఎంత శక్తి ఉందో/అరక్షణంలో/పెదవి జారిన అక్షరం/మనసు పొరల్లో/అగాధం సృష్టిస్తుంది. అంతస్తులు దాటి/ ఆత్మీయులను దాటి/ అడవుల్లోకి/ అంతఃపురంలో లేదు అంతం కరణం/అంతఃకరణంలో దాగి ఉంది ఆనందం/ఆనందం ఆకాశం/ఆనందం వాయువు/ప్రయత్నంతో పొందలేం/ ప్రయత్నించకుండా ఉండలేము/సిద్ధార్థుల నుండి బుద్ధుడు దాకా మానవుని ఆధ్యాత్మిక పరిణామం గురించి వివరించే ఈ కవిత చాలా అర్థవంతంగా ఉంది.భటులు, కోటలు/మనిషిని కాపాడువచు గాని/మనసుని గాదు/పగా,భయం/మనిషికి శత్రువులు గాని/ఇరుగుపొరుగు కాదు/శత్రువుల్ని పెంచుతున్నాం/కోటలని కడుతున్నాం/తుపాకీలు ఎక్కు పెడుతున్నాం/లోపల భయపడుతున్నాం/చంపడం చావడం/ఎవరికి నచ్చుతుంది? అందుకే/నేను యుద్ధం నచ్చని సైనికుని/తుపాకీ చివర పువ్వుని కలగనే వీరుడుని/అహింస వ్రతం నుండి/విరబూసిన పుష్పం గాదు శాంతి/నేను నుండి మనం దాకా/ఎదిగినప్పుడు కదా/మనశ్శాంతి/తుపాకీ స్వేచ్ఛ కోరుతోంది/ప్రమాదాల నుండి/ప్రభావాలనుండి/సిద్ధాంతాల నుండి/స్వార్థతత్వాల నుండి/ఈ కవితలు యుద్ధం యొక్క అనర్థాలను, శాంతి యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తాయి. యుద్ధం ఎంతటి శక్తివంతమైనదైన, శాంతి మాత్రమే నిజమైన విజయం అని తెలుస్తుంది.తనను తాను/పవిత్రం చేసుకోవాలని ఆరాటం/మలినాలను త్యజించి/స్వచ్ఛమైన స్పటికం కావాలని ఆశ/నిర్మలత్వంతో/నిర్మాణం పొందాలని/ఆత్మ శుద్ధితో/అంతర్యామిని చేరాలని/అనాదిగా మానవుడి అంతరంగం/ప్రార్థిస్తూనే ఉంది. ఈ కవిత మనిషిలోని మంచి గుణాలను, మానవత్వాన్ని ప్రశంసిస్తుంది. మనసులోని మంచి గుణాలు మనల్ని ఇతరులకు దగ్గర చేస్తాయని తెలియజేస్తుంది./ఈ కవితలు మనల్ని ప్రకృతితో మరింత దగ్గరగా చేస్తాయి. ప్రకృతిలోని ప్రతి అంశం మన జీవితంలో ఎంతో ప్రాముఖ్యమైన పాత్ర పోషిస్తుందని కవి ఈ కవితల ద్వారా తెలియజేస్తున్నారు. ఈ సంకలనంలో కవితలు ప్రకృతి, మానవ సంబంధాలు, సమాజం ఆధ్యాత్మికత, యుద్ధం, శాంతి వంటి విభిన్న అంశాలను తెలియజేస్తూ ప్రతి అంశంపై తనదైన శైలిలో తనదైన దృక్పథంతో కవిత్వాన్ని అందించారు. కవి తన కవితల్లో చాలా సులభమైన భాషను ఉపయోగించారు. అయినప్పటికీ ఆయన భాషలో ఒక లోతు ఒక అర్థం దాగి ఉంది. కవితా పంతులు మన మనసుల్లో ఆలోచనలకు కలిగిస్తున్నాయి. సమాజంలోని వివిధ సమస్యలపై తన ఆందోళనలను వ్యక్తం చేశారు రచయిత. యుద్ధం, కరువు, అన్యాయం, వంటి సమస్యలపై ఆయన కవితలు చాలా ప్రభావంతంగా ఉన్నాయి. కవితలు ఆధ్యాత్మికతకు సంబంధించిన అనేక అంశాలు కనిపిస్తున్నాయి. మానవ జీవితం యొక్క అర్థం ఆత్మ, బుధుడు వంటి అంశాలపై కవితలలో తనదైన ఆలోచనలు పంచుకున్నారు."మనిషి నా భాష" అనే కవితా సంకలనం, మానవ జీవితం యొక్క వివిధ అంశాలను కవి తనదైన శైలిలో చిత్రించారు. ఈ కవితలు మనల్ని ఆలోచింపజేస్తాయి, మన హృదయాలను తాకుతాయి. కవి తన కవితల ద్వారా మనకు ఒక అద్భుతమైన అనుభవాన్ని అందిస్తున్నారు. ఈ పుస్తకాన్ని అందరూ చదవవలసినదిగా నేను భావిస్తున్నాను. కిల్లాడ సత్యనారాయణ తన కవితల ద్వారా మన జీవితాలలోని సామాన్యమైన సంఘటనలకు కొత్త అర్థాలు ఇచ్చారు. ప్రతి కవిత ఒక చిన్న కథలాగా అనిపిస్తుంది, ఇది మన మనసులలో మిగిలిపోతుంది.అంతా అనుభవమే. రాయాలని రాసింది కాక రాయించిన ఉద్వేగానికి నమస్కారం అంటూ పద్య నేపథ్యం తోటి డాక్టర్ ఎన్ గోపి, కిల్లాడ సత్యనారాయణకి ప్రజల నాడి తెలుసు. సమాజపు నాడి తెలుసు. మంచి నాడి ప్రవీణుడు అని ప్రముఖ రచయిత కవి విశ్వేశ్వర వర్మ భూపతి రాజు, మనుషుల్ని ఊపిరి ఆడకుండా ఉక్కిరిబిక్కిరి చేస్తున్నా హృదయ కాలుష్య మేఘాలపై తన సహృదయ కన్నీటి జల్లుల్ని అక్షరాలుగా కురిపిస్తున్నందుకు వారిని మనసారా అభినందిస్తున్నాను. అంటూ వంగల హర్షవర్ధన్ ముందు మాటలను అందించారు. "మనిషి నా భాష"కవితా సంకలనం మానవ జీవితం యొక్క ఈవిధంశాలను సున్నితంగా తాకి, ప్రతి ఒక్కరి హృదయాన్ని స్పందింప చేస్తుంది. కిల్లాడ సత్యనారాయణ కవితా సంకలనం ప్రతి ఒక్కరూ చదివి ఆలోచించ తగినది.



కవి సాహితీ విశ్లేషకులు
పూసపాటి వేదాద్రి
9912197694

## భవన నిర్మాణ కార్మికులకు అండగా ప్రభుత్వం



### కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 27 (జనంసాక్షి) :**
అసంఘటిత రంగ కార్మికులుగా జీవితాలను వెల్లదీస్తున్న భవన నిర్మాణ కార్మికులకు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారు అండగా ఉంటుందని జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ మేరకు మియాపూర్ డివిజన్ పరిధి తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం నేతృత్వంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ఆదివారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు భవన నిర్మాణ కార్మిక నేతలకు ఆయన గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భవన నిర్మాణం కార్మికులకు ప్రభుత్వం తరుపున గుర్తింపు పొందిన కార్డులను అందజేయడం జరిగినదని, కార్మికులకు, కార్మిక సంఘానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని శ్రీకాంత్ భరోసాని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో కార్మికుల జీవన విధానాన్ని మెరుగుపరిచేందుకు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో ముందుకు సాగుతానని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ భవనిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు తన్నీరు శ్రీరామ్, కమిటీ సభ్యులు వికాస్, మాధవ్, రమేష్, ఆనంద్, సోంబాబు, చిన్న, రాంబాబు పాల్గొన్నారు.

## సహజ వనరులను కాజేస్తున్న

# మైనింగ్ మాఫీయా..!

- 111 జీవోలో ప్రకృతి నాశనానికి కారణం ఎవరు..?
- లంచాల మత్తులో మున్సిపల్, రెవెన్యూ, మైనింగ్ అధికారులు

**శంషాబాద్, అక్టోబర్ 27 (జనంసాక్షి)**
శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కోత్వాల్ గూడ సీలింగ్ భూమిలో మైనింగ్ మాఫియా సహజ వనరులను కాజేస్తున్నారు. మైనింగ్ మాఫియాని అరికట్టేది ఎవరు. సహజంగా ఉండే కొండల్ని పిండేస్తున్నారు. మున్సిపల్, రెవెన్యూ, మైనింగ్ అధికారులకు లంచాలు ఎరగావేసి అందిన కాడికి దోచుకొని అమ్మేస్తున్నారు. తీసుకున్న లంచాలకు చూసి చూడనట్టుగా వదిలేస్తున్న మున్సిపల్ ,రెవెన్యూ, మైనింగ్ అధికారులు. కొన్ని సంవత్సరాలుగా మైనింగ్ మాఫియా యదేచ్ఛగా సహజవనరులను కొల్లగొడుతూ అందిన కాడికి దండుకుంటున్నారు. ఏ అధికారి వచ్చినా మైనింగ్ మాఫియాకు తల వంచాల్సిందే. 111 జీవో ఉన్నప్పటికీ సహజసిద్ధమైన ప్రకృతి వనరులను మైనింగ్ మాఫియా దోచేస్తుంటే లంచాలకు అలవాటు పడ్డ మున్సిపల్, రెవెన్యూ, మైనింగ్ అధికారులు పట్టి పట్టనట్టుగా వివరిస్తున్నారు. కొందరు నాయకులు సీలింగ్ భూములను మైనింగ్ మాఫియాకు యదేచ్ఛగా లీజుకు ఇస్తూ డబ్బులను దండుకుంటున్నారు. ప్రభుత్వ భూములను దళారులు మాఫియాకు లీజుకు ఇస్తూ డబ్బులు దండుకుంటున్న స్థానికులు ఫిర్యాదులు చేసిన పట్టించుకోని అధికారులు. కోత్వాల్ కూడా రెవెన్యూ పరిధిలో సుమారు 300పై ఎకరాల్లో సీలింగ్ ల్యాండ్ ఉంది. ఆ సీలింగ్ ల్యాండ్లలో 111 జీవోకు విరుద్ధంగా అనుమతులు లేని వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. సహజసిద్ధమైన ప్రకృతి వనరులను



కొండలను పిండి చేసి అమ్ముకుంటున్నారు. అడిగే నాథుడు లేక అందిన కాడికి దోచుకు తింటున్నారు. అందులో ఎవరి వాటా ఎంత అని అనుమానం కలగక మానదు. ఓఆర్ఆర్‌కు ఇరువైపులా పచ్చని చెట్ల మొక్కలను గత ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తే మైనింగ్ మాఫియా అడుగు పెట్టడంతో పచ్చని చెట్లు తెల్లటి సున్నపు పౌడర్ మొక్కలపై పడడంతో మొక్కలు ఎండిపోతున్నాయి. సీలింగ్ భూములలో పంటలు పండించే పరిస్థితి లేకపోవడంతో అలాగే వదిలేశారు. మైనింగ్ మాఫియాకు సహజ వనరులు పుష్కలంగా కనిపించాయి, అంతా అక్కడే గద్దల వాలిపోయారు. సహజ వనరులు గుట్టలను కొండల్ని పిండి చేస్తూ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగిస్తూన్నారు. మైనింగ్ మాఫియాని అడ్డుకునేది ఎవరు అంటు స్థానికులు లబోదిబోమంటున్నారు. మైనింగ్ మాఫియాకు ఎంతోమంది విద్యార్థులు బలై క్వారిలలో మునిగి నిర్జీవులుగా తేలారు. ఇప్పటికైనా మున్సిపల్, మైనింగ్, రెవెన్యూ అధికారుల సమన్వయంతో మైనింగ్ మాఫియాపై ఉక్కు పాదం మోపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## జడ్చర్లను రెవెన్యూ డివిజన్‌గా బాలానగర్‌ను

# మున్సిపాలిటీ చేయండి

- సీఎం రేవంత్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేసిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి
- సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
జడ్చర్లను రెవెన్యూ డివిజన్‌గా, బాలనగర్ ను మున్సిపాలిటీగా, నవపేట్ మండలంలోని కొల్లూరు గ్రామాన్ని, జడ్చర్ల మండలంలోని కొన్ని గ్రామాలను కలిపి జడ్చర్ల రూరల్ మండలం గా ఏర్పాటు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆదివారం జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన జనంసాక్షి తో మాట్లాడుతూ రెవెన్యూ డివిజన్ కావడానికి అన్ని అర్హతలు జడ్చర్ల కు ఉన్నాయని సీఎం కు వివరించినట్లు ఆయన తెలిపారు. జడ్చర్ల ప్రాంతంలో భూ సమస్యలు పరిష్కరించడానికి, వందల కోట్ల విలువైన గైరాన్, భూదాన్ ప్రభుత్వ భూములను కాపాడుకోవడానికి అవకాశం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ ప్రాంతంలో వస్తున్న సాగు నీటి ప్రాజెక్టుల గురించి ప్రస్తావించారు. జడ్చర్ల కు రైలు, రోడ్డు వసతులు ఉన్నాయని, 44 ,167 వ జాతీయ రహదారులు జడ్చర్ల మీదుగానే వెళ్తున్నాయని, స్థానిక స్థానికేతరుల జనాభా 4.5 లక్షల వరకూ ఉందని తెలిపారు. ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని, అయితే రాష్ట్రంలో కొత్త గా ఏర్పాటు చేయాల్సిన రెవెన్యూ డివిజన్లు, మండలాల గురించి ఒక అధికారిక కమిటీ వేస్తామని, ఆ కమిటీ పరిశీలించి నివేదిక ఇచ్చిన అనంతరం ఈ విషయంపై నిర్ణయం తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. నేషనల్ హైవే లో ఉన్న బాలానగర్ ను మున్సిపాలిటీ చేస్తే ఈ ప్రాంతంలోని బాలానగర్, నందారం, గుండేడ్, పెద్దాయపల్లి, గౌతాపుర్ తదితర గ్రామాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయని ముఖ్యమంత్రికి వివరించానని, ఈ అన్ని విషయాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# అన్నదాతలు అధైర్య పడొద్దు..!

- నెల రోజుల్లో అందరికీ రుణమాఫీ
- పదేళ్ల కాలంలో లక్ష కూడా మాఫీ చేయని బీఆర్ఎస్
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి అక్టోబర్ 27 (జనంసాక్షి):**
పంట రుణాలు మాఫీ అవుతాయో లేదో అని రైతులెవరూ బాధ పడాల్సిన అవసరం లేదని స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని నందీహిల్స్‌లో గల తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్ల పాలనలో రైతులకు లక్ష రూపాయలు కూడా రుణమాఫీ చేయలేని బీఆర్ఎస్ నాయకులు కొందరు రైతుల పక్షాన మొసలి కన్నీరు కారుస్తూ నిరసనలు చేపట్టడం ఆస్యాస్పదమని వ్యాఖ్యానించారు. చేయని రుణమాఫీపై నిరసన చేయడం సిగ్గుచేటని దుయ్యబట్టారు. అభివృద్ధి అంటూ రూ.7 లక్షల 12 వేల కోట్ల అప్పు చేసి బీఆర్ఎస్ నేతలు జేబులు నింపుకున్నారని, ఆ పార్టీ చేసిన అప్పుకు కాంగ్రెస్ ప్రభుత్వం నెలకు రూ.5600 కోట్లు వడ్డీ చెల్లిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జిల్లాల అభివృద్ధి ప్రాతిపతగిన అన్ని జిల్లాల మాదిరిగా వనపర్తి జిల్లాలోనూ ప్రభుత్వ కార్యాలయాలు కళాశాలలో నెలకొల్పబడ్డాయని అంతమాత్రాన అభివృద్ధి మేమే చేశాం అనడం విడ్డూరమని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే నిర్మింపబడిన రిజర్వాయర్లు ,ప్రధాన కాలువలకు చిన్నచిన్న బొక్కలు పెట్టి తామే అభివృద్ధి చేశామనడం హాస్యాస్పదం అన్నారు. పాలమూరు ఎత్తిపోతల నుంచి వనపర్తి నియోజకవర్గానికి ఒక్క ఎకరానికైనా నీరు అందుతుందా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. పెబ్బేరు సంతస్థలంలో మీరు అవకతవకలు చేయకుంటే, అదే వేణుగోపాల స్వామి ఆలయంలోకి తడిబట్టలతో రావాలని అందుకు నేను సిద్ధమని ఎమ్మెల్యే సవాలు విసిరారు. వనపర్తి బస్టాండ్ సమీపంలోని రాజా గారి స్థలంలోనూ కూడా ఎలాంటి అవినీతికి పాల్పడకుంటే వెంకటేశ్వర స్వామి టెంపుల్ దగ్గరికి రావాలని ఆయన మరో మారు సవాల్ చేశారు. మీరు చేసిన అభివృద్ధి మాటున అవినీతిపై ఎప్పుడైనా, ఎక్కడైనా చర్చకు సిద్ధంగా ఉన్నానని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి హోదాలో వనపర్తికి నియోజకవర్గంలో వ్యవసాయ అభివృద్ధి కోసం మీరు ఒరగబెట్టింది ఏంటో చెప్పాలన్నారు. జర్నలిస్టుల ఇండ్ల పట్టాల విషయంలో పూర్తిస్థాయిలో జర్నలిస్టులను మోసం చేశారని అన్నారు. జర్నలిస్టు మిత్రులు ఎవరు అధైర్యపడ్డ వద్దని ,అందుకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించి పత్రిక నగర్ పేర ప్రతి జర్నలిస్టుకు పక్కా ఇల్లు నిర్మించే బాధ్యత తను తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. నత్వరలోనే రైతు భరోసా సైతం రైతుల అకౌంట్లో జమవుతుందని ఎవరు ఎలాంటి ఇబ్బందులకు గురికాకూడదని ఎమ్మెల్యే అన్నదాతలకు భరోసా కల్పించారు. సమావేశంలో ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేశ్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# వసతి గృహంలో కనీస వసతులు కరువు



- పర్యవేక్షణకు కరువైన జిల్లా యంత్రాంగం
- నిత్యం పెట్టే ఆహారంలో అప్పుడప్పుడు పురుగులు
- సెప్టిక్ ట్యాంక్ నిండడంతో మరుగుదొడ్లతో సహా హాస్టల్ కాంపౌండ్ మొత్తం దుర్వాసన
- వసతులు సరిగా లేక అనారోగ్యం పాలవుతున్న విద్యార్థులు

**కౌడిపల్లి అక్టోబర్ 27 (జనంసాక్షి)**
మెదక్ జిల్లా మండల కేంద్రమైన కౌడిపల్లి గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు కనీస వసతులు కూడా సరిగా లేకపోవడంతో తీవ్ర దిగ్భ్రాంతికి గురవుతున్న విద్యార్థులు. ఈ సందర్భంగా విద్యార్థులు జనం సాక్షి ప్రతినిధితో మాట్లాడుతూ బాత్రూంలో మరియు బాత్రూం ఎదుట నల్లాల వద్ద నల్లాలు సరిగా లేక ఉదయం లేచి మొహాలు కడగడం మొదలుకొని మరుగుదొడ్లు వెళ్లాలన్న క్యూ లైన్, స్నానాలు చేయాలన్నా క్యూ లైన్, బట్టలు ఉతకాలన్న క్యూ లైన్,అన్నం తినడానికి ముందు తిన్న తర్వాత ప్లేట్లు శుభ్రం చేసుకోవాలన్న క్యూ లైన్, హాస్టల్లో అన్ని వసతులు ఉండి కూడా వినియోగానికి సరిగా నోచుకోలేని పరిస్థితి. గత కొన్ని నెలలుగా సెప్టిక్ ట్యాంక్ నిండి మరుగుదొడ్లకు వెళ్లాలంటే ఇక్కడ వచ్చే దుర్వాసనతో ముక్కు మూసుకొని ఊపిరి బిగ పట్టుకొని మరుగుదొడ్లు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. అంతేకాకుండా సెప్టిక్ ట్యాంక్ ఓవర్ ఫ్లో కావడంతో నేరుగా హాస్టల్ డ్రైనేజీలోకి సెప్టిక్ ట్యాంక్ ని కలపడంతో హాస్టల్ కాంపౌండ్ మొత్తం దుర్వాసన ప్రబలుతుందని విద్యార్థులు వాపోయారు. స్నానాలు చేసేందుకు పది బాత్రూంలు, బయట విశాలవంతమైన పదిహేనుకు పైగా నల్లాలు, బాత్రూంల బయట నల్లాలతో సహా మొత్తం కలిపి ఇరవై ఐదు కు పైగా ట్యాప్ లు ఉన్న నీటి సౌకర్యం మాత్రం కేవలం మూడు టాప్లలో మాత్రమే, స్కూల్‌కి వెళ్లే హడావిడిలో స్నానాలు చేసేందుకు నేను ముందుంటే నేను ముందని విద్యార్థులు గొడవ పడడం జరుగుతుందని అన్నారు. ఎలాగోలాగా విద్యార్థులు ఒకే నల్ల కింద ఒకేసారి అందరూ కలిసి స్నానాలు చేయడానికి రాదు కనుక ట్యాప్ వద్ద బకెట్ లో నీళ్లు పట్టుకుని పక్కన వెళ్లి స్నానం చేద్దాం అంటే బండపై మొత్తం పాకురు ఇలా పాకురు పట్టిన బండపై స్నానం చేస్తూ నిత్యం జారీ పడుతున్నామని విద్యార్థులు తమ గూడును వెళ్లబోసుకున్నారు. అలాగే కిటికీ డోర్లకు ఉన్న అద్దాలు పగిలిపోయి కిటికీలు విరిగిపోయి పగలు కోతులతో, రాత్రి దోమలతో ఇబ్బందికరంగా ఉందని అన్నారు. అసలే ఈ మధ్యన దోమలతో డెంగ్యూ, మలేరియా, టైఫాడ్, వైరల్ ఫీవర్, వంటి వ్యాధుల బారిన పడడం కూడా జరిగిందని అన్నారు. ఇలాంటి సమస్యల కారణంగా మేము చదువుపై ధ్యాస పెట్టలేకపోతున్నామని అన్నారు. గతంలో ఉన్న వార్డెన్ కూడా ఈ సమస్యలపై ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదు. ప్రస్తుతం ఉన్న వార్డెన్ (జయరాజు) కూడా హాస్టల్‌కి వచ్చి మూడు నెలలు గడుస్తుంది ఇప్పుడు. ఇప్పుడున్న వార్డెన్ జయరాజు అయిన హాస్టల్లో ఉన్న సమస్యలపై దృష్టి సారిస్తారో లేదో జనం సాక్షిలో వేచి చూడాల్సిందే.













### గురుదత్త ఈఎన్‌టి ఆసుపత్రిని ప్రారంభించిన శివారెడ్డి

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):
నారాయణపేట పట్టణంలో ఆదివారం చింత అమృత నూతనంగా ఏర్పాటు చేసిన ఈఎన్‌టి ఆస్పత్రిని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంపురం సదాశివ రెడ్డి ప్రారంభించారు. నారాయణపేట జిల్లా ఏర్పడి ఇన్ని సంవత్సరాలు అయిన నారాయణపేట పట్టణంలో వైద్యరంగంలో ఈఎన్‌టి ఆస్పత్రి లేక ప్రజలు ఇబ్బందులు పడటాన్ని గమనించి కొడుకును ప్రోత్సహించిన వైద్య శాఖ ఉద్యోగి చింత జయ ప్రకాష్‌ను అభినందించారు. డాక్టర్ చింత అమృత్ సేవకు ముందుకు వచ్చి ఇక్కడ క్లినిక్ కు ఏర్పాటు చేయడం ఏంతో అభినందనియం అన్నారు. ఈ సేవలో రాణించాలని ప్రజలకు సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిటిం మాదవ రెడ్డి ,మిత్ర మండలి సభ్యులు సిద్ది వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సంక్షేమం తపస్‌కే సాధ్యం

**జిల్లా అధ్యక్షుడు శేర్ కృష్ణ రెడ్డి**

**మాగనూర్ అక్టోబర్ 27(జనం సాక్షి):**
ఉపాధ్యాయుల సంక్షేమం సమస్యల పరిష్కారం తపస్ కే సాధ్యమని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు షేర్ కృష్ణా రెడ్డి అన్నారు. ఆదివారం తపస్ మాగనూరు మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా మాగనూరు ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించే బాబుల్ రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా రామ్మోహన్ జెడ్‌పిహెచ్ఎస్ నేరడ్గం, ప్రధాన కార్యదర్శిగా చంద్రశేఖర్ కొత్తపల్లి ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షేర్ కృష్ణారెడ్డి, నరసింహ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బాబుల్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం సంఘ పక్షాన సంపూర్ణ సహకారం అందిస్తానని తెలియజేశారు. నూతన కార్యవర్గానికి జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## చేర్యాల నకాశి పెయింటింగ్ పై ప్రధాని ప్రస్తావన

**చేర్యాల అక్టోబర్ 27 (జనంసాక్షి):**
సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని ప్రముఖ నకాశి పెయింటింగ్ కళలు ప్రపంచ స్థాయిలో పెరిగిందిన విషయం తెలిసిందే.. ప్రధాని నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమంలో భాగంగా చేర్యాల స్క్రోల్ పెయింటింగ్ కళను ప్రస్తావించడం తెలంగాణ ప్రజలందరికీ గర్వకారణం. ఈ కళారూపం కాకతీయుల కాలం నాటిదిగా ప్రాచీన చరిత్ర కలిగి ఉంది. ఈ సంప్రదాయాన్ని ప్రస్తుత కాలానికి కూడా ఆవిష్కరిస్తూ కాపాడుకుంటూ ఉన్న నకాషా కుటుంబ సభ్యులకు, వైకుంతంకు పలువురు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ అనుభవం తెలంగాణ సాంస్కృతిక వారసత్వం మీద గౌరవాన్ని మరింత పెంచుతుందని పలువురు హర్షం వ్యక్తం చేశారు.



# రబీకైనా రైతు భరోసా అందేనా..!

- ఖరీఫ్ ముగిసినా కనికరించని ప్రభుత్వం
- ప్రారంభమైన యాసంగి సేద్యం
- పెట్టుబడి సాయం కోసం ఎదురు చూపులు



**వనపర్తి అక్టోబర్ 27 (జనంసాక్షి):**
వానాకాలం పంటల పెట్టుబడికి రైతు భరోసా కింద సాయం అందుతుందని ఎదురు చూసిన అన్న దాతల ఆశలు అడియాసలయ్యాయి.ఖరీఫ్ పంట కాలం పూర్తయ్యే నాటికైనా రైతు భరోసా నిధులను విడుదల చేస్తారని భావించిన రైతాంగానికి ప్రభుత్వ నిర్ణయం కడగండ్లే మిగిల్చింది. ఎవరు అధికారంలో ఉన్నా తమకు కష్టాలే ఎదురవుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంట రుణాలు పూర్తి స్థాయిలో మాఫీ కాకపోవడం, పంటల పెట్టుబడికి సాయం అందకపోవడంతో తమకు ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టాయని దిగులు పడుతున్నారు . ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆర్భాటంగా ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో భాగమైన రైతు భరోసా ఖరీఫ్ సాయానికి నీలి నీడలు కమ్ముకున్నట్లేనని పలువురు వ్యవసాయ రంగ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. కాస్త ఆలస్యమైనా పకడ్బందీగా రైతు భరోసా మార్గదర్శకాలను రూపొందించి అర్హులకే ఈ పథకాన్ని అమలు చేస్తామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తరుచుగా ప్రకటిస్తుండడంతో పంట పెట్టుబడి సాయంపై రైతన్నల్లో పలు అనుమానాలు చోటు చేసుకుంటున్నాయి .

### యాసంగిలో రెండు పంటలకిస్తారా..?

వానాకాలం పంటల సాగు ముగిసినందున యాసంగి సీజన్ నుంచి రైతు భరోసా కార్యక్రమం అమలు అయ్యే అవకాశం కనిపిస్తోంది. అయితే ఖరీఫ్, రబీకి కలిపి పెట్టుబడి సాయాన్ని ప్రస్తుత యాసంగి సీజన్లోనే రైతు భరోసా నిధులు విడుదల చేస్తారా లేదా అన్న సందేహాలు రైతుల్లో కలుగుతున్నాయి.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కిసాన్ సమ్మాన్ నిధి పథకం మార్గదర్శకాలను రైతు భరోసా పథకానికి వర్తింపచేయాలని యోచిస్తోంది. రైతు భరోసా పథకం కింద పంట పెట్టుబడి సాయాన్ని అందుకోవాలంటే యాసంగి సీజన్ వరకు వేచి ఉండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.

### ప్రారంభమైన యాసంగి సేద్యం పనులు

ఖరీఫ్ వరి కోతలు ఇంకా నడుస్తున్నప్పటికీ యాసంగిలో వేసే మెట్ట పంటలను సాగు చేసే పనులు ప్రారంభ మయ్యాయి.గత నెల రోజుల నుంచి రబీలో వేసే వేరుశనగ, ఆముదాలు, పప్పు ధాన్యాలైన మినుములు, పచ్చశనగలు, తదితర పంటల కోసం దుక్కులను దున్నుతున్నారు. జూరాల భీమా శ్రీశైలం ప్రాజెక్టులకు ఇప్పటికీ వరద వస్తున్నందున వాటిపై నిర్మించిన అన్ని ఎత్తిపోతల పథకాల కాలువలు పారుతున్నాయి. దీంతో యాసంగి పంటకు పూర్తి స్థాయిలో నీరు అందుతున్న ఆశాభావంతో మైదాన భూములే కాకుండా కొండలు గుట్టలను సైతం చదును చేస్మున్నారు.అయితే వీటన్నిటికీ ట్రాక్టర్లు ఇతర వ్యవసాయ యంత్రాలతో పని చేయించుకోవడానికి అధిక శాతం పెట్టుబడికి డబ్బులు మవుతాయి.అందుకే వీలైనంత తొందరగా రైతు భరోసా సాయం చేయాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

### అటకెక్కిన విధివిధానాల ఖరారు

రైతు సంఘాలు, వ్యవసాయ రంగ నిపుణులతో సలహాలు, సంప్రదింపులు చేసి వారి అభిప్రాయాలపై క్యాబినెట్ మీటింగులో చర్చించిన అనంతరం అసెంబ్లీ సమావేశాల్లో రైతు భరోసాపై విధివిధానాల ప్రకటిస్తామన్న ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోలేదు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కూడా ముగిశాయి. దీంతో ఇప్పట్లో పంట పెట్టుబడి సాయం అందించే సూచనలు కనిపించడం లేదు . ఆర్థికాంశంతో ముడిపడి ఉన్నందున రైతు భరోసా అమలును రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే జాప్యం చేస్తున్నదన్న విమర్శలు కొనసాగుతున్నాయి .అందుకే విధి విధానాల ఖరారు ప్రక్రియను అటకెక్కించిందని రైతు సంఘాల నాయకులు, రైతులు వాపోతున్నారు

### ఊసే లేని కౌలు రైతుల సాయం

అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీ పథకాలను అక్ష చేస్తామని ప్రకటించి, అందులో భాగంగా రైతు భరోసా పథక అమలుచేస్తామని కాంగ్రెస్ పార్టీ తెలిపింది. ఈ పథకం ద్వారా ఒక్కో ఎకరానికి రెండు సీజన్లకు కలిపి రూ.15 వేలు,అంతే మొత్తాన్ని కౌలు రైతులకు, రైతు కూలీలకు రూ.12 వేల చొప్పున అందజేస్తామని ప్రకటించింది. కాని అర్హులకే రైతు భరోసా అంటున్న ప్రభుత్వం కౌలు రైతులకు వ్యవసాయ కూలీల సాయం చేస్తామన్న ఊసే ఎత్తడం లేదు. అంతకు ముందు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇదే పథకాన్ని రైతు బంధు పేరుతో అమలు చేసింది. భూమి పట్టా కలిగిన వారం దరికి ఎకరానికి రూ.5 వేల చొప్పున ఖరీఫ్, యాసంగి పంట కాలాలకు కలిపి రూ.10 వేల పెట్టుబడి సాయాన్ని అందజేసింది. ఇందులో కౌలు రైతులకు ఎలాంటి సాయాన్ని అందజేయ లేదు. ఈ పథకం అమలు చేసేందుకు అప్పటి ప్రభుత్వం ధరణి పోర్టల్ ను అనుసంధానం చేసుకుని నేరుగా రైతుల ఖాతాల్లో డబ్బులను జమ చేసింది. సాగులో ఉన్న, సాగులో లేని భూములు, రహదారులు, ప్రాజెక్టుల కింద సేకరించిన భూములకు, నాలా మార్పిడి చేయకుండా వెలసిన రియల్ ఎస్టేట్ వెంచర్లకు, భూస్వాములకు, ప్రభుత్వ ఉద్యోగులకు సైతం ఎలాంటి విధివిధానాలు రూపొందించ కుండానే అప్పటి ప్రభుత్వం భూమి పట్టా కలిగిన ప్రతి ఒక్కరికి రైతుబంధు పథకాన్ని అమలు చేసింది. గత కొన్నేళ్ళుగా రైతుబంధు పేరిట రాష్ట్ర ప్రభుత్వం అందించిన పెట్టుబడి సాయానికి అలవాటు పడిన రైతాంగం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తానన్న రైతు భరోసా సాయం ఎప్పుడు అందుతుందో అన్న ఆదోళన రైతాంగంలో ప్రస్ఫుటంగా కనబడుతున్నది.



## పాలమూరు విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్, లా కళాశాలలకు క్యాబినెట్ ఆమోదం

- ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యేలు
- మహబూబ్ నగర్ ఎమ్మెల్యేను ప్రత్యేకంగా అభినందించిన ముఖ్యమంత్రి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరువతో పాలమూరు విశ్వవిద్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న ఇంజనీరింగ్, లా కళాశాలలకు నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశం ఆమోదించింది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ కళాశాలలో చదివే 200 మంది పేద విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఉచితంగా నీట్, ఎంసెట్ ఎంట్రెన్స్ కోసం శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ను ముఖ్యమంత్రి అభినందించారు. మహబూబ్ నగర్‌ను ఎడ్యుకేషనల్ హబ్‌గా అభివృద్ధి చేయడానికి అన్నివిధాలా సహకరిస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యేలతో పాటు పాలమూరు విశ్వవిద్యాలయం విసి శ్రీనివాస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి మహిళలంటే గౌరవం లేదు



నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి

**మెదక్ బ్యూరో, అక్టోబర్ 27 (జనం సాక్షి ):**
కాంగ్రెస్ ప్రభుత్వానికి మహిళలంటే గౌరవం లేదని, ప్రోటోకాల్ ఉల్లంఘన పై స్పీకర్ దృష్టికి తీసుకెళ్తారని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అన్నారు. మెదక్ జిల్లాలో కే సీఆర్ 100 సీట్ల తో మెడికల్ కాలేజీని ఏర్పాటు చేస్తే దాన్ని 50సీట్లకు కుదించి 24 వ తేదీన మెడికల్ కాలేజీని మంత్రుల అధ్వర్యంలో ప్రారంభోత్సవం చేయడం జరిగిందని అన్నారు. కానీ ఈ ప్రారంభోత్సవానికి ఒక మహిళా ఎమ్మెల్యే అయిన తనను ఆహ్వానించకుండా అగౌరవపరచారన్నారు. ప్రోటోకాల్ లేనివాళ్లను అధికారులు ఎలా వేదిక పైకి పిలుస్తారని ప్రశ్నించారు. అలాగే మొన్న దౌల్తాబాద్ ఆరోగ్య ఉపకేంద్రం ప్రారంభోత్సవంలో కూడా ప్రోటోకాల్ ఉల్లంఘించడం జరిగిందన్నారు. ఇది పరిపాటిగా మారిందని ఈ ప్రోటో కాల్ ఉల్లంఘన పైన స్పీకర్ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.

## విఓఏపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### ఐకెపి వివోఏ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు సుమలత

**కల్వకుర్తి అక్టోబర్ 27(జనంసాక్షి)**



కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలంలోని రాచూర్ గ్రామంలో ఇందిరా క్రాంతి పథంలో గ్రామ సంఘం అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కొంగళ్ళ హైమావతి విధి నిర్వహణలో భాగంగా శనివారం రాత్రి 7:00 గంటలకు శ్రీ దుర్గ సంఘం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఆ సమావేశంలో బ్యాంకు లోన్ ఇతర అంశాల గురించి సంఘ సభ్యులతో చర్చిస్తున్న సందర్భంలో అదే సంఘ సభ్యురాలు గంగాధరి వెంకటమ్మ భర్త గంగాధరి కృష్ణయ్య అనవసరంగా ఆ సమావేశం దగ్గరికి వచ్చి అసభ్యకరంగా మాట్లాడుతూ తిడుతూ విఓఏ హైమావతిపై కట్టెతో కొట్టి విచక్షణారహితంగా దాడి చేశాడు. ఆ సందర్భంలో అక్కడున్న సంఘ సభ్యులు విఓఏను ఎందుకు కొడుతున్నావని అడ్డుపడిన వినకుండా వారిని కూడా తిడుతూ అడ్డొచ్చిన సంఘ సభ్యులను కూడా కొట్టాడు. ఇంతటి దౌర్జన్యానికి తెగబడ్డ గంగదారి కృష్ణయ్యపై చట్టరీత్యా చర్యలు తీసుకొని ఆమెకు న్యాయం చేయాలని, రక్షణ కల్పించాలని వెల్దండ పోలీస్ స్టేషన్‌లో విఓఏలు, ఐకేపీ సిబ్బందితో కలిసి హైమావతి పిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐకెపి వివోఏ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు సుమలత మాట్లాడుతూ రాష్ట్రంలో జిల్లాలోని అన్ని గ్రామ సంఘాలలో పనిచేస్తున్న వివోఏలు ఎక్కువగా సాయ ంత్రం రాత్రి సమయాల్లోనే సంఘాలకు సమావేశాలు నిర్వహిస్తుంటారు. ఆ సమయాల్లోనే సభ్యులకు వీలుంటుంది కాబట్టి ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమంలో మరియు ఐకెపి ఆధ్వర్యంలో కొనసాగుతున్న బ్యాంక్ లోన్లు స్త్రీనిది లోన్లు సభ్యులకు ఇప్పించడం, వసూళ్లు చేయడం మహిళా శక్తి ప్రోగ్రాం అన్ని కార్యక్రమాలను పై అధికారుల ఆదేశాలతో మహిళలకు చేరవేయడంలో గ్రామస్థాయిలో పనిచేసేది వివోఏలు మాత్రమేనన్నారు. వివోఏల సమస్యలను ఇకనైనా పరిష్కారం అయ్యేటట్లు చూడాలని డిమాండ్ చేశారు. ఏపీఎం రాములు, సెర్ప్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు యాదగిరి, వివోఏల జిల్లా కమిటీ నాయకులు చంద్రశేఖర్ రామస్వామి జంగయ్య, మణిపాల్ మండల అధ్యక్షులు జంగమ్మ, వసంత, జహేద, సిసిలు, విఓఏలు పాల్గొన్నారు.

## రైతుల అభివృద్ధి కాంగ్రెస్ లక్ష్యం

### ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



**తూప్రాన్ అక్టోబర్ 27( జనం సాక్షి):**
రైతుల అభివృద్ధి కాంగ్రెస్ లక్ష్యమని సన్నధాన్యంకు ప్రభుత్వం క్వింటాలకు 500 రూపాయలు అదనంగా ఇస్తామని మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి తెలిపారు. తూప్రాన్ మనోహరాబాద్ కేంద్రాలలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను పిఏసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని రైతులు కొనుగోలు కేంద్రాలు వినియోగించుకోవాలి అని సిద్ధిపేట డిసిసిబి చైర్మన్ గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నర్సారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం 500 బోనస్ నిన్న క్యాబినెట్ లో ప్రకటించడం తో రైతుకు సంతోషంగా ఉన్నారని తెలిపారు. కొనుగోలు కేంద్రాలు ద్వారా రైతుకు మంచి మద్దతు ధర కు ధాన్యం అమ్మకాలు చేసుకొని వెంటనే రైతు ఖాతాలో డబ్బులు వేస్తుందని తెలిపారు గ్రేడ్ ఏ రకం 2320 రూపాయలు గ్రేడ్ బీ రకము 2300 రూపాయలు సన్నధాన్యం 28 వందల రూపాయలు చొప్పున కొనుగోలు చేస్తామని చెప్పారు. పాక్స్ చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి మాట్లాడుతూ దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు వినిగించుకుని లబ్ధి పొందాలని కోరారు.ప్రాథమిక వ్యవసాయ కేంద్రం ద్వారా రైతులు రుణాలు కూడా పొందొచ్చు అని దీర్ఘ స్వల్పకాలిక రుణాలు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సుభాష్ గౌడ్, పాక్స్ డైరెక్టర్ జావేద్ పాషా మనోహరాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి,నాయకులు శ్రీనివాస్ గౌడ్,మద్దూరి నాగరాజు, శ్రీహరి, బిక్షపతి, రమేష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం పునరాలోచన చేయాలి

### ఒక డిఏ ప్రకటన పట్ల అసంతృప్తి

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
ఐదు వాయిదాల కరువు భత్యం(డిఎ) పెండింగ్‌లో ఉండగా ప్రస్తుతం ఒక్క వాయిదాని మాత్రమే విడుదల చేయడం తపస్ నారాయణపేట జిల్లా గౌరవ అధ్యక్షుడు మల్లికార్జున్,అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శెర్ కృష్ణారెడ్డి,నర్సింహా ఒక ప్రకటనలో అసంతృప్తి, విచారకరం వ్యక్తం చేశారు.ఎన్నికల సందర్భంగా అధికారంలోకి రాగానే సకాలంలో బకాయి పడిన మూడు డిఎలను విడుదల చేస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్నారనీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకుని గత పదినెలలుగా ఓపిక పట్టామని, మరో రెండు వాయిదాలు బకాయి పడడంతో ఉద్యోగుల్లో ఆందోళన మొదలైందన్నారు. తపస్ ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణను ప్రకటించాల్సి వచ్చిందన్నారు. సిఎంతో చర్చల అనంతరం కనీసం రెండు డిఏలైనా ఇప్పుడు ఇస్తారని ఉద్యోగులు ఎంతో ఆశగా ఎదురు చూశారనీ అన్నారు. కానీ ఒక్క వాయిదాను మాత్రమే విడుదల చేయటంతో ఉద్యోగులు తీవ్ర అసంతృప్తి లో ఉన్నారనీ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునః సమీక్షించుకొని మేనిఫెస్టోలో పెట్టిన విధంగా కనీసం మూడు డిఏలు ప్రకటించాలని డిమాండ్ చేశారు.

## న్యూ ల్యాండ్ పరిశ్రమలో చారిత్రాత్మక వేతన ఒప్పందం

**సంగారెడ్డి అక్టోబర్ 27 (జనంసాక్షి)**
గుమ్మడిదల మండల కేంద్రంలో కార్మికులకు అండగా సిఐటియు జెండా సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు ఆదివారం నాడు న్యూ లాండ్ పరిశ్రమ కార్మికుల ఏర్పాటు చేసిన అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడారు. వేతన ఒప్పందం పూర్తయిన సందర్భంగా అభినందన సభను కార్మికులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా చుక్కా రాములు మాట్లాడుతూ న్యూ లాండ్ పరిశ్రమల్లో చారిత్రాత్మకమైన వేతన ఒప్పందం కార్మికుల ఐక్యతతో చేయడం జరిగిందన్నారు. ఇంత మంచి వేతన ఒప్పందం చేయడానికి ఐక్యంగా ఉన్న కార్మికులకు జేజేలు తెలియజేశారు. తక్కువ సమయంలో వేతన ఒప్పందం పూర్తి చేయడం జరిగిందని అన్నారు. 14 వేల రూపాయలు మరియు ఇతర అనేక సౌకర్యాలు వేతన ఒప్పందంలో సాధించడం జరిగిందని అన్నారు. వీడిఏ పెంచడం, రిటైర్మెంట్ బెనిఫిట్‌లు, అనేక కొత్త, కొత్త సౌకర్యాలు సాధించడం జరిగిందన్నారు. సిఐటియు ఉన్నచోట కార్మికులకు అనేక సౌకర్యాలు సాధించి పెట్టడం జరుగుతుందని, ఇది సిఐటియు గొప్పతనం అని అన్నారు. భవిష్యత్తులో కూడా కార్మికులందరూ ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని కోరారు. కార్మికులకు అండగా ఉండే ఎర్రజెండా సిఐటియు మాత్రమే అని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు భీ మల్లేష్ మరియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య, యూనియన్ జనరల్ సెక్రటరీ వెంకటేష్, నాయకులు శ్రీధర్లు ప్రసంగించారు.

## నేడు మండలంలో మంత్రి దామోదర రాజనర్సింహ పర్యటన

### లింగంపల్లిలో బోరంచ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు శంకుస్థాపన

**రేగోడ్ అక్టోబర్ 27(జనంసాక్షి)**



రేగోడు మండల పరిధిలోని టి.లింగంపల్లి గ్రామంలో సోమవారం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సింగూరు నుండి వచ్చే జలాలు రేగోడ్, మర్పల్లి, చౌదర్పల్లి, కొత్వానపల్లి చెరువులు బోరంచ ఎత్తిపోతల పథకం ద్వారా నింపే కార్యక్రమాన్ని ప్రారంభించడానికి వస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం ద్వారా రేగోడ్, మర్పల్లి, చౌదర్పల్లి మరియు కొత్వాన్పల్లి రైతులకు మేలు జరుగుతుందని కావున మండలంలోని నాయకులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని వారు కోరారు.

# మంత్రి అనుచరులా..మజాకా!

- మూడు నెలలుగా రైస్ మిల్ నడపకుండా అడ్డుపడుతున్న మంత్రి అనుచరులు
- మంత్రి ఆదేశాలతో న్యాయం చేయాల్సిన రెవెన్యూ పోలీసు అధికారులు పట్టించుకోని వైనం
- ఏడి సర్వేలో భూమి లేదని తేలిన రైస్ మిల్ నడపకుండా ముళ్ళకంచే వేసిన మంత్రి అనుచరులు





**మెదక్ బ్యూరో, అక్టోబర్ 27 (జనంసాక్షి):**
రాజకీయ నాయకుల ఒత్తిడికి రెవెన్యూ, పోలీసు అధికారులులు కళ్ళు మూసుకుని కూర్చున్నారు. దీంతో గతంలో అమ్ముకున్న భూమిలో నిర్మించిన రైస్ మిల్లు నడవకుండా మూడు నెలలుగా రైస్ మిల్ యజమానికి నరకయాతన చూపుతున్న పోలీసులకు మిల్లు యజమాని ఫిర్యాదు చేసిన మంత్రి ఒత్తిడితో పోలీసులు పట్టించుకున్న పాపాన పోవడం లేదు. మా వెనుక మంత్రి ఉన్నాడు అన్న ధైర్యంతో మిల్లులోకి ఎవరు వెళ్లకుండా ముళ్ళ కంచె ఏర్పాటుచేసి మిల్లు నడవకుండా అడ్డుకుంటున్నారు. మండల స్థాయి నుండి జిల్లా స్థాయి అధికారుల వరకు మంత్రి ఒత్తిడితో పాటు పెద్ద ఎత్తున ముడుపులు ముట్టడంతో తమ సమస్య పరిష్కారం కావడం లేదని కోర్టు ఇచ్చిన స్టే ను సైతం పోలీసులు రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మెదక్ జిల్లాలోని కొల్చారం మండలం రంగంపేట పరిసర గ్రామంలో బంధుత్వం గల నలగొండ జిల్లాకు చెందిన సీనియర్ మంత్రి వద్ద రంగంపేటలోని కొంతమంది వ్యక్తులు గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. వారికి సంబంధించిన సర్వే నెంబర్ 205 లో 1978వ సంవత్సరంలో రైస్ మిల్ యజమాని నర్సింగరావు 35 గుంటల భూమి కొనుగోలు చేశాడు అందులో రైస్ మిల్ నిర్మాణం కోసం 20 గుంటల భూమిని నాలా కన్వెన్షన్ చేసి సుమారు 20 సంవత్సరాల క్రితమే రైస్ మిల్ నిర్మించి నడుపుతున్నాడు. కాగా గత మూడు నెలలుగా తనకు భూమి అమ్మిన వ్యక్తి వారసులు (మంత్రి వద్ద పని చేస్తున్న వ్యక్తులు) తమకు రైస్ మిల్ నిర్మించిన స్థలంలో ఇంకా భూమి వస్తుందంటూ రైస్ మిల్ నడవకుండా మూడు నెలలుగా ముళ్ళ కంచె వేస్తూ అడ్డుకుంటున్నారు. దీంతో మిల్లు యజమాని రెవెన్యూ పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసి మండల సర్వేయర్ ద్వారా ఒకసారి సర్వే జరిపించారు. మరోసారి జిల్లా కలెక్టర్, కోర్టు ఆదేశాల మేరకు ఏడి సర్వే సైతం జరిపారు. సర్వే లో రైస్ మిల్ యజమాని 35 గుంటల భూమి కొనుగోలు చేయగా అతని కబ్జాలో 34 గుంటల భూమి మాత్రమే ఉన్నట్లు తేలింది అయినప్పటికీ మంత్రి



అండదండలతో మిల్లు నడపకుండా ముల్లెకంచే వేస్తూ అడ్డుకుంటున్నారు. దీంతో మిల్లు యజమాని కుటుంబ సభ్యులు పోలీసు రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగిన తామేమీ చేయలేమంటూ అధికారులు చేతులెత్తేస్తున్నారు. న్యాయం చేయాల్సిన రెవెన్యూ పోలీస్ అధికారులే చేతులెత్తేయడంతో మిల్లు యజమాని తనకు న్యాయం జరగాలని కోర్టుకు వెళ్ళాడు. కోర్టులో సమస్య పరిష్కారం అయ్యేవరకు యదస్థితి కొనసాగించాలని మిల్లు నడిచేలా చూడాలని కోర్టు పోలీసు అధికారులను ఆదేశించిన మంత్రి ఒత్తిడితోపాటు పెద్ద ఎత్తున ముడుపులు ముట్టడంతో పోలీసు అధికారులు మిల్లు యజమానిని కోర్టు కేసు విత్ డ్రా చేసుకోవాలని మౌఖికంగా ఆదేశిస్తున్నారు. దీనంతటికీ కారణం రాజకీయ ఒత్తిల్లె నని తెలుస్తుంది. లేని భూమికి తామే వారసులం అంటూ అక్రమాలకు తెరలేపిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాల్సిన పోలీసులే వారికి వత్తాసు పలుకుతుండడం ఏమిటని మండలంలో చర్చనీయాంశంగా మారింది అయినా మాకు ఏంటి అంటూ పోలీసులు, రెవెన్యూ అధికారులు అక్రమార్కులకే వత్తాసు పలుకుతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగి ఇలాగే కొనసాగితే ఇలాంటి సంఘటనలు మరెన్నో జరిగే అవకాశం ఉంది. ఇప్పటికైనా పోలీసు రెవెన్యూ అధికారులు రాజకీయ ఒత్తిడి లకు లొంగకుండా బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని రంగంపేట పరిసర గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# వ్యవసాయం వదిలి.. కూలికి కదిలి..

**పనుల కోసం రోడ్డుపైకి రైతన్నలు • ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల నుంచి పట్టణాలకు..**

**షాద్‌నగర్ (జనంసాక్షి) :** ఉమ్మడి మహబూబ్ నగర్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు రైతాంగానికి సరిపడే సాగునీరు లేకపోవడంతో రైతన్న కూలిగా మారుతున్నాడు. తాము అధికారంలోకి వస్తే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తామని 2009లో ఎన్నికల సమయంలో మహబూబ్ నగర్‌లో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ప్రస్తుత ప్రధానమంత్రి మోడీ ప్రకటించారు. ఆ తర్వాత అదే పాలమూరు జిల్లాలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి కరువు జిల్లాగా ఉన్న పాలమూరు జిల్లాను కరువు రహిత జిల్లాగా మారుస్తామని బహిరంగ సభలోనే పిలుపునిచ్చారు. పది సంవత్సరాలలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తి కాలేదు. దానిలో భాగంగా ఉన్న లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ కూడా అలాగే మిగిలిపోయింది. కనీసం అక్కడ కొబ్బరికాయ కూడా కొట్టలేని పరిస్థితి. ఇక తాము అధికారంలోకి వస్తే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా ఉన్న ఆరవ రిజర్వాయర్‌గా ఉన్న లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌ను పూర్తి చేసి రైతాంగానికి సాగు తాగునీరు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జడ్చర్లలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలోనే ప్రకటించారు. ఇప్పటివరకు దాని మీద నిర్దిష్ట ప్రకటన రాలేదు. దాంతో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో వ్యవసాయానికి సాగునీరు లేక రైతన్న కూలిగా మారుతున్నాడు.



దేశానికి అన్నం పెట్టే రైతన్న నేడు ఆ భూమిని వ్యవసాయాన్ని వదిలి కూలి పనులు వెతుకుంటు రోడ్లపై పైకి వచ్చి దొరికితే కూలి లేదంటే పస్తులే అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. రైతన్నల కాలుకు ముళ్ళు కుచ్చుకుంటే తమ పంట్టితో తిస్తామని ఎన్నికల సమయంలో ఓట్ల కోసం బహిరంగ సభలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తుంటాయి. కానీ ఎన్నికల తర్వాత మాత్రం రైతన్నల గోస పట్టించుకునే నాధుడే ఉండడు. తాజాగా మా రైతన్నల కష్టాలు కన్పించడం లేదా అని అనేకమంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ భూములలో వ్యవసాయం చేసుకోవడానికి చుక్క నీరు లేక రెండు మూడు బోర్లు వేయించి చుక్క నీరు రాకపోవడం కాదు కదా 24 గంటల కరెంట్‌తో ఉన్న బోర్లు మొత్తం వట్టిపోయాయని, కేవలం చెరువుకు దగ్గర ఉన్న బోర్లు తప్ప మిగతా బోర్లు నడవడం లేదని వాపోతున్నారు. 24 గంటల కరెంట్ వల్ల తరచుగా బోర్లు నడవడం వల్ల నీళ్లు సరిగ్గా రాక పంటలు పండక రైతులు వ్యవసాయన్నీ వదలి పెట్టి కూలి పనుల కోసం అడ్డపైకి వచ్చి కూలి పనుల కోసం ఎదురుచూస్తున్నామని, అడ్డపైకి వచ్చిన రోజు కూలి దొరికితే కూడు లేదంటే పస్తులే ఉండాలని అంటున్నారు. ఇదెక్కడో కాదు రాష్ట్ర రాజధానికి కూతవేటు దూరంలోనే రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని రైతులు వ్యవసాయ పనులు చేసుకోలేక కూలి పనుల కోసం రోజువారీగా అడ్డమీదికి వచ్చి పడిగాపులు కాస్తున్నారు. షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోనే కాకుండా ఉమ్మడి మహబూబ్ నగర్, వికారాబాద్ జిల్లాలోని వివిధ నియోజకవర్గాల నుండి రైతులు షాద్‌నగర్ పట్టణానికి కూలి పనుల కోసం ఎదురుచూస్తున్నారు. పంటలు చేతికి రాక అప్పుల బాధలు భరించలేక కూలి పనుల కోసం వెతుకుతున్నారు. ఓవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయనికి లక్షల కోట్ల రూపాయలు నిధులు కేటాయిస్తున్నామని ఊకదంపుడు ఉపాన్యాసాలు దంచుతుంటే ఈ రైతులు మాత్రం ప్రభుత్వల తీరుపై దుమ్మెత్తిపోస్తున్నారు.



నాకు రెండు ఎకరాల పొలం ఉంది. కానీ వ్యవసాయం చేసుకోవడానికి చుక్క నీరు లేదు. కాబట్టి వ్యవసాయాన్ని వదిలిపెట్టి అడ్డపైకి కూలీ పనుల కోసం వస్తాను. ప్రతిరోజు కూలి దొరకదు. ఏదో ఒక రోజు దొరుకుతుంది. కూలి దొరికితే కూలికి పోతా. లేదంటే తిరిగి ఇంటికి వెళ్లిపోతా.

**బుగ్గయ్య, రైతు, పరిగి**



నాకు మూడు ఎకరాల పొలం ఉంది. కానీ నీటి సౌకర్యం బోరు సౌకర్యం లేకపోవడంతో వ్యవసాయాన్ని వదిలిపెట్టి కూలి పనుల కోసం అడ్డపైకి వస్తాను. ఏదో ఒక రోజు కూలీ దొరుకుతుంది. ప్రతిరోజు దొరకదు. కూలీ దొరికిన రోజు కూలి పనులకు వెళ్తాను. లేదంటే ఇంటికి వెళ్తాం. కూలీ పని దొరకని రోజు మా బతుకులు అగమ్యగోచరంగా ఉంటాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతన్నలను ఆదుకోవాలని కోరుకుంటున్నాను.

**కమ్మరి వెంకటయ్య, రైతు, బాలానగర్**

# పెద్ద ధన్వాడలో ఇథనాల్ కంపెనీని ఆపాలి

**ఐజ అఖిలపక్ష కమిటీ సమావేశంలో తీర్మానం**



**గద్వాల జిల్లా (జనంసాక్షి) :**

జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్ద ధన్వాడలో కాలుష్య కాసారం వెదజల్లనున్న ఇథనాల్ కంపెనీని ఆపాలని ఐజ అఖిలపక్ష కమిటీ సమావేశం తీర్మానించింది. ఈ సందర్భంగా పలు ప్రధాన అంశాలపై కమిటీ చర్చించింది. ఐజ పట్టణంలో 20 వార్డుల్లో ప్రతి సాయంత్రం ఒక వార్డులో ప్రజా సమస్యలు తెలుసుకోవాలని సూచించింది. మున్సిపాలిటీ కేంద్రంలో చెత్తాచెదారం, డ్రైనేజీ వ్యవస్థ రోడ్ల వ్యవస్థ గురించి చర్చించింది. ఐజ మండల పట్టణ సమస్యలపై పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని, అదేవిధంగా మండలంలో మిగిలిపోయిన హామ్లెట్ గ్రామాలను గ్రామపంచాయతీలుగా మార్చాలని డిమాండ్ చేశారు. అనేక మంది విద్యార్థులు వైజాగ్ గద్వాల ప్రాంతాలకు ప్రయాణిస్తున్నారు కాబట్టి వారికి ప్రత్యేక బస్సు పాస్ కౌంటర్ ఐజలో ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో చాకలి ఆంజనేయులు, దండోరా ఆంజనేయులు, కురువపల్లయ్య, రంగు మద్దిలేటి, గోరంట్ల స్వామి దాసు, పులికల్ ప్రభాకర్, అశ్వ మారెప్ప, కురువ వీరేష్, నీలకంఠం, డ్రైవర్ నరసింహులు, నేష రానా తదితరులు పాల్గొన్నారు.

# భారత్ భారతి జాతీయ సమగ్రతపై ప్రత్యేక సదస్సు





**అల్వాల్ అక్టోబర్ 27(జనం సాక్షి):** హైదరాబాద్ (భాగ్యనగర్) అల్వాల్‌లోని పంచశీల కాలనీలో ఆంజనేయులు గౌడ్ మరియు శ్రీమతి ప్రతిభా రావు ఆధ్వర్యంలో భారత్ భారతి సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి జాతీయ అధ్యక్షుడు వినయ్ పత్రాలె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు, గుజరాత్ నుండి పశ్చిమ బెంగాల్ వరకు ఉన్న ప్రజలు భాషా భేదాలు లేకుండా ఒకే తాటిపై నిలిచి జాతీయ సమగ్రతకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. భారతదేశం ప్రపంచ దేశాల్లో అగ్రస్థానంలో నిలవాలంటే అంతర బాహ్య సమగ్రత అత్యంత ముఖ్యమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్‌లో నివసిస్తున్న వివిధ రాష్ట్రాల ప్రజలు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించబడ్డాయి, ఇందులో భరతనాట్యం, కూచిపూడి నృత్యాలతో కళాకారులు ప్రేక్షకులను అలరించారు. ఈ సమావేశంలో తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీమతి మీనాక్షి, కనక్ కుమార్, రాధాకృష్ణ నాయర్, కమల్ కిషోర్ అగర్వాల్, రాజేష్ గాడ్గే, శంకర్, దేవకీ తారాజ్ తదితరులు పాల్గొన్నారు.

# చురుకైన ఉద్యమకారిణి సుగుణ

**విజయవంతమైన సుగుణ వర్ధంతి సభ**

**గద్వాల నడిగడ్డ, అక్టోబర్ 27 (జనంసాక్షి)**



సుగుణ రాడికల్ విద్యార్థులలో ఉన్నప్పుడు రాడికల్ విద్యార్థుల సంఘంలో చాలా చురుకుగా పాల్గొనేదని, విలేజ్ క్యాంప్ చేసేదని వరకట్నం గురించి చర్చలు పెట్టేదని ఆమె క్లాస్‌మెంట్ నాగేశ్వరచారి జ్ఞాపకాలను గురించి మాట్లాడారు. ఆదివారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని వాల్మీకి భవన్‌లో సుగుణ 21 వర్ధంతి సభ జరిగింది. దామగుండం ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ రైతు ఉద్యమా కారుడు రైతు స్వరాజ్య వేదిక బి .కొండల్ రెడ్డి ప్రాజెక్ట వల్ల జరిగే నష్టాలను వివరిస్తూ చెట్లను కొట్టేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించాడు. సాయిబాబా జ్ఞాపకాలు ఆయన జీవితం ఆయన అంగవైకల్యం మొదలైన అన్ని విషయాలను ఆయన తమ్ముడు రాందేవ్ వివరించాడు. ఆయన ఇంకా వైకల్యంతో పాటు ప్రభుత్వంతో కూడా పోరాటం చేశాడని ఎన్నో ఉద్యమాలకు మద్దతు తెలిపాడని ఆయన జీవితాన్ని చిత్రీకరించాడు. మధ్యాహ్నం సెక్షన్‌లో ప్రజాసంఘాల మిత్రులందరు తమ సందేశాలు ఇచ్చారు. లాయర్ మధుసూదన్ బాబు సాయిబాబాతో తమకు ఉన్న అనుబంధాన్ని వివరించాడు. తను విద్యార్థిగా ఉన్నప్పుడు అరెస్టు అయితే, సాయిబాబా ఒక్కడు పోలీస్ స్టేషన్ కి వచ్చి తనను విడుదల చేయాలని డిమాండ్ చేశాడని గుర్తు చేసుకున్నాడు. నడిగడ్డ ఉద్యమంలో మరణించిన అమరులను సంవత్సరానికి ఒకసారి గుర్తు చేసుకోవాలి అన్నారు. సుగుణ వర్ధంతి సభను కుటుంబ సభ్యులు కాకుండా ప్రజలు మిత్రులు చేయాలని కొన్ని ప్రజా సంఘాలు ప్రతిపాదన పెట్టాయి. ఈ సమావేశంలో ప్రభాకర్ టీపీఎఫ్, సుభాన్ విజయభాస్కర్ సిఎల్సి, కేఎంపిఎస్ రవికుమార్, గోపాల్ యాదవ్ తెలంగాణ రైతాంగ సమితి, ఇక్బాల్ పాషా పాలమూరు అధ్యయన వేదిక, సి ఎం ఎస్ శ్రీదేవి, నాగర్ దొడ్డి వెంకట్ రాములు, మక్బూల్ , సామాజిక ఉద్యమకారుడు నాగన్న, టిఆర్ఎస్ విద్యార్థి విభాగం కురువ పల్లయ్య, రాయచూరు నుంచి వచ్చిన శ్రీనివాస్, బార్ కౌన్సిల్ మెంబర్ కొండారెడ్డి చైతన్య మహిళా సంఘం జ్యోతి, తదితరులు పాల్గొని ప్రసంగించారు.



# రేవ్ పార్టీ నిందితులపై సమగ్ర విచారణ చేపట్టాలి : ఫహీమ్



**హైదరాబాద్ (జనంసాక్షి) :** గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కార్పొరేషన్లలో ఎన్నో అవకతవకలు జరిగాయని, విజిలెన్స్ ఎంక్వైరీ కూడా జరిగిందని తెలంగాణ ఫుడ్స్ చైర్మన్ ఎం.ఏ.ఫహీమ్ ఆరోపించారు. గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాడిన ఫహీమ్... కాంగ్రెస్ ప్రజాపాలన చూసి ఓర్వలేకనే తప్పుడు కథనాలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. గత అక్రమాలు బయటికి రాకుండా కాంగ్రెస్ ప్రభుత్వంపై సొంత పత్రికల్లో తప్పుడు వార్తలు రాయిస్తున్నారన్నారు. నిన్న రాత్రి జన్వాడ ఫార్మ్ హౌస్ లో జరిగిన రేవ్ పార్టీ, డ్రగ్స్ వినియోగం, అనుమతి లేని మద్యం కేసులో నిందితులపై సమగ్ర విచారణ జరిపి శిక్షించాలని డిమాండ్ చేశారు. కేటీఆర్ తో పాటు ఇతరులకు కూడా డ్రగ్స్ టెస్టు చేయాలని పోలీసులను ఫహీమ్ కోరారు.

## బెటాలియన్ పోలీసుల సస్పెన్షన్స్ రద్దు చేసి వారి సమస్యలను పరిష్కరించాలి

**ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ**

**హైదరాబాద్ (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలోని బెటాలియన్ పోలీసుల పై ప్రభుత్వం విధించిన సస్పెన్షన్స్ ను రద్దు చేసి,వారి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నవి. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో స్పెషల్ బెటాలియన్ పోలీసులు,వారి కుటుంబ సభ్యులు ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన పనిభారం పెంచే జివో ను రద్దు చేయాలని ఆందోళనలు చేస్తున్నారు. ఆందోళనలు చేస్తున్న బెటాలియన్ పోలీసులపై, కుటుంబ సభ్యులపై నిర్బందాలు ప్రయోగించి సస్పెన్షన్లు చేయడం సరైందికాదు.ప్రభుత్వం తీసుకువచ్చిన జివో తో టిజిఎస్పి సిబ్బందికి పనిభారం పెరగడంతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ మనోవేదనకు గురవుతున్నారు. ప్రభుత్వం నిర్బంధాలు ఆపి స్పెషల్ బెటాలియన్ పోలీసుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని, సస్పెన్షన్లు రద్దుచేయాలని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ రాష్ట్రకమిటీలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నవి.

# నవంబర్ 1న సదర్ సమ్మేళనం

**రంగారెడ్డి జిల్లా యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి మజ్జిగ నరేష్ యాదవ్**



**రాజేంద్రనగర్,అక్టోబర్27(జనంసాక్షి) :** దీపావళి పండుగ మరుసటి రోజు, నవంబర్ 1శుక్రవారం యాదవ సదర్ సందడి కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నానని అఖిల భారత యాదవ మహాసభ రాజేంద్రనగర్ ఉపాధ్యక్షుడు, రంగారెడ్డి జిల్లా యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి మజ్జిగ నరేష్ యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం యాదవ సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం పెద్ద ఎత్తున నిర్వహించే యాదవ్ సంఘం ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ బుద్వేల్ శివాలయ సమీపం వద్ద రాత్రి 9 గంటలకు సదర్ జాతర, దున్నపోతుల ఊరేగింపు కార్యక్రమంలో యాదవ్ సోదరులు, డివిజన్ నియోజకవర్గ ప్రజలందరూ కలిసి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# వ్యవసాయ కోర్సుల ప్రవేశాలలో ప్రైవేటు సంస్థల మాయాజాలంలో పడొద్దు

**వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులతి ఆల్దాస్ జానయ్య**



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 27 (జనంసాక్షి):** వ్యవసాయ కోర్సుల ప్రవేశాలలో ప్రైవేటు సంస్థల మాయాజాలంలో పడొద్దని పిజెటిఎస్ఎయూ ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య స్పష్టం చేశారు.తెలంగాణా రాష్ట్రం లో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఒక్కదానికే ఏ గ్రేడ్ తో కూడిన ఐకార్ గుర్తింపు ఉందని .విద్యార్థులు, తల్లితండ్రుల ప్రయోజనార్థం ఈ ప్రకటన జారీ చేస్తున్నట్లు తెలిపారు. గుర్తింపులేని ప్రైవేటు కళాశాలలతో పిజెటిఎస్ఎయూకు ఎలాంటి సంబధం లేదని ఆయన స్పష్టం చేశారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం లో సీట్లు ఇప్పిస్తామని ప్రచారం చేసుకునే దళారుల మాటలు విద్యార్థులు , వారి తల్లిదండ్రులు నమ్మి మోసపోవద్దని తెలిపారు. అలాంటి వ్యక్తులు, సంస్థలతో విశ్వవిద్యాలయానికి ఎలాంటి సంబంధం, భాగస్వామ్యం లేదని వివరించారు. ప్రవేశాల సమయం లో అప్రమత్తం గా ఉండాలని విద్యార్థులు, తల్లితండ్రులకి ఆయన సూచించారు. ఇటీవల వ్యవసాయ విశ్వవిద్యాలయం లో ప్రత్యేక కోటాలో ఫీజులు భారీగా తగ్గించడమే కాకుండా... సీట్లు కూడా పెంచామని.. పెంచిన సీట్లను కౌన్సెలింగ్ ద్వారా ప్రతిభ ఆధారం గానే పిజెటిఎస్ఎయూ రెగ్యులర్, ప్రత్యేక కోటా లో ప్రవేశాలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.ఎటువంటి మధ్య దళారీలు, కన్సల్టెంట్ ల పైన ఆధార పడవద్దని, వారి మాయ మాటలని నమ్మ వద్దని ఉపకులపతి మరోసారి సూచించారు. ఇతర అనధికారిక వెబ్ సైట్ లలో లభ్యం అయ్యే సమాచారానికి విశ్వవిద్యాలయానికి సంబంధం లేదని తెలిపారు. పెంచిన ప్రత్యేక కోటాసీట్ల భర్తీ కోసం ప్రస్తుతం ఆన్లైన్ లో దరఖాస్తులు నవంబర్1 వ తేదీ వరకు స్వీకరిస్తున్నామని.. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రవేశాలకి సంబంధించిన సమాచారం కొరకు తల్లితండ్రులు, విద్యార్థులు విశ్వవిద్యాలయ అధికారిక వెబ్ సైట్ www.pjtsau.edu.in మాత్రమే చూడవలసింది గా ఉప కులపతి జానయ్య సూచించారు.

# బీజేఎంసీ నూతన భవనం ప్రారంభమయ్యేనా?

- 12.80 కోట్లతో నిర్మించినా ఓపెనింగ్‌కు నోచని మున్సిపల్ కార్యాలయం
- గత అవిశ్వాస అంతర్గత పోరే కారణమని గుసగుసలు
- మెరుగైన సేవలందాలంటే కొత్త ఆఫీసు తప్పనిసరి
- రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కనికరించేనా..?

**రాజేంద్రనగర్, అక్టోబర్ 25(జనంసాక్షి) :** రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో రాజకీయ వైరుధ్యం అభివృద్ధికి అడ్డంకిగా మారింది. ఎమ్మెల్యే వర్సెస్ మేయర్ వర్గంతో కార్పొరేషన్‌లో పోటాపోటీ కొనసాగుతోంది. దీనికి ముఖ్య కారణం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అంటూ మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గం ప్రజలు, ఆరోపిస్తున్నారు.

మాజీ మేయర్‌పై అవిశ్వాసం పెట్టడం ఎమ్మెల్యేకు ఇష్టంలేదు. ఈ నేపథ్యంలో ప్రస్తుత మేయర్ లతా ప్రేమ్‌గౌడ్, డిప్యూటీ మేయర్ పి రాజేందర్ రెడ్డిలు కలిసి 16 మంది కార్పొరేటర్ల మద్దతు కూడగట్టుకొని కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకొని అవిశ్వాస తీర్మానం నెగ్గిన విషయం తెలిసిందే. తదనంతరం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరినప్పటికీ రాజకీయ కార్యక్రమాలు కలిసికట్టుగా సాగడం లేదు. మాజీ మేయర్, మేయర్ వర్గాలకు ఇప్పటికే సఖ్యత కుదరక ఎమ్మెల్యే వర్సెస్ మేయర్ వర్గం ఎడమొహం పెడమొహంగా ఉంటూ ఇరువర్గాలు పంతం నెగ్గించుకుంటున్నాయి.

గత జూన్ 30న కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమోర్చ కార్యక్రమంలో మేయర్‌కు అడ్డుగా మాజీ మేయర్ అనుచరులు అడ్డుగా ఉండటంతో ఇరువర్గాల వారు బాహాబాహికి దిగారు. ఈ గొడవ పోలీస్ స్టేషన్ వరకు వెళ్లింది. జూన్ 20న నూతన బిజెఎంసి కార్యాలయ అభివృద్ధి పనులు పూర్తయి ఎమ్మెల్యే కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్‌కు పిలుపులేకపోవడంతో నిరుత్సాహ పడ్డారు. ఇప్పుడున్న బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మొత్తం




మేయర్‌తో సహా 9 మంది మహిళా కార్పొరేటర్లు ఉన్నారు. కానీ అభివృద్ధి పనులు అటుంచి ఇప్పుడున్న మున్సిపల్ కార్యాలయంలో కేవలం ఒకే టాయిలెట్ ఉండటం మహిళా మేయర్, కార్పొరేటర్లకు, మహిళా అధికారులు, సిబ్బందికి తీవ్ర ఇబ్బందిగా మారింది. ప్రతిసారీ కమిషనర్ రూమ్‌లోకి వెళ్లాల్సి రావడం వారికి అవమానంగా మారుతోంది. గత నాలుగు నెలల కిందనే కార్యాలయ ప్రారంభోత్సవంకు అంతా సిద్ధమైనా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పంతంతో నూతన కార్యాలయం గదులు తెరుచుకోలేదని మున్సిపాలిటీలో పాలకవర్గంలో పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎమ్మెల్యే, మహిళా మేయర్ ఒకే పార్టీలో కొనసాగుతున్నా నూతన కార్యాలయం ప్రారంభిస్తే మేయర్ మార్క్ పడుతుందని ఎమ్మెల్యే అడ్డు పడుతున్నారని స్థానికులు సైతం గుసగుసలాడుతున్నారు. ఇప్పటికైనా పంతం వీడి నూతన కార్యాలయంలో ప్రజల సమస్యలను పరిష్కరిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**కనీసం కుర్చీల్లేవు.. :** ఇప్పుడున్న బిజెఎంసి కార్యాలయంలో ప్రజా సమస్యలపై ఫిర్యాదు చేయాలన్నా కార్యాలయంలో కనీసం కుర్చీలు లేవు. ప్రజలు గంటల తరబడి వేచి చూచి విసిగిపోతున్నారు. కమిషనర్ కార్యాలయంతో పాటు శానిటేషన్, రెవెన్యూ, కౌన్సిల్ సమావేశ మందిరం కూడా ఇరుకుగా మారింది. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా నూతన కార్పొరేషన్ కార్యాలయం ప్రారంభిస్తే తమకు వెసులుబాటు కలుగుతుందని బిజెఎంసి ప్రజలు కోరుతున్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
28 అక్టోబర్ 2024
తెలంగాణ

# భద్రాచలం ఏజెన్సీలో హైడ్రా నుఏర్పాటు చేయాలి




**భద్రాచలం మక్కాపూర్ 27 (జనం సాక్షి):**
భద్రాచలం ఏజెన్సీలో హైడ్రాను ఏర్పాటు చేసి, షెడ్యూల్ ప్రాంత చట్టాలను ఆదివాసులకి ఉన్నటువంటి సర్వహక్కులను కాపాడే కమిషనర్ని నియమించాలని ఆదివాసి సంక్షేపరిషత్ భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు సోందె మల్లు దొర డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత మైన భద్రాచలం నియోజకవర్గం లో గిరిజనేతర్లకు కోయ నాయకులు బినామీ గా ఉంటూ ఇక్కడ ఉన్నటువంటి చట్టాలను కొల్లగొట్టే విధంగా చేస్తున్నారని మండి పడ్డారు. ఆదివాసి మహిళలు గిరిజనేతరులను పెళ్లి చేసుకొని వాళ్లకు పుట్టిన బిడ్డలను (నకిలీ ఎస్టీ వాళ్లను) అక్కున చేర్చుకొని నిజమైన కోయ వాళ్లకి ఐ ఏ ఎస్ అధికారులు ప్రయారిటీ ఇవ్వకుండా, వాళు చెప్పే సమస్యలు పట్టించుకోకుండా ఉంటున్నారని విమర్శించారు. ఐఏఎస్ అధికారులకు నిజంగా ఏజెన్సీ ప్రాంతం మీద చిత్తశుద్ధి ఉంటే ఐఏఎస్ అధికారులు నిజమైన ఎస్టీలు ఎవరు అనేది విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి చట్టాలను కాపాడే అధికారులు కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనేతర్లు 1/70 చట్టానికి వ్యతిరేకంగా చేస్తున్న అక్రమ కట్టడాలను, అక్రమ దోపిడీలు, ఏజెన్సీలో మైనింగ్ దోపిడీ ఇసుక దోపిడీ చేస్తున్న వారిపై ఉక్కు పాదం మోపే సమర్థవంతుడైన అధికారిని నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ భద్రాచలం డివిజన్ నాయకులు కూరం బొర్రయ్య, కొర్స రామ చంద్రయ్య, డివిజన్ ప్రధాన కార్య దర్శి కోరం మురళి, కారం గోపాల్, కొమరం విష్ణు నాగేష్, సోందె శ్రీనివాస్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

### మెగా మెడికల్ క్యాంపులో పాల్గొన్న ఎమ్మెల్యే



**భద్రాచలం, అక్టోబర్ 27 (జనంసాక్షి):**
వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక అన్నపూర్ణ ఫంక్షన్ హాలో ఏర్పాటుచేసిన మెగా మెడికల్ క్యాంపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి మెడికల్ క్యాంపుని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు కోరకు బిగ్ టివి సూర్య హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఐటిసి కాంట్రాక్టర్ పాకల దుర్గ ప్రసాద్ సహకారంతో ఉచితంగా మెడికల్ క్యాంపు ను ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేని బిగ్ టీవీ బృందం, సూర్య హాస్పిటల్ డాక్టర్స్, పట్టణ ప్రముఖులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు బోగాల శ్రీనివాస్ రెడ్డి, అరికెల తిరుపతిరావు, నర్రా రాము, భీమవరపు వెంకటరెడ్డి, ఎండి జిందా, అన్నెం రామిరెడ్డి, యూత్ నాయకులు గాడి విజయ్, మాచినేని భాను, రాసమళ్ళ రాము తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరి సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు
- బోనకల్ మండలంలోని పలు గ్రామాల్లో రూ.11.10 కోట్ల బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన
- కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాల కిట్ల పంపిణీ
- చేప పిల్లల పంపిణీలో అవకతవకలు జరిగితే చర్యలు తప్పవు



**బోనకల్ ,అక్టోబర్ 27 (జనంసాక్షి):**
ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి క్షేమం, సంక్షేమం గురించి ఆలోచిస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం బోనకల్ మండలం తూటికుంట్ల గ్రామంలో రూ.3 కోట్ల 95 లక్షలతో తూటికుంట్ల నుంచి గోవిందాపురం ఎల్ గ్రామానికి, బ్రాహ్మణపల్లి గ్రామంలో రూ. 2 కోట్ల 45 లక్షలతో బ్రాహ్మణపల్లి నుంచి రాపల్లి గ్రామానికి, కలకోట గ్రామంలో 1.50 కోట్ల రూపాయలతో కలకోట నుంచి నారాయణపురం, ఆల్లపాడు నుంచి నారాయణపురం, చిరునోముల గ్రామంలో రూ. 3.50 కోట్ల రూపాయలతో చిరునోముల నుంచి దబ్బాకుపల్లి గ్రామాలకు బిటి రోడ్డు నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. అదేవిధంగా కలకోట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బీసీ సంక్షేమ శాఖ-ఎక్సైజ్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం కిట్ల ను డిప్యూటీ సీఎం పంపిణీ చేశారు. ఆ తర్వాత కలకోట పెద్ద చెరువులో చేపల పెంపకం కోసం ప్రభుత్వం 100% రాయితీపై ఇచ్చిన చేప పిల్లలను మత్స్య సహకార సంఘం సొసైటీ సభ్యులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అందజేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. కల్లుగీత కార్మికుల భద్రత, ఆరోగ్యం, క్షేమం అన్నింటిని పరిగణలోకి తీసుకొని కాటమయ్య రక్షణ కవచాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం వృత్తిదారుల సమస్యలను పట్టించుకోలేదని వారికి కావలసిన సౌకర్యాలను కూడా అందించడంలో విఫలం చెందిందన్నారు. భవిష్యత్తులో కల్లుగీత కార్మికుల భద్రత కోసం రక్షణ కవచం కిట్లు మెరుగైనవి వస్తే వాటిని కూడా పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు.

**చేప పిల్లల పంపిణీలో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవు**

రాష్ట్ర ప్రభుత్వం 100% రాయితీతో ఇస్తున్న చేప పిల్లల పంపిణీలో అవకతవకలు జరిగితే సహించేది లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హెచ్చరించారు. గత ప్రభుత్వంలో మాదిరిగా చేప పిల్లల పంపిణి, చేపల పెంపకంపై అవినీతి ఆరోపణలు వస్తే అధికారులపై చర్యలు ఉంటాయన్నారు. మత్స్య సహకార సంఘాలకు నాణ్యత కలిగిన చేప పిల్లలు పంపిన అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో పున్నం చందర్, ఎంపీడీవో రమాదేవి, పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ ,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు, పలువురు జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పలువురు అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మెగా హెల్త్ క్యాంపును ప్రారంభించిన ఎమ్మెల్యే..

**చింతపల్లి అక్టోబర్ 27 (జనంసాక్షి)**
చింతపల్లి మండల కేంద్రంలోని వనస్థలిపురం ప్రసిద్ధ హాస్పిటల్ వారి సారథ్యంలో మెగా హెల్త్ క్యాంపు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్. బాలు నాయక్ హాజరై,మెగా హెల్త్ క్యాంపును ప్రారంభించారు...ఎమ్మెల్యే కు మెగా క్యాంప్ వారు శాలువాతో సత్కరించారు.. ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు వృద్ధులు వికలాంగులు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగపర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి,మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్,మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం,మాజి జడ్పిటిసి హరి నాయక్, పిఏసిఎస్ చైర్మన్ వెంకటయ్య, మాజి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి ,గోవింద్ యాదగిరి,సలీం, ప్రశాంత్, కిషన్ ,క్యాంప్ బృందం, యువజన విభాగ నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు..



# పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

- ఎస్ఐ బి.ప్రవీణ్ కుమార్

**మునగాల,అక్టోబర్ 27(జనంసాక్షి):**
ఆటోడ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని మునగాల ఎస్ఐ బి.ప్రవీణ్ కుమార్ ఆటో డ్రైవర్లను హెచ్చరించారు. జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు ఆదివారం జాతీయ రహదారి 65పై మండల పరిధిలోని బరాఖత్ గూడెంలోని శ్రీనివాస్ నగర్ కాలనీ వద్ద ఆటోల తనిఖీ నిర్వహించారు. పరిమితికి మించి ప్రయాణికులను తరిస్తున్న తొమ్మిది ఆటోలపై చలానా విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ బి.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించు కుని ప్రమాదాలకు గురికావద్దని ఆటో డ్రైవర్లను హెచ్చరించారు. నలుగురు ఎక్కవలసిన ఆటోలో 16 మంది కూలీలు ప్రయాణిస్తుం డడంతో కూలీలకు రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కల్పించారు. గతంలో ఆటోలలో పరిమితికి మించి ప్రయాణిస్తున్న కూలీలకు జరిగిన రోడ్డు ప్రమాదాల గురించి వారికి వివరించారు. వాహనదారులు సరైన పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శివ, ఖాజా పాల్గొన్నారు.

# రోడ్డు సమస్య పరిష్కరించాలని నిరసన






**రామన్నపేట అక్టోబర్ 27 (జనంసాక్షి):**
వెల్లంకి నుండి గుండ్రాంపల్లి రోడ్డు సమస్యను పరిష్కరించాలని వంటా వార్పుతో వినూత్న నిరసన తెలిపారు. ఆదివారం మండలంలోని వెల్లంకి గ్రామంలో తెలుగుదేశం, సిపిఎం, జనసేన, బి.ఎస్.పి పార్టీల నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా టీఎన్ఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి నకిరేకంటి గణేష్ మాట్లాడుతూ వెల్లంకి నుండి గుండ్రాంపల్లె రోడ్డు గుంతలు గుంతలు గా ఏర్పడి వాహనదారులకు, వ్యవసాయ రైతులకు ఇబ్బందులు, ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. 2003 లో చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు నిర్మించారని, రోడ్డు నిర్మించి 21 సంవత్సరాలు అయినందున రోడ్డు ప్రమాదకరంగా మారిందన్నారు. గత పది సంవత్సరాల నుండి వివిధ పార్టీల నాయకులు నిరసన చేపట్టి అధికారుల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. నియోజకవర్గంలో ఇప్పటికి ఐదుగురు ఎమ్మెల్యే లు మారారు కానీ ఈ రోడ్డు మీద ఎలాంటి దృష్టి సారించలేకపోయారు. ఈ రోడ్డు మీద వాహనదారులు ప్రయాణించాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణం చేయవలసి వస్తుందన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం చొరవ తీసుకొని టెండర్లు పిలిచి త్వరగా రోడ్డు నిర్మించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ మండల నాయకులు మీర్జా ఫజల్ బేగ్, డిఎస్పి నాయకులు నకిరేకంటి నరేందర్, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు పోచబోయిన మల్లేష్, కుర్మ మహేందర్, జనసేన పార్టీ నాయకులు తుడి సంజయ్ మాట్లాడుతూ రహదారి సమస్య పరిష్కరించకపోతే త్వరలో కార్యచరణ మొదలు పెడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బర్ల బాబురావు, ఆది జాంబవ యువజన సంఘం మాజీ అధ్యక్షులు ఎర్రోళ్ల నరసింహ ముసునూరు ప్రదీప్, అవనగంటి మల్లేష్, తీన్మార్ మల్లన్న టీం కాకి శ్రీకాంత్, గుర్రం మహేష్, బర్ల మహేష్, కూరేళ్ల శ్రవణ్ కుమార్, కూరెళ్ళ నవీన్, నకిరేకంటి నాగరాజు, నకిరేకంటి నితిన్, కాకి సురేష్ కాట్రేగు రాజు, నకిరేకంటి మధు, కాట్రేగు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ సెల్ మండల అధ్యక్షులుగా చింతలచెరువు పెద్ద వెంకన్న



**దమ్మపేట అక్టోబర్ 27 (జనం సాక్షి):**
దమ్మపేట మండలం మందలపల్లి గ్రామం ప్రకాష్ నగర్ కాలనీకి చెందిన చింతలచెరువు పెద్ద వెంకన్న ఎస్సీ సెల్ మండల అధ్యక్షులుగా నియమితుల య్యారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ పదవిని అప్పగించినందుకు స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఇట్టి పదవిని ప్రజల అవసరాలకు,పార్టీ ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగిస్తూ మరే ఇతర కార్యకలాపాల్లో ప్రస్తావించానని ప్రజా శ్రేయస్సుకి,పార్టీ విధివిధానాలకు కట్టుబడి ఉంటూ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.అదే విధంగా మండల,గ్రామ నాయకులకు కృతజ్ఞతలు తెలిపి అన్ని విధాలుగా అండగా ఉండాలని కోరారు.తమ గ్రామ వాసికి మండల పదవి దక్కటంతో కుటుంబ సభ్యులు,గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# కేసీఆర్ చెత్త పాలన వల్లే మూసీకి ఈ పరిస్థితి

- సుందరీకరణ కాదు మూసి పునర్జీవనం కోసం
- ఉమ్మడి రంగారెడ్డి, నల్లగొండ ,హైదరాబాద్ జిల్లాల
- ప్రజలు రైతులు మూసీ నది మీద ఆధారపడి ఉన్నారు
- అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం
- మంచి పనులకు చిల్లర మాటలు చేష్టలు చేయకండి
- ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

## కమీషన్‌లు తిన్న అలవాటుకు బిఆర్ఎస్ నేతలకు నిద్ర పడత లేదు





**భువనగిరి కలెక్టరేట్ ,అక్టోబర్ 27 (జనంసాక్షి):**
కమిషన్‌లు తినే అలవాటు పడ్డ కేటీఆర్ కుటుంబంకు నిద్ర పట్టడం లేదని, మాకు అలవాటు లేదని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు.మూసి ప్రక్షాళన కై పరివాహక ప్రాంత ప్రజలు, రైతాంగాన్ని చైతన్యపరిచే, కార్యక్రమంలో భాగంగా, ఆదివారం తుంగతుర్తి నియోజకవర్గం అడ్డగూడూరు మండలం మానాయకుంట లో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో తుంగతుర్తి నకరికల్ ఎమ్మెల్యేలు మందుల శామ్యూల్, వేముల వీరేశం పాల్గొన్నారు.ఎంపీ చామల మాట్లాడుతూ ,మురికి కూపం లో బ్రతుకులు వెళ్లదీస్తున్న, మూసి పరివాహక ప్రాంత ప్రజలు రైతాంగానికి ,మంచి భవిష్యత్తు జీవితాన్ని ఇవ్వడానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా నిర్ణయం తీసుకొని చేస్తున్న, కృషికి సలహాలు సూచనలతో దారి చూపించాల్సిన, ప్రతిపక్షాలు విమర్శలు చేయడం ,సరి అయింది కాదని హితవుపలికారు.పేద ప్రజల సంక్షేమం గురించి పట్టించుకోకుండా ప్రభుత్వాన్ని బదనాం చేయడానికి, ప్రతిపక్షాలు లక్ష్యంగా పెట్టుకున్నాయని విమర్శించారు. ఆధునిక నగరం గా హైదరాబాదును, ప్రపంచవ్యాప్తంగా గుర్తించే విధంగా తీర్చిదిద్దేందుకు, కృషి చేస్తుంటే దరిద్రపు ఆలోచనలతో, విషప్రచారం చేస్తున్నాయని అన్నారు.అవసరమైతే ప్రత్యేక అసెంబ్లీ సమావేశం లో చర్చించి నిర్ణయం తీసుకుంటాం అన్నారు.మంచి పనులకు చిల్లర మాటలు చేష్టలు చేయవద్దని సూచించారు. బెంగళూరు, చెన్నై నగరాల పరిస్థితి ,హైదరాబాదుకు రావద్దని సీఎం ముందు చూపుతో చేస్తున్న కృషిని, ప్రశంసించాల్సిన ప్రతిపక్షాలు విమర్శించడం తగదు అని ,సోషల్ మీడియా లో చిల్లర ప్రచారం చేస్తే ప్రజలు నమ్మరు అన్నారు. ఉమ్మడి రంగారెడ్డి ,నల్లగొండ, హైదరాబాద్ జిల్లాల రైతులు, ప్రజలు మూసి నది మీద, జీవితాలు ఆధారపడి ఉంటాయి అన్నారు.భయంకరమైన కాలుష్యం , విషపు నీటి తో పండించే పంటలు, కూరగాయలు మార్కెట్లో డిమాండ్ గా అమ్ముకునే పరిస్థితి లేదు అన్నారు.అందుకే సమస్యలు పరిష్కరించే దిశగా ముందుకు వెళుతున్నట్టు తెలిపారు.10 సంవత్సరాలలో బిఆర్ఎస్ పార్టీ పాలనలో చేయ లేనిది, మేము చేస్తున్నందు కు జీర్ణించుకోలేక పోతున్నారని, ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచంతో పోటీ పడే నగరంగా హైదరాబాద్ ను తీర్చిదిద్దుతాం, సుందరీకరణ కాదు మూసీ పునరుజ్జీవనం కోసం అని వెల్లడించారు. మూసీ మురికి నుంచి ప్రజలను కాపాడాలి ,అనేది మా ప్రభుత్వ చేస్తున్న ప్రయత్నంలో ముందుకు సాగుతుందని ధీమా వ్యక్తం చేశారు.మూసి ప్రక్షాళన తో గోదావరి జలాలు మళ్లించి ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తా అన్నారు . మురికి, కంపెనీ కాలుష్యం వ్యర్థాలతో మూసి కలుషితం అవుతుంది ,దీని వల్ల తరతరాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఫామ్ హౌస్‌లో పండుకొని కాళేశ్వరం కట్టిన కేసీఆం హైదరాబాద్ నగరాన్ని ఇస్తాంబల్,న్యూయార్క్ లండన్ చేస్తా అన్నావ్ ఇంట్ల పండుకుంటే అయితదా అని ఎద్దేవా చేశారు. కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్ మాట్లాడుతూ ప్రధాని మోడీ సబర్మతి నదిని ప్రక్షాళన చేస్తే మంచిది.. రేవంత్ రెడ్డి మూసిని ప్రక్షాళన చేస్తే అడ్డుపడడం ఇదెక్కడి ద్వంద నీతి అని ప్రశ్నించారు.తెలంగాణ ప్రజల సంక్షేమం మీకు పట్టవా రైతులను కాపాడడం కోసం దీపావళి తర్వాత నకిరేకల్ లో, ఇబ్రహీంపట్నం లో లక్ష మందితో సభలు నిర్వహిస్తామన్నారు.సోషల్ మీడియా లో వచ్చే తప్పుడు ప్రచారం నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఇటువంటి దుర్భరమైన పరిస్థితిలో ఉన్న మూసీ నదిని ప్రక్షాళన చేసి నాటి పరిస్థితి తెచ్చుకుందాం భావితరాలకు రక్షణగా ఉందాం ప్రాంతాన్ని కాపాడుకుందాం అంటూ మీ రైతులందరికీ విన్నపం చేస్తున్న మూసి ప్రక్షాళన చేయాలంటే మీ మద్దతు అవసరం ఉంది పరివాహక రైతులందరూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి మూసి నది ప్రక్షాళనకు మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమం లో కాసోజు శంకరమ్మ, సీనియర్ నాయకులు జ్ఞాన సుందర్, మండల పార్టీ అధ్యక్షులు పోలేబోయిన లింగయ్య, శాలిగౌరారం అధ్యక్షులు సమరం రెడ్డి, మోత్కూర్ మండలం పార్టీ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ,అడ్వొకేట్ యుగంధర్, ముఖ్య నాయకులు. మహిళా కాంగ్రెస్ నాయకురాలు పద్మ, రైతులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలి..

**మణుగూరు, అక్టోబర్ 27 జనంసాక్షి):**
వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు కు టి యు డబ్ల్యూ జే (టిజే ఎఫ్) అధ్యక్షుడు మాచర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం వినతి పత్రం అందజేశారు. మణుగూరు మండలంలో ఎంతో కాలం నుంచి పాత్రికేయ వృత్తిలో కొనసాగుతున్నారు. వారికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. మండల కేంద్రంలో పనిచేస్తున్న అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టులు సొంత ఇండ్లు లేక కిరాయిలు చెల్లించలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో సతమవుతున్నారనీ వారు ఆవేదన వ్యక్తం చేశారు.కాగా జర్నలిస్టుల సమస్యలు మంత్రి దృష్టికి తీసుకెళ్లి కలెక్టర్ తో మాట్లాడి ఇళ్ల స్థలాలు ఇప్పించే ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే పాయం హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో టి యు డబ్ల్యూ జె (టి జె ఎఫ్) అధ్యక్షుడు మాచర్ల శ్రీనివాస్ తో పాటు మణుగూరు మండల జర్నలిస్టులు ఉన్నారు.



# అమెరికా ఎన్నికలు.. భారతీయ ఐటీ షేర్లపై ప్రభావం




**న్యూఢిల్లీ, అక్టోబర్ 27 (జనంసాక్షి) :** ప్రస్తుతం అమెరికాలో అధ్యక్ష ఎన్నికల సమరం కొనసాగుతోంది. ఈ క్రమంలో చాలా మంది వ్యాపారవేత్తలు తిరిగి డొనాల్డ్ ట్రంపును అధికారంలోకి తీసుకొచ్చేందుకు సీక్రెట్ గా పనిచేస్తున్నారనే వార్తలు వస్తున్నాయి. అయితే మరోపక్క స్పేస్ ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ మాత్రం బాహాటంగానే ట్రంపు గెలుపుకోసం భారీగా నిధులు విరాళంగా ఇవ్వటంతో పాటు క్యాంపెయిన్ సైతం కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ఎన్నికల ప్రభావం భారతీయ ఐటీ కంపెనీలపై ఎలా ఉంటుందనే చర్చ కొనసాగుతోంది. అమెరికాలో ఏదైనా సంఘటన జరిగిన సందర్భంలో భారతీయ ఇన్వెస్టర్లు సాధారణంగా ఐటీ రంగం భవిష్యత్తు ఎలా మారుతుందనే అంచనా వేస్తుంటారు. ఈ రెండు దేశీల ఐటీ రంగం మధ్య బలమైన సంబంధం ఉండటమే దీనికి కారణం. ప్రస్తుతం అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తున్న వేళ పెట్టుబడిదారులు ఐటీ రంగంలో రాబోయే ప్రభావాన్ని అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో కమలా హారిస్ విజయం సాధించిన సందర్భంలో ఈ రంగానికి, భారతదేశానికి వచ్చే పరిణామాలను, అలాగే డొనాల్డ్ ట్రంప్ తిరిగి ఎన్నికైతే పరిణామాలను కూడా మార్కెట్ విశ్లేషకులు పరిశీలిస్తున్నారు. ప్రధానంగా ఆటోమొబైల్స్, ఎనర్జీ, డిఫెన్స్, కమోడిటీస్ అండ్ మెటల్స్, ఫార్మాస్యూటికల్స్ వంటి రంగాలు సైతం ప్రభావితం కావచ్చని తెలుస్తోంది.

ప్రస్తుతం భారతీయ ఐటీ పరిశ్రమలోని ప్రధాన ఆటగాళ్లు ఎక్కువగా అమెరికా క్లయింట్లపై మెజారిటీ వ్యాపారం కోసం ఆధారపడి ఉన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో టాప్ టెక్ దిగ్గజాలైన టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా వంటి ప్రధాన భారతీయ ఐటి కంపెనీలు తమ ఆదాయంలో సగానికి పైగా యుఎస్ నుండి సంపాదిస్తున్నాయి. యూఎస్ ఆర్థిక వ్యవస్థలో మార్పులు ఈ సంస్థల ఆదాయాలు, వృద్ధి అవకాశాలపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయి. 2025 నాటకి భారతీయ ఐటీ కంపెనీల వ్యాపారం దాదాపు 20 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని ఇండియా బ్రాండ్ ఈక్విటీ ఫౌండేషన్ వెల్లడించింది. కరెన్సీ హెచ్చుతగ్గులతో కూడిన యూఎస్‌లో వ్యాపారం నిర్వహించే విధానం కారణంగా ఐటీ రంగం ప్రత్యేకంగా ప్రభావితమవుతుందని కేజ్రీవాల్ రీసెర్చ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ సర్వీసెస్ స్థాపకుడు అరుణ్ కేజ్రీవాల్ వెల్లడించారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ వలస వ్యతిరేక విధానాల కారణంగా ఎన్నికైనట్లయితే ప్రారంభ ప్రభావాలు మరింత తీవ్రంగా కనిపిస్తాయని ఫిలిప్‌క్యాపిటల్ నివేదించింది. భారతీయ ఐటీ సంస్థలు ఆన్–సైట్ మార్కెట్‌లలో ఎక్కువ మంది స్థానిక సిబ్బందిని నియమించడం, సబ్‌కాంట్రాక్టర్లను ఉపయోగించడం, అదనపు సమీపంలోని డెలివరీ కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా ఈ ప్రమాదాన్ని తగ్గించడానికి ప్రయత్నించాయి. యూఎస్ ఎన్నికలు అక్కడి కంపెనీల ఐటీ వ్యయ విధానాలపై ఎటువంటి ప్రభావం చూపలేదని క్వెస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్ కు చెందిన సౌరభ్ పట్వా హెడ్ వెల్లడించారు. రెండవ త్రైమాసికంలో భారతీయ ఐటీ రంగంలోని కంపెనీల నుంచి ఇప్పటి వరకు వచ్చిన ఫలితాలు చాలా వరకు అంచనాలను అందుకుంటున్నాయి.




## హిందూస్థాన్ యూనీ లివర్‌కు భారీ నష్టం..!




**ముంబై, అక్టోబర్ 27 (జనంసాక్షి) :** గతవారం దేశీయ స్టాక్ మార్కెట్లలో ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈలో టాప్– 10లో తొమ్మిది సంస్థలు రూ.2,09,952.26 కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ కోల్పోయాయి. ఈక్విటీ మార్కెట్లు బేర్’ చూపులు చూడటంతో హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్), రిలయన్స్ ఇండస్ట్రీస్ భారీగా నష్టపోయాయి. గతవారం బీఎస్ఈ–30 ఇండెక్స్ సెన్సెక్స్ 1,822.46 (2.24 శాతం) పాయింట్లు నష్టంతో ముగిసింది. టాప్–10 సంస్థల్లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు మాత్రమే లబ్ధి పొందింది. హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.44,195.81 కోట్లు కోల్పోయి రూ.5,93,870.94 కోట్లకు చేరుకున్నది. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎం–క్యాప్ రూ.41,994.54 కోట్ల నష్టంతో రూ.17,96,726.60 కోట్ల వద్ద స్థిర పడింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) ఎం–క్యాప్ రూ.35,117.72 కోట్ల పతనంతో రూ.6,96,655.84 కోట్లకు చేరింది. భారతీ ఎయిర్ టెల్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.24,108.72 కోట్ల నష్టంతో 9,47,598.89 కోట్ల వద్ద ముగిసింది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) ఎం–క్యాప్ రూ.23,137.67 కోట్లు కోల్పోయి రూ.14,68,183.73 కోట్ల వద్ద నిలిచింది. భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) ఎం–క్యాప్ రూ.19,797.24 కోట్ల నష్టంతో రూ.5,71,621.67 కోట్ల వద్ద స్థిర పడింది. ఇన్ఫోసిస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.10,629.49 కోట్లు కోల్పోయి రూ.7,69,496.61 కోట్ల వద్ద నిలిచింది. ఐటీసీ ఎం–క్యాప్ రూ.5,690.96 కోట్ల నష్టంతో రూ.6,02,991.33 కోట్లకు చేరుకున్నది. ఐసీఐసీఐ బ్యాంకు ఎం–క్యాప్ రూ.5,280.11 కోట్ల నష్టంతో రూ.8,84,911.27 కోట్ల వద్ద ముగిసింది. హెచ్డీఎఫ్సీ బ్యాంకు మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.46,891. కోట్లు పెరిగి రూ.13,29,739.43 కోట్ల వద్ద స్థిర పడింది. గతవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈ–30 ఇండెక్స్ లో విలువైన టాప్–10 సంస్థల్లో రిలయన్స్ మొదటి స్థానంలో నిలిచింది. తర్వాత టీసీఎస్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, భారతీ ఎయిర్ టెల్, ఐసీఐసీఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐటీసీ, హిందూస్థాన్ యూనీ లివర్, ఎల్ఐసీ నిలిచాయి.

| నెక్ గుడ్ల ధరలు | ఫామ్‌గేట్ | డజన్ |
|---|---|---|
| హైదరాబాద్ | ₹512 | ₹61 |
| వరంగల్ | ₹512 | ₹61 |

**బంగారం ధరలు (10 గ్రాములు)**

హైదరాబాద్: ₹75,110 (24 క్యారెట్లు) ₹68,850 (22 క్యారెట్లు)

చెన్నై: ₹68,850 (22 క్యారెట్లు) ₹75,110 (24 క్యారెట్లు)

**వెండి ధరలు (కేజీ)**

హైదరాబాద్: ₹97,500

## రతన్ టాటా వీలునామాలో ఎవరికేం రాశారో తెలుసా?




**ముంబై, అక్టోబర్ 27 (జనంసాక్షి) :** రతన్ టాటా మరణం తర్వాత తాజాగా ఆయన ఆస్థికి సంబంధించి రాసిన వీలునామా వెలుగులోకి వచ్చింది. 86 ఏళ్ల వయస్సులో అనారోగ్యంతో ముంబై బ్రీచ్ క్యాండీ ఆసుపత్రిలో రతన్ టాటా మరణించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం టాటాకు చెందిన రూ.10 వేల కోట్ల ఆస్థి వారి సోదరుడికి, ఫౌండేషన్‌కి ఇవ్వబడింది. ఈ వీలునామాలో జిమ్మీ టాటా,షిరీన్, డీన్నా జెజీబోయ్, పర్సనల్ సిబ్బందితో పాటు పెంపుడు కుక్క ఉన్నారు. టాటాకు చాలాకాలంగా వంటవాడిగా పనిచేస్తున్న రాజన్ షా, బట్లర్ సుబ్బయ్యకు ఈ పెంపు కుక్క బాధ్యతలను అప్పగించినట్టు తెలుస్తోంది. అలాగే మిగిలిన ఆస్తిలో ఎక్కువ భాగాన్ని రతన్ టాటా తన ఫౌండేషన్‌కు కేటాయించారు. రతన్ టాటాకు కుక్కలంటే ఎంత ఇష్టమో మనందరికీ తెలిసిందే. టాటా మేనేజర్ శంతను నాయుడిని రతన్ టాటాను కలిపిన అంశంసైతం కుక్కల సంరక్షణ అని మనందరికీ తెలిసిందే. దాదాపు 6 ఏళ్ల కిందట రతన్ టాటా జర్మన్ షెపర్డ్ కుక్క టిటోను దత్తత తీసుకున్న సంగతి తెలిసిందే. ఆ సమయంలో టాటాకు ఇష్టమైన ఒక కుక్క మరణించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం వీలునామాలో ఈ కుక్క సంరక్షణకు టాటా కేటాయించారని వెల్లడైంది. ఇకపై టిటో కుక్క సంరక్షణ బాధ్యతలను చిరకాల కుక్ రాజన్ షా చూసుకోనున్నారు. రతన్ టాటా వీలునామాలో దాదాపు 30ఏళ్లు తన బట్లర్‌గా పనిచేసిన సుబ్బయ్యకు కూడా వాటాను కల్పించారు. రతన్ టాటా విదేశాలకు వెళ్లినప్పుడు బట్లర్ సుబ్బయ్య కోసం అత్యాధునిక దుస్తులు షాపింగ్ చేసేవారు. ఇదే క్రమంలో రతన్ టాటా మరణం వరకు ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ శంతను నాయుడుకి కూడా వీలునామాలో చోటు కల్పించబడింది. ఈ క్రమంలో శంతను నాయుడు విదేశాల్లో చదువు కోసం తీసుకున్న రుణఆన్ని మాఫీ చేశారు. రతన్ టాటా సంపదలో ఎక్కువ భాగం టాటా సన్స్, టాటా గ్రూప్ వివిధ కంపెనీలలో ఆయన వాటా ఇప్పుడు టాటా ఎండోమెంట్ ఫౌండేషన్ కి బదిలీ చేయబడతాయి. అలాగే రతన్ టాటా బతికున్న సమయంలో అనేక స్టార్టప్ కంపెనీల్లో వ్యక్తిగతంగా పెట్టిన ఇన్వెస్ట్మెంట్ కూడా లిక్విడేట్ చేసి ఫౌండేషన్ ఖాతాలో జమ చేయనున్నట్లు తెలుస్తోంది. టాటాకు చెందిన ఖరీదైన కార్లను విక్రయించటం లేదా పూణేలోని మ్యూజియం కోసం టాటా గ్రూప్ కొనుగోలు చేయవచ్చని వినికిడి. టాటా చివరి రోజుల్లో ముంబై కొలాబాలోని హలేకై ఇంటిలో నివశించారు. ఇది టాటా సన్స్‌కు చెందిన ఎవార్ట్ ఇన్వెస్ట్‌మెంట్స్ యాజమాన్యంలో ఉంది. దీనికి తోడు అలీబాగ్‌లో 2వేల చదరపు అడుగుల బీచ్ బంగ్లా కూడా రతన్ టాటా కలిగి ఉన్నారు. ఇప్పటి వరకు రతన్ టాటా నివాసాలపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని తెలుస్తోంది. చివరిగా రతన్ టాటా అంతిమ కోరికలను నెరవేర్చే బాధ్యతలను షిరీన్, డీన్నా జెజీబోయ్‌లతో పాటు న్యాయవాది డారియస్ ఖంబటా, దీర్ఘకాల సహచరుడు మెహ్లీ మిస్త్రీపై రతన్ టాటా ఉంచారు.




## తైవాన్‌కు అమెరికా ఆయుధాలు!

- తీవ్రంగా ఖండించిన చైనా



**బీజింగ్, అక్టోబర్ 27 (జనంసాక్షి) :** తైవాన్‌కు 200 కోట్ల డాలర్ల విలువైన ఆయుధాల విక్రయానికి అమెరికా అంగీకరించింది. ఈ ఒప్పందాన్ని చైనా తీవ్రంగా ఖండించింది. వీటిని తక్షణం నిలిపివేయాలని కోరింది. ఈ మేరకు చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. తైవాన్‌కు అమెరికా ఆయుధాలు విక్రయించడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ఆ ప్రకటనలో పేర్కొంది. ‘తైవాన్‌కు అమెరికా ఆయుధాలు విక్రయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేసుకోవాలి. తైవాన్ జలసంధిలో శాంతి, స్థిరత్వాన్ని దెబ్బతీసే ప్రమాదకరమైన చర్యలను వెంటనే ఆపాలి. చైనా తన జాతీయ సార్వభౌమాధికారం, భద్రత, ప్రాదేశిక సమగ్రతను కాపాడుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటుంది’ అని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ తన ప్రకటనలో పేర్కొన్నది.

మరోవైపు ఆయుధాల విక్రయంపై తైవాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ సైతం స్పందించింది. చైనా బెదిరింపుల నేపథ్యంలో మాతృభూమిని రక్షించుకునే బాధ్యత తమకు ఉందని వెల్లడించింది. కాగా తైవాన్ తమ దేశంలో భాగమని బీజింగ్ ఎప్పటి నుంచో వాదిస్తోంది. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. ఇటీవల తమ దేశం చుట్టూ 153 చైనా సైనిక విమానాలు చక్కర్లు కొట్టినట్లు తైవాన్ రక్షణశాఖ వెల్లడించింది. అంతేగాక యుద్ధానికి సిద్ధం కావాలని చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ తన దళాలకు పిలుపునిచ్చినట్లు ఆ దేశానికి చెందిన మీడియా సంస్థలు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో తైవాన్‌కు 200 కోట్ల డాలర్ల విలువైన ఆయుధాల విక్రయానికి అమెరికా అంగీకారం తెలిపింది. ఈ ఒప్పందం చైనాకు మింగుడు పడటంలేదు.

## నవంబర్ 26న పార్లమెంట్ ప్రత్యేక సమావేశం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 27 (జనంసాక్షి) :** భారత రాజ్యాంగానికి ఆమోదం లభించి 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా నవంబర్ 26న పార్లమెంటు ఉభయ సభలు ప్రత్యేకంగా సమావేశం కానున్నాయి. 1949 నవంబర్ 26న రాజ్యాంగాన్ని ఆమోదించిన పార్లమెంటు సెంట్రల్ హాల్లోనే ఉభయసభల సభ్యులు సమావేశమవుతారు. వివిధ ఆర్టికల్స్, చట్టాల్లో జరిగిన మార్పులు, చేర్పుల గురించిన విషయాలు ఈ సమావేశంలో ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉంది. వచ్చే నవంబర్ 26 నాటికి మన రాజ్యాంగం ఆమోదం పొంది సరిగ్గా 75 ఏళ్లు పూర్తవుతుంది. ఈ నేపథ్యంలో ఆ రోజున పార్లమెంట్ ఉభయసభలను ప్రత్యేకంగా సమావేశపర్చాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

## ఇరాన్ శక్తిని ఇజ్రాయెల్‌కు చూపాలి

- సుప్రీం లీడర్ ఖమేనీ



**టెహ్రాన్, అక్టోబర్ 27 (జనంసాక్షి) :** ఇజ్రాయెల్ వైమానిక దాడులపై ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ స్పందించారు. ఇరాన్ శక్తిని ఇజ్రాయెల్‌కు చూపాలని పిలుపునిచ్చారు. జియోనిస్ట్ పాలకుల (ఇజ్రాయెల్) దుర్మార్గాన్ని తక్కువగా అంచనా వేయకూడదు లేదా అతిశయోక్తి చేయకూడదని అన్నారు. ఇరాన్ సైనిక స్థావరాలపై ఇజ్రాయెల్ వైమానిక దాడుల గురించి అయతుల్లా అలీ ఖమేనీ ఆదివారం స్పందించారు. ‘రెండు రాత్రుల క్రితం జరిగిన ఇజ్రాయెల్ దుష్టపాలన చర్యలను అతిశయోక్తి చేయకూడదు. లేదా తక్కువగా అంచనా వేయకూడదు. ఇజ్రాయెల్ పాలకుల తప్పుడు లెక్కలను భంగం చేయాలి. ఇరాన్ శక్తి, దేశ యువత బలం, సంకల్పం, చొరవను వారికి అర్థం చేయడం చాలా అవసరం’ అని అన్నారు. ఇజ్రాయెల్ దురాక్రమణపై ప్రతిస్పందించే హక్కు ఇరాన్‌కు ఉందని ఖమేనీ తెలిపారు. ‘ఇరాన్ ప్రజల శక్తి, సంకల్పాన్ని ఇజ్రాయెల్ పాలకులకు ఎలా తెలియజేయాలో, దేశ ప్రయోజనాలకు ఉపయోగపడే చర్యలను ఎలా తీసుకోవాలో అధికారులు నిర్ణయించాలి’ అని అన్నారు. మరోవైపు ఇజ్రాయెల్ దాడుల్లో ముగ్గురు సైనికులు మరణించినట్లు ఇరాన్ తెలిపింది. అలాగే నష్టం చాలా తక్కువేనని పేర్కొంది. తమను తాము రక్షించుకుంటామని ఇరాన్ స్పష్టం చేసింది. అయితే ఇరాన్ ప్రతీకార దాడులకు పాల్పడితే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఇజ్రాయెల్ హెచ్చరించింది.

## చైనీస్ జామర్లు విక్రయిస్తున్న షాప్ ఓనర్ అరెస్టు



న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలోని మార్కెట్‌లో చైనీస్ మొబైల్ ఫోన్ జామర్లను పోలీసులు గుర్తించారు. భద్రతకు ముప్పు కలిగించే వీటిని అక్రమంగా అమ్మేందుకు ఉంచిన ఆ షాపు యజమానిని అరెస్ట్ చేశారు. పాలికా బజార్‌లోని షాపు యజమాని రవి మాథుర్‌కు ఈ పరికరాలను విక్రయించడానికి లైసెన్స్, తగిన పత్రాలు లేవని పోలీసులు తెలిపారు. అతడ్ని ప్రశ్నించగా ఢిల్లీలోని లజపత్ రాయ్ మార్కెట్ నుంచి రూ. 25,000 చొప్పున రెండు చైనా తయారీ మొబైల్ ఫోన్ జామర్‌లను కొనుగోలు చేసినట్లు చెప్పారు. వాటిని అధిక ధరకు విక్రయించేందుకు షాపులో ఉంచాడని పోలీసులు వివరించారు. దీని గురించి టెలికమ్యూనికేషన్ విభాగానికి సమాచారం అందించినట్లు తెలిపారు. ఢిల్లీలోని ఇతర మార్కెట్లలో కూడా సోదాలు నిర్వహిస్తామని వెల్లడించారు.మొబైల్ ఫోన్ జామర్లు 50 మీటర్ల వరకు మొబైల్ సిగ్నల్స్‌కు అంతరాయం కలిగిస్తాయి. ఇన్‌కమింగ్, అవుట్‌గోయింగ్ కాల్స్, ఎస్ఎంఎస్‌లు, సమీపంలోని అన్ని సెల్యూలర్ యాక్టివిటీస్‌ను నిరోధిస్తాయి. అలాగే ఆ ప్రాంతంలోని అన్ని మొబైల్స్ నెట్‌వర్క్‌ను, యాక్టివ్ కాల్స్‌ను బలవంతంగా డిస్‌కనెక్ట్ చేస్తాయి. దీంతో మొబైల్ ఫోన్లలో ‘నో నెట్‌వర్క్’ గుర్తు కనిపిస్తుంది. మరోవైపు ఈ జామర్ల వల్ల నేరాలు జరిగిన ప్రాంతాల్లో ఎలాంటి కమ్యూనికేషన్ జరిగిందో అన్నది పోలీసులు ట్రాక్ చేయలేరు. ఈ నేపథ్యంలో భద్రతకు ముప్పు కలిగించే వీటిని అనధికార వ్యక్తులు వినియోగించడం, విక్రయించడాన్ని నిషేధించారు. కేంద్ర ప్రభుత్వం నిబంధనల ప్రకారం నిర్దిష్ట లైసెన్స్, పత్రాలు కలిగిన అధీకృత ప్రభుత్వ, రక్షణ శాఖ అధికారులు మాత్రమే మొబైల్ జామర్లు వినియోగించేందుకు అనుమతి ఉంటుంది.

## పంజాబ్ సీఎం రాజీనామా చేస్తే రెండు రోజుల్లో రైతుల సమస్యలు పరిష్కారం

- కేంద్ర మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టూ



**చండీగఢ్, అక్టోబర్ 27 (జనంసాక్షి) :** పంజాబ్‌లో రైతుల నిరసనలకు రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రభుత్వమే కారణమని కేంద్ర మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టూ ఆరోపించారు. సీఎం భగవంత్ మాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆయన రాజీనామా చేస్తే రైతుల సమస్యలు రెండు రోజుల్లో పరిష్కారమవుతాయని అన్నారు. బీజేపీ నాయకుడైన కేంద్ర మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టూ శనివారం ఏఎన్ఐతో మాట్లాడారు. ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్, ఆ పార్టీ నేత రాఘవ్ చద్దా పంజాబ్ ప్రజలకు శత్రువులని విమర్శించారు. పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా రైతుల సమస్యను సృష్టించిందని ఆరోపించారు. ఈ సమస్య రైతుల వైపు నుంచి లేదా కేంద్ర ప్రభుత్వం నుంచి కాదని అన్నారు.

కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)కు పంటలను సేకరించేందుకు కేంద్ర ప్రభుత్వం రెండు నెలల కిందటే రూ.44,000 కోట్లు విడుదల చేసిందని కేంద్ర మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టూ తెలిపారు. అయితే పంజాబ్‌కు శత్రువులైన అరవింద్ కేజ్రీవాల్, రాఘవ్ చద్దా వంటి వ్యక్తులు అక్కడ పట్టు కలిగి ఉన్నారని విమర్శించారు. పంటలను సేకరించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేయడం లేదని మండిపడ్డారు. ‘గవర్నర్‌ను కలుస్తాం. ముఖ్యమంత్రి (భగవంత్ మాన్) రాజీనామా చేస్తే, ఈ సమస్య రెండు రోజుల్లో పరిష్కారమవుతుంది’ అని అన్నారు.

మరోవైపు సకాలంలో వరి సేకరణతో సహా పలు డిమాండ్ల కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా తమ నిరసనలు కొనసాగుతాయని పంజాబ్ రైతులు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని సంగ్రూర్, భటిండా, మోగా, బటాలా, ఫగ్వారాలో రోడ్ల దిగ్బంధం నిర్వహిస్తామని చెప్పారు. పంట వ్యర్థాలు తగులబెట్టిన రైతులపై పోలీసుల చర్యలకు వ్యతిరేకంగా ఆందోళనలు చేస్తామన్నారు. రోడ్ల దిగ్బంధం వల్ల ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు పంజాబ్, కేంద్ర ప్రభుత్వాలు పరిష్కారాన్ని కనుగొని సమస్యను సకాలంలో పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## ముంబై రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట

**ముంబై, అక్టోబర్ 27 (జనంసాక్షి) :** దీపావళి పండుగ నేపథ్యంలో జనం సొంతూళ్లకు వెళ్లేందుకు రైల్వేస్టేషన్‌లకు పోటెత్తారు. మహారాష్ట్ర రాజధాని ముంబైలోని రైల్వేస్టేషన్‌లు కిక్కిరిసిపోయాయి. దాంతో ముంబైలోని బాంద్రా టెర్మినస్‌లో ఇవాళ ఉదయం భారీ తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో తొమ్మిది మంది తీవ్రంగా గాయపడ్డారు. వందలాది మంది ప్రయాణికులు బాంద్రా టెర్మినస్‌లోని ప్లాట్ ఫామ్ నంబర్ 1 పై వేచిచూస్తుండగా.. బాంద్రా నుంచి ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌కు వెళ్లాల్సిన నంబర్ 22921 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ప్లాట్ ఫామ్ మీదికి వచ్చింది. దాంతో జనం ఒక్కసారిగా రైలు ఎక్కేందుకు పరుగులు తీశారు. దాంతో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ తెల్లవారుజామున 5.56 గంటలకు ఈ విషాద ఘటన సంభవించింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ తొమ్మిది మంది ప్రయాణికులను రైల్వే భద్రత సిబ్బంది, జనరల్ పోలీసులు హుటాహుటిన సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. గాయపడ్డ వారిలో ఒకరిద్దరి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. ప్లాట్ ఫామ్ నంబర్ 1పై ప్రయాణికులు పోటెత్తడం, గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ అక్కడికి చేరుకోగానే తోపులాట చోటు చేసుకోవడానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

## ట్రంప్ గెలుస్తాడేమో..! : మిషెల్ ఒబామా

**వాషింగ్టన్, అక్టోబర్ 27 (జనంసాక్షి) :** అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తున్నాయి. మరో 10 రోజుల్లో అక్కడ అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. దాంతో అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారాల్లో పాల్గొంటున్నారు. మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా డెమోక్రాట్ అభ్యర్థి కమలా హారిస్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన సతీమణి మిషెల్ ఒబామా కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వస్తారేమోనని తనకు భయంగా ఉందని అన్నారు. ‘కమలా హారిస్ ఎన్నికల్లో విజయం సాధిస్తే దేశానికి ఓ అసాధారణ అధ్యక్షురాలు అవుతారు. కానీ హారిస్ కంటే ట్రంప్‌నకే అధికంగా విజయావకాశాలు ఉన్నట్లు తాజా సర్వేలు వెల్లడించాయి. ఇప్పటికే ట్రంప్ పాలనలో నెలకొన్న అస్థిరతను, ఆయన మానసిక పరిస్థితి, దుందుడుకు ఆలోచ నలను మనం చూశాం. అయినా ఆయనకు ప్రజలు మద్దతివ్వడం నాలో ఆగ్రహాన్ని కలిగిస్తోం ది. అదే నిజమవుతుందేమో అని భయ మవుతోంది’ అని మిషెల్ అన్నారు. అబార్షన్ హక్కుపై చట్టం చేయాలని అమెరికా కాంగ్రెస్‌ను హారిస్ కోరడాన్ని తాను సమర్థిస్తు న్నానని మిషెల్ తెలిపారు. మహిళల ఆరోగ్య సంరక్షణకు ఆమె కృషి చేస్తున్నారన్నారు. అందుకు వ్యతిరేకంగా ఉన్న ట్రంప్ లాంటి వారికి అధికారం కట్టబెట్టి తనలాంటి ఎందరో స్త్రీల జీవితాలను కష్టాల్లోకి నెట్టొద్దని ఆమె కోరారు. మరోవైపు రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ ప్రచారంలో భాగంగా తన ప్రత్యర్థి కమలా హారిస్‌పై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. అమెరికాలో ఓపెన్ బోర్డర్ పాలసీని ముందుకు తీసుకురావడానికి హారిస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
28.10.2024

## సంక్షిప్తంగా..

'జనంసాక్షి'కి స్పందన

### పల్లె ప్రకృతి వనంలో పిచ్చిమొక్కల తొలగింపు

**గంభీరావుపేట అక్టోబర్ 27 (జనంసాక్షి):** గంభీరావుపేట మండలంలోని ముస్తఫా గ్రామానికి చెందిన పల్లె ప్రకృతి వనాలు ప్రజలకు ఆరోగ్యం మెరుగు పరులతోపాటు మంచి వాతావరణం అందిస్తుందని గురించి జనంసాక్షి రాసిన వార్త స్పందించి అధికారులు పల్లె ప్రకృతి వనాల్లో ముళ్లపొదలు గడ్డి పిచ్చి మొక్కలు తీసివేయడానికి పనులు మొదలుపెట్టారు పలు గ్రామాల్లో ఉన్న పల్లె ప్రకృతి వనాల్లో కూడా శుభ్రంగా ఉంచాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు

### నేడు మంత్రి శ్రీధర్‌బాబు మంథని పర్యటన



**మంథని,( జనంసాక్షి) :** మంత్రి శ్రీధర్ బాబు సోమవారం పెద్దపల్లి జిల్లాలోని మంథని, రామగుండం నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. ఇందులో భాగంగా సోమవారం ఉదయం 8 గంటలకు సెంటినరీ కాలనీలోని ఆర్జి త్రీ ఆఫీస్ వద్ద ఎకో పార్క్ కు శంకుస్థాపన చేయనున్నారు. మంథని మార్కెట్ యార్డ్, పిఎసిఎస్, ఐకెపి ఆధ్వర్యంలో ఎగ్లాస్ పూర్ వద్ద నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రా లను ప్రారంభం చేయనున్నారు. ఉదయం మంథని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లో ఎన్టిపిసి వారి ఆధ్వర్యంలో రోహిణి ఫౌండేషన్ హైదరాబాద్ వారు మంత్రి ఆదేశాల మేరకు మంథని నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల పిల్లలందరికీ ఉచిత డెంటల్ స్క్రీనింగ్ మెడికల్ క్యాంపును నిర్వహించనున్నారు. మొదటగా మంథనిలో మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయనున్నారు .ప్రతి విద్యార్థి డెంటల్ కిట్ ఇవ్వనున్నారు. సాయంత్రం 4 గంటలకు గోదావరిఖని లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో తెలంగాణ ప్రభుత్వం స్కూల్స్ గేమ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్ 17 రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం చేయనున్నారు.

### అనారోగ్య బాధితులకు అండగా మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి)** మంత్రి శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గ పరిధిలోని మహాదేవ్ పూర్ మండలం పెద్దంపేట గ్రామానికి చెందిన చిడం శ్రీనివాస్ కు 2.50 లక్షల మంజూరు చేసి ఇప్పించారు. శ్రీనివాస్ కిడ్నీ కి సంబంధించి అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తనీ వీరికి 2.50 లక్షలు ఎల్ఓసి మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు ఆదివారం వారికి ఎల్ఓసి మంజూరు కాపీని హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు సదరు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

### అణగారిన వర్గాల జీవితాలను మార్చడానికే ధర్మ సమాజ్ పార్టీ ఆవిర్భావం



**సైదాపూర్ (జనంసాక్షి):** అణగారిన వర్గాల జీవితాలను మార్చుడానికే ధర్మ సమాజ్ పార్టీ ఆవిర్భావం అయ్యిందని ధర్మ సమాజం పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు తాళ్ల నరేష్ అన్నాను. ఆదివారం సైదాపూర్ కొత్త బస్టాండ్ ఆవరణలో 03 నవంబర్ నాడు హైదరాబాదులో జరిగే కార్యకర్తల మహా సమ్మేళనం కరపత్రాలు ఆవిష్కరించారు. పేద ప్రజలకు విద్య వైద్యం ఉపాధి ఇల్లు భూమి ఇప్పటికీ అందడం లేదన్నారు. పార్టీ నిర్మాణం భవిష్యత్తు కార్యాచరణపై సమీక్షించుకోవడానికి మహా సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమయంలో ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మొలుగూరి భూపతి,బొరగాళ్ళ సదన్,మధు,కిరణ్,అనిల్,కొమురవెల్లి, క్రిష్ణ,సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఆయువుపోసి..

## ప్రమాదం జరిగిన వెంటనే స్పందిస్తున్న 108 సిబ్బంది

- సకాలంలో ఆస్పత్రులకు చేరుస్తూ క్షతగాత్రుల ప్రాణాలు కాపాడుతున్నవైనం
- గర్భిణులకు మేమున్నామంటూ అభయహస్తం
- రాత్రనక,పగలనక 24 గంటల పాటు అందుబాటులో సేవలు



**గాంధారి ప్రతినిధి (జనంసాక్షి):** కామారెడ్డి జిల్లా గాంధారి మండలం ప్రమాదాల బారిన పడిన క్షతగాత్రులు, ప్రాణాపాయ స్థితిలోని రోగులను అందుబాటులోని ఆరోగ్య కేంద్రాలకు, సమీపంలోని ఆసుపత్రులకు వేగంగా తరలిస్తూ ప్రాణాలు కాపాడుతున్న గాంధారి మండల సుమారు 46 గ్రామాలు తండాలు ఉన్నటువంటి మండల అంబులెన్స్ సేవలు 108, 102 అంబులెన్స్ సిబ్బంది సేవలు స్ఫూర్తిగా నిలుస్తున్నాయి. ఫోన్ చేస్తే తక్షణమే స్పందించి వెంటనే బాధితులకు ప్రాథమిక చికిత్స అందిస్తూ అంబులె న్సులో అసుపత్రులకు చేర్చి ప్రాణాలు కాపాడుతున్నారు. ఆపద కాలంలో ఆదుకుంటూ ప్రజలచేత మన్ననలు పొందుతున్నారు. అంబులెన్స్ సిబ్బంది

**24 గంటలపాటు అందుబాటులో..**

గాంధారి మండల గ్రామాలు తండాలు 108 అంబులెన్సు వాహనం సుశిక్షితు లైన ఇద్దరు పారామెడికల్ టెక్నీషియన్లు, మరో ఇద్దరు పైలట్లతో 24 గంటలపాటు ప్రజలకు అందు బాటులో ఉంటోంది. అంబులెన్సులోని అత్యవసర వైద్య సామగ్రి, నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గోల్డెన్ హవర్ బాధితులకు సకాలంలో ప్రాథమిక చికిత్స అందిస్తున్నారు. రేయింబవళ్ళు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రాణాపాయ స్థితిలోని

**సిబ్బంది సేవలు భేష్**

అంబులెన్స్ సిబ్బంది మూడు జిల్లాల ఇంచార్జ్ ప్రోగ్రాం మేనేజర్ మధు కుమార్, తిరుపతి,వడ్ల సురేష్ మాట్లాడుతూ అతివేగం, మద్యం తాగి నడపడం, భద్రత నియమాలు పాటించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. క్షతగాత్రులను 108,102 సిబ్బంది సకాలంలో ఆసుపత్రులకు చేరుస్తున్నారు. గర్భిణులను అంబులెన్సులో అనువ త్రులకు చేర్చేలోపు దారి మధ్యలో పురిటినొప్పులు రావడంతో సిబ్బంది. 108 వాహనంలో, వారి ఇళ్లలో ప్రస వాలు చేసి ప్రాణాలు కాపాడు తున్నారు. ఆత్మహత్యాయ లంలో అసుపత్రులకు తరలిస్తు న్నారు. వచ్చినా.. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రాణా పాయ స్థితిలో ఉన్నా. వెంటనే సీపీఆర్, ప్రాథమిక చికిత్స అందిస్తున్నారు. విధుల్లో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ తిరుపతి, వడ్లసురేష్, కమలాకర్ పైలెట్ నరేష్, ప్రకాష్ గౌడ్, నవీన్ ప్రశాంత్, అంబులెన్స్ సిబ్బంది ఆశా వర్కర్ సిబ్బంది సేవలు అందిస్తున్నారు.




**నాలుగు నెలలో మొత్తం కేసుల సంఖ్య : 526**

ప్రసవ కేసులు : 204
పురుగుల మందు సేవించి.. : 30
రోడ్డు ప్రమాదాలు : 30
ఛాతి నొప్పి : 32
పాము కాటు : 15
ఫీవర్ కడుపు నొప్పి : 15
గర్భిణులకు డెలివరి : 10

# ప్రణవ్‌ను విమర్శిస్తే ఊరుకోం

- ఆరు గ్యారంటీల అమలు విఫలమైందని అనడం సిగ్గుచేటు
- స్థాయి కొండల్‌రెడ్డి అసత్య ఆరోపణలు చేస్తే చూస్తూ సహించేదిలేదు
- మార్కెట్ చైర్మన్‌గా ఆయన అక్రమాలను ఆధారాలతో నిరూపిస్తా
- యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సందమల్ల నరేష్



**హుజూరాబాద్, అక్టోబర్ 27 (జనంసాక్షి):** హుజురాబాద్ సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండాల్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణప్పై చేసిన ఆరోపణలు హాస్యాస్పదమని, గత ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ కల్లబొల్లి మాటలతో అమాయక ప్రజలను తప్పుదారి పట్టించారని, ఆరు గ్యారంటీల హామీతో బోల్తా కొట్టించి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తున్నారని అనడం సిగ్గుమాలిన చర్య అని యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సందమల్ల నరేష్ ఖండించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ...ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి హైదరాబాద్లో ప్రెస్మీట్లు పెట్టడానికి మాత్రమే పరిమితమైన సంగతి హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నరనేది కొండాల్ రెడ్డి తెలుసుకుంటే మంచిదన్నారు. హుజురాబాద్ అభివృద్ధి కోసం శ్రమిస్తున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ను కొండాల్ రెడ్డి తన స్థాయిని మరిచి విమర్శించడం సిగ్గుచేటని, ఒంటరిగా గెలచ్చే సత్తా లేక భార్య, కూతురుతో కలిసి ఆత్మ హత్య చేసుకుంటానని ఇక్క డి ప్రజలను బ్లాక్ మెయిల్ చేసి గెలిచిన కౌశిక్ రెడ్డి పక్షాన నిలిచిన నువ్వు రాజ కీయాలకు అనర్హుడవని అన్నారు. తన రాజకీయ ఎదుగుదలకు కారణమైన నాయకుడికే వెన్నుపో టు పొడిచిన కొండాల్ రెడ్డితో కౌశిక్ రెడ్డి జాగ్ర త్తగా ఉండాలని హితవుపలికారు. ఉద్యమ నాయకుడు గెల్లు శ్రీనివాస్కు హుజురాబాద్ ఎమ్మెల్యే టికెట్ ఇస్తే జీర్ణించుకోలేక పోయింది నిజం కాదా అని ప్రశ్నించారు. కాం గ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఆరు గ్యారంటీలు విఫలమయ్యాయని నిరూపించే దమ్ముందా అని సవాల్ విసిరారు. హుజూరాబాద్ మార్కెట్ చైర్మన్గా చేసిన అక్రమాలను ఆధారాలతో సహా చూపించడానికి తాను సిద్దంగా ఉన్నానని అన్నారు. ప్రజల్లో ప్రణవ్కు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక చిల్లర, మల్లర మాటలు మాట్లాడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

# గురుకులాల సమస్యలను పరిష్కరించండి

**సమస్యలు తెలుసుకునేందుకు గురుకులాలను గురుకుల సెక్రటరీ సందర్శించాలి..**

**ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట ఉపాధ్యక్షుడు కాంపల్లి సతీష్..**



**రామగుండం, జనంసాక్షి:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకులాల్లోని సమస్యలను పరిష్కరించాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంపల్లి సతీష్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. తెలంగాణ రాష్ట్రంలో గురుకుల కళాశాలలో చదువుకునే పిల్లలకు సరైన విద్యతోపాటు క్రమశిక్షణ కూడా చాలా ముఖ్యమని.పిల్లలకు ఉదయం 8గంటలకే పాఠశాల ప్రారంభంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని.సమయ మార్పు చేసి 9గంటలకు పాఠశాలను ప్రారంభించాలనిమెస్ ఛార్జీలు తక్కువగా చెల్లించడం వల్ల పిల్లలకు నాణ్యమైన పోషకాలతో కూడిన ఆహారం లభించడం లేదని. మెస్ ఛార్జీలు పెంచి పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని. ప్రతి గురుకుల కళాశాలలో పూర్తి స్థాయిలో వార్డ్‌మెన్ లేని కారణంగా ఉపాధ్యాయులపై అధిక భారం పడుతుందని. దాని వల్ల విద్యార్థులకు అన్యాయం జరిగే అవకాశం ఉన్నందున పూర్తి స్థాయిలో వార్డ్‌మెన్లను నియమించాలని. రాష్ట్ర వ్యాప్తంగా అనేక గురు కుల హాస్టల్స్‌లో సదుపా యాలు కొరవడి విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని. తెలంగాణ రాష్ట్రం గురుకుల కళాశాలలకు చాలా చోట్ల పక్కా భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని. తాగు నీటి సదుపాయం సరిగ్గా లేక. చేతి పంపులు ఏర్పాటు చేయకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని. కరెంట్ పోయిన సమయంలో విద్యార్థులు అవస్థలు పడుతున్నారని జనరేటర్ సౌకర్యం కల్పించాలని.గురుకుల సెక్రటరీ అలుగు వర్షిణి గురుకుల కళాశాలలను క్షేత్ర స్థాయిలో సందర్శించాలని కోరారు.

# అసైన్డ్ భూములకు రుణాలు ఇవ్వాలి

**మంత్రి తుమ్మలకు దండోరా నాయకుల వినతి**



**ముస్తాబాద్ అక్టోబర్ 27(జనంసాక్షి):** తెలంగాణ వ్యవసాయ, సహకార శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ను రాజన్న సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పెద్దిగారి శ్రీనివాస్, ముస్తాబాద్ మాజీ సర్పంచ్ ఓరుగంటి తిరుపతి, ఎమ్మార్పీఎస్ నాయకులు కొమ్మెట రాజు , సచివాలయం లో కలిసారు. నియోజక వర్గానికి సంబంధించి పలు సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులను, తడిసిన ధాన్యం గురించి వివరించినట్లు తెలిపారు . కొనుగోలు కేంద్రాలలో తూకం ప్రారంభించే విధంగా ఆదేశించాలని కోరినట్లు . ఎస్సీ, ఎస్టి రైతు లకు సంబందించిన అసైన్డ్ వ్యవసాయ భూములకు సహకార బ్యాంకులు ఋణాలు ఇవ్వాలని,ఎలాంటి షరతులు లేకుండా క్రాఫ్ లోన్ ఇవ్వాలని కోరినట్లు తెలిపారు వీటిపై . మంత్రి సానుకూలంగా స్పందించారనీ . ప్రభుత్వం ఎస్సీ ఎస్టీల సంక్షేమం కొరకు ఆలోచిస్తున్నదని తెలిపారు.

### ఎమ్మెల్యే విజయరమణారావు, వొడితల ప్రణవ్ చిత్రపటాలకు పాలాభిషేకం



**జమ్మికుంట, అక్టోబర్ 27(జనంసాక్షి):** ఓదెల మండలం రూపు నారాయణపేట గ్రామం నుండి కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామాల మధ్య ఉన్న మానేరు నదిపై 80 కోట్ల రూపాయలతో వంతెన నిర్మించడానికి కృషి చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావుకి, హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ చిత్ర పటానికి ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాలాభిషేకం చేశారు. అలాగే ఈ వంతెన మంజూరు కోసం సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉమ్మడి జిల్లా మంత్రి శ్రీధర్ బాబుకి,మంత్రి పొన్నం ప్రభాకర్ కి విలాసాగర్ గ్రామ ప్రజలు పేరుపేరున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో విలాసాగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచపల్లి సాగర్,మొరె శివ ,రాచపల్లి సమ్మయ్య,రాచపల్లి శ్రీనివాస్,శశి కుమార్,ఎమ్ డి. ఇమ్రాన్, మోరె హరి,రాచపల్లి రాజకుమార్,చంద్రగిరి కుమార్, రాచపల్లి కొమురయ్య,సిరిసేటి ఓదెలు ముంజాల శ్రీనివాస్, సిరిసేటి శ్రీనివాస్,ముంజాల సంతు,రాచపల్లి ఎల్లయ్య కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### రహదారికి ఇరువైపులా పిచ్చి మొక్కలు తొలగింపు

**మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపిన న్యూ రచపల్లి గ్రామస్థులు**

**మంథని, (జనంసాక్షి) :** మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఆర్జి 3 జి ఎం సుధాకర్ రావు సహకారంతో పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జనగామ నర్సింగరావు రహదారికి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు తొలగింపు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఆదివారం సూరయ్యపల్లి గ్రామం నుంచి న్యు రచ్చపల్లి గ్రామానికి వెళ్లే దారిలో పిచ్చి మొక్కల వల్ల ప్రయాణికులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారని జనగామ నర్సింగరావు సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన ఆదేశాల మేరకు ఆర్జి3 జి ఎం సుధాకర్ రావు సహకారంతో నర్సింగరావు పిచ్చి మొక్కలను దగ్గర నుండి తొలగించారు. ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నర్సింగరావు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే పరమావధిగా దూసుకెళ్తున్న మంత్రి శ్రీధర్ బాబు ఆలోచనలు అమోఘమైనవని ఆయన కొనియాడారు. నియోజకవర్గానికి భారీగా నిధులు రావడం పట్ల నియోజకవర్గ ప్రజలు ఆనందంగా ఉన్నట్లు ఆయన వివరించారు.



# ఆదర్శం.. మోక్షగుండం విశ్వేశ్వరయ్య



**రామగిరి, జనంసాక్షి:** ఇంజనీరింగ్ విద్యార్థులు మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకొని అతని వలే పేరు ప్రఖ్యాతలు సాధించాలని జెఎన్టియుహెచ్ యూనివర్శిటీ రిజిస్ట్రార్ కె వెంకటేశ్వర్రావ్ పిలుపునిచ్చారు. మంథని జెఎన్టియు హెచ్ యూనివర్శిటీ మంథని కళాశాలలో శనివారం ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్రెడ్డి అధ్యక్షతన ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెంకటేశ్వర్రావు, విశిష్ట అతిథిగా సింగరేణి నలన ఆర్జి 3 ఏరి యా జీఎం ఎన్ సుధాకరరావ్ హాజరై ప్రసం గిం చారు రిజిస్ట్రార్ మాట్లాడుతూ మంథని కళాశాల ప్రాంగణం చాలా ప్రశాంతంగా ఉందని, మౌలిక వసతులు సైతం చక్కగా ఉన్నాయని వీటిని సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఇంజనీర్లుగా తయారు కావాలన్నారు. విదేశాల్లో పోలిస్తే భారత దేశంలో చక్కటి సాంప్రదాయ విద్యావకాశాలు ఉన్నాయన్నారు.జీఎం సుధాకరరావ్ మాట్లాడుతూ విషయ పరిజ్ఞానంపై దృష్టి సాగించాలన్నారు. ముఖ్యంగా ప్రాక్టికల్ విషయ పరిజ్ఞానం పెంపొందించు కోవాలన్నారు. అతిధులను కళాశాల యాజమాన్యం సత్కరించింది. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. డిఇఇ సతీష్, ఆఫీసు సూపరింటెండ్ రవి కుమార్, లైబ్రరీ ఇంచార్జి రమణ, రిజిస్ట్రార్ సిపి అన్కర్, కళాశాల అధ్యాపకులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మా లక్ష్యాలన్నీ సాధించాం

నెతన్యాహు పేర్కొన్నారు. ఇజ్రాయెల్ దళాలు జరిపిన దాడులతో ఇరాన్ క్షిపణి కార్యక్రమం తీవ్రంగా దెబ్బతిన్నట్లు వార్తలు వస్తోన్న నేపథ్యంలో ప్రధాని ఇలా స్పందించారు.ఇరాన్‌లో క్షిపణి తయారీలో వినియోగించే ఘన ఇంధన మిశ్రమాన్ని తయారు చేసే దజనుకుపైగా ప్రదేశాలను ఇజ్రాయెల్ సైన్యం ధ్వంసం చేసినట్లు తెలుస్తోంది. వీటితోపాటు టెహ్రాన్‌లోని అణు శక్తి కేంద్రానికి రక్షణగా ఉన్న ఎస్-300 గగనతల రక్షణ వ్యవస్థను కూడా దారుణంగా దెబ్బతీసినట్లు సమాచారం. ఇక పర్చిన్ మిలిటరీ దెబ్బతీసినట్లు సమాచారం. ఇక పర్చిన్ మిలిటరీ కాంప్లెక్స్‌లో డ్రోన్ల తయారీ యూనిట్‌నూ ధ్వంసం చేశాయి. ఇలా ఇరాన్ క్షిపణులు తయారు చేసే సామర్థ్యంపై భారీ స్థాయిలో దెబ్బపడినట్లేనని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.

# భారత్‌ను విశ్వగురువు చేయాలన్నదే మోదీ కల

**ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 27 (జనంసాక్షి):** భారత్ ను విశ్వ గురువుగా చేయాలన్నదే నరేంద్ర మోడీ కల అనికాశ్మీర్ నుండి కన్యకుమారి వరకు అన్ని ప్రాంతాల్లో బీజేపీ బలోపేతం అయ్యిందని,10 కోట్ల మంది బీజేపీ లో సభ్యులుగా చేరారని,కామారెడ్డి మున్సిపల్ బీజేపీ కైవసం అవుతుందని కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకటరమణ రెడ్డి అన్నారు.కామారెడ్డి పట్టణంలోని 15 వ వార్డుకి చెందిన బి ఆర్ ఎస్ నాయకుడు భూమేష్ యాదవ్‌తో పాటు 21 మంది కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డిచేతుల మీదుగా కాషాయ కండువా కప్పుకొని బీజేపీ లో ఆదివారం చేరడం జరిగింది.ఈ సందర్భంగా కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ భారత్ ను విశ్వ గురువుగా చేయాలన్నదే నరేంద్ర మోదీ కల అని వికసిత భారత్ కోసం అహర్నిశలు కష్టపడి పని చేస్తున్నారని అన్నారు. గత 10 ఏళ్ళ కాలంలో బీజేపీ కాశ్మీర్ నుండి కన్యకుమారి వరకు అన్ని ప్రాంతాల్లో బీజేపీ బలోపేతం అయ్యిందనీ అన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం అయ్యి 2 నెలలు కాక ముందే 10 కోట్ల మంది బీజేపీ లో సభ్యులుగా చేరారనీ అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కామారెడ్డి లోని అన్ని వార్డులు బీజేపీ గెలిచి ఛైర్మెన్ బీజేపీ కైవసం చేసుకుంటుందని అన్నారు.

# మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**రాజరాజేశ్వర జలాశయంలో ఫిషరీష్ కార్పొరేషన్ చైర్మన్‌తో కలిసి చేప పిల్లలను వదిలిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం వద్ద మిడ్ మానేరు బ్యాక్ వాటర్‌లో రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ తో కలిసి చేప పిల్లలను ఆదివారం వదిలారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో విప్ మాట్లా డుతూ.. మత్స్యకారులకు 100. శాతం సబ్సిడీతో చేప పిల్లలను ప్రభుత్వం అందిస్తుంద న్నారు. రాష్ట్రవ్యాప్తంగా 53 కోట్ల చేప పిల్లలను జలాశ యాలు చెరువులో వదులుతున్నట్లు తెలిపారు. ప్రమాదవశాత్తు మృతి చెందినమత్స్యకారులకు రూ. 5 లక్షల బీమా సౌకర్యం అందిస్తున్నట్లు తెలిపారు. కేజీ కల్చర్ చేపల పెంపకంపై మత్స్యకారులకు గతంలోనే అవగాహన కల్పించి నట్లు గుర్తు చేశారు. కేజీ కల్చర్ చేపల యూనిట్ మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు ఇందుకు సరిపడా మార్కెటింగ్ అవ కాశాలను కూడా కల్పిస్తామని వివరించారు. జిల్లా కార్మిక ధార్మిక క్షేత్రంగా విరజిల్లుతుంద న్నారు . వేములవాడలో రూ 50 కోట్లతో యాం న్ డిపో రాజన్న ఆలయ అభివృద్ధికి 50 కోట్ల ని ధులు మంజూరు చేసినట్లు గుర్తు చేశారు. జిల్లా లోని 8642 మత్స్య కార్మిక కుటుంబాలకు చేతి నిండా పని ఆర్థిక అభివృద్ధిలోకి తీసుకొచ్చేందుకు మిడ్ మానేరులో 14 లక్షల చేప పిల్లలను ఈ ఆర్థిక సంవత్సరంలో విడుదల చేస్తున్నట్లు చెప్పారు.

**భారాస ప్రభుత్వ హయాంలో మత్స్య సంపదను దోపిడీ**

బారాస ప్రభుత్వ హాయంలో అప్పటి ఆర్థిక మంత్రి మత్స్య శాఖ మంత్రి మత్స్యకారుల సంపదను దోచుకున్నారని ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ అన్నారు. మత్స్య సంపదను దోచుకున్న ఏ ఒక్కరిని వదిలిపెట్టమని తమ వద్ద అన్ని ఆధారాలు ఉన్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రాంత మత్స్యకారులు పంపిణీదారులు రైతులు ఉత్పత్తిదారులను చేప పిల్ల పంపిణీలో భాగస్వామ్యం చేసి నాన్న మీద పిల్లలను వదులుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ కీమ్యానాయక్, ఆర్డీవో రాజేశ్వర్ తహసిల్దార్ మహేష్ కూమార్, మత్స్య కార్మికులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### 'ఖని'లో పోలీస్ సైకిల్ ర్యాలీ..



**గోదావరిఖని, జనంసాక్షి:** అధికారుల సూచనల మేరకు గోదావరిఖని ఏసీపీ మడత రమేశ్ నేతృత్వంలో సబ్ డివిజన్ పోలీసు అధికారులు, 10 మంది సభ్యులతో కలిసి ఆదివారం గోదావరి వంతెన నుంచి జీఎం కార్యాలయం మీదుగా గాంధీచౌక్, మార్కండేయకాలనీ, గౌతంనగర్, ఎన్టీపీసీ జ్యోతి భవన్ మొత్తం 18కిలో మీటర్ల సైకిల్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు.పోలీసు సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సైకిల్ ర్యాలీ నిర్వహించారు.



తమ కుమారుడి వివాహ ఆహ్వాన పత్రికను బి.ఆర్.ఎస్ అధినేత కేసీఆర్ దంపతులకు అందజేసిన నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి దంపతులు

## గ్రంథాలయాన్ని మరింత అభివృద్ధి చేయాలి



**శంకర్పల్లి (జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నియామకమైన ఎలుగంటి మధుసూదన్ రెడ్డిని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెరడేసన్ పక్షాన ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా.. మండలంలోని గ్రంథాలయాన్ని ఆధునికరించి, మౌలిక వసతులు కల్పించి యువత, విద్యార్థులు పోటీ పరీక్షలకు చదువుకునేలా మార్చాలని విన్నపించడం జరిగింది. అంతేకాకుండా మండలంలో ఉన్న అన్ని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో పుస్తకాలు అందించి గ్రంథాలయాలను అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ కాడిగారి రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘునందన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి మునీర్ పాషా వీరితో పాటు ఉపాధ్యాయులు అంజయ్య, శ్రీనివాస్ చారి, నారాయణ, సుదర్శన్, మోహన్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, మొగులయ్య, వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## డీజీపీకి ఫోన్ చేయడం షేమ్ షేమ్

**ఆదిలాబాబాద్ శాసనసభ్యులు, బీజేపీ సీనియర్ నేత పాయల శంకర్**

**హైదరాబాద్ (జనంసాక్షి) :** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 'రేవ్' ఘటనలో తన కుటుంబాన్ని రక్షించాలంటూ ఈరోజు డీజీపీకి ఫోన్ చేసినట్లు మీడియాలో వార్తలు వెలువడుతున్నాయి. ఇదే నిజమైతే కేసీఆర్‌కు ఇంతకంటే సిగ్గు చేటు మరొకటి లేదు. 10 ఏళ్ల పాలనలో పోలీసు లాఠీల దెబ్బలకు రైతులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, మహిళలు విలవిల్లాడితే కేసీఆర్ ఏనాడూ నోరు మెదపలేదు. ప్రజా సమస్యలపై కొట్లాడిన ఉద్యమకారులపై లాఠీ దెబ్బలు ఝుళిపించినప్పుడు కేసీఆర్ ఏనాడూ నోరు మెదపలేదు? పోడు భూములపై పోరాడిన గిరిజనులపై, గర్భిణీలను జైల్లో వేసినప్పుడు కేసీఆర్ ఏనాడూ నోరు మెదపలేదు? కన్న కొడుకు బినామీ సంస్థ వైఫల్యంవల్లే ఇంటర్మీడియట్ లో ఫెయిలై విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నప్పుడు కేసీఆర్ ఏనాడూ నోరు మెదపలేదు? సొంత కొడుకు ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల నియోజకవర్గంలోని నేరెళ్ల ఘటనలో దళితులపై పోలీసులు దారుణానికి ఒడిగట్టినప్పుడు ఏనాడూ నోరు మెదపలేదు? ఆనాడు లేవని నోరు... ఇప్పుడెందుకు లేచింది? ఏనాడూ డీజీపికి ఫోన్ చేయని కేసీఆర్ కు తెలంగాణ ప్రజల ప్రాణాలకంటే తన కుటుంబమే ఎక్కువైందా? రేవ్ పార్టీలో డ్రగ్స్ తీసుకుని, తాగి తందనాలాడితే డీజీపీకి ఫోన్ చేసి మాట్లాడటానికి సిగ్గు లేదా? తెలంగాణ కోసం ప్రాణాలకు తెగించి కొట్లాడినని పదేపదే చెప్పుకునే కేసీఆర్ తప్పు చేసిన వాడిని దండించాలని చెప్పకుండా తన కుటుంబాన్ని కాపాడాలని డీజీపీకి ఫోన్ చేయడం షేమ్ షేమ్ అంటూ ఆదిలాబాబాద్ శాసనసభ్యులు, బీజేపీ సీనియర్ నేత పాయల శంకర్ ప్రకటనలో విమర్శించారు.

# ఉద్యోగులను అవమానించడం క్షమార్హం కాదు




- వృత్తి ధర్మానికి పాతరేసి.. రాజకీయ తొత్తులుగా ఉద్యోగ సంఘాల నేతలు
- ఉద్యోగులతో పెట్టుకున్న నేతలంతా కనుమరుగయ్యారు
- పలువురు రాష్ట్ర ఉద్యోగుల మనోగతం

**హైదరాబాద్/శేరిలింగంపల్లి, అక్టోబర్ 27 (జనంసాక్షి)**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తోపాటు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు గడిచి పుష్కరం సమీపిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర చరిత్రలో ఉద్యోగుల పరిస్థితి ఇంత దయనీయంగా ఎప్పుడూ లేదని.. ప్రత్యేకించి ముఖ్యమంత్రి హెూదాలో ఉన్న వ్యక్తి ఉద్యోగులను ఈ స్థాయిలో కించపరిచిన ఘటనలు లేవని హైదరాబాద్ సహా తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులు స్పష్టం చేస్తున్నారు. 2022 జులై నుండి ఇప్పటివరకు రావలసిన 5 డిఏలను అటు గత ప్రభుత్వం, ఇప్పుడు ప్రస్తుత ప్రభుత్వం ఉద్యోగులకు అందించకుండా తాత్సారం చేస్తూ తీవ్ర మనోవేదనకు గురి చేయడం జరుగుతుందని, ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వం విడతలవారీగా అందించాల్సిన కరువు బత్యాల(డి.ఏ)ను క్రమం తప్పకుండా అందిస్తుండడంతో ఇటు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, అటు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు వేతన చెల్లింపుల వ్యత్యాసంలో భారీ తేడా చోటు చేసుకోవడం గమనార్హం.

**ఉద్యోగులను అవమానించడం క్షమార్హం కాదు**

రాజ్యాంగ వ్యవస్థల ద్వారా నియమితులైన ఉద్యోగులు ప్రభుత్వ పరిపాలనలో కీలక భూమిక ను పోషించడమే కాకుండా ఓవైపు ప్రభుత్వానికి, మరోవైపు ప్రజలకు అనుసంధానకర్తలుగా పనిచేస్తూ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావడం అందరికీ తెలిసిందే. అయితే గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాం నుండి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు తమ హక్కులను కోల్పోతుండడంతోపాటు అనేక ఇబ్బందులు, అవమానాలను ఎదుర్కొంటున్నారని సామాజికవేత్తలు ఆరోపిస్తున్నారు. ప్రత్యేకించి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాం వరకు ఉద్యోగులకు సముచితమైన గౌరవం, అందాల్సిన సౌకర్యాలు, సదుపాయాలు లభించడం జరిగిందని, ఒక దశలో ఏ రాష్ట్రంలోనైనా ఎన్నికలు జరగాలంటే అప్పటి పరిపాలకులు ఉపాధ్యాయ సంఘాలను, రెవెన్యూ శాఖ ఉద్యోగులను సంప్రదించి అభిప్రాయ సేకరణ చేసిగాని ఎన్నికల భరికి వెళ్లలేదనేది జగమెరిగిన సత్యం. అలాంటిది ప్రస్తుతం పరిపాలనలో ఉన్న నేతలంతా ఉద్యోగులను అంతగా గౌరవించడం లేదని, కొందరినైతే ఏకంగా ఇంటి గుమాస్తాలుగా భావిస్తూ





అడ్డగోలు పనులు చెబుతున్నారనేది బహిరంగ రహస్యం. రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే ఏ నిర్ణయం లోనైనా సచివాలయ ఉద్యోగులు, ఉపాధ్యాయుల పాత్ర కాదనలేనిదని... అలాంటి స్థాయినుండి ఇప్పుడు ఉద్యోగులకు ఎలాంటి అవసరాలు ఉన్నాయి, వారికి దక్కాల్సిన హక్కులు ఏంటి...? పరిపాలనా పరంగా ఉద్యోగ నిర్వహణలో వారి కనీస మౌలిక సదుపాయాల మాటేమిటని ఆలోచించడమే ప్రభుత్వ పెద్దలు మరిచిపోయారని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమయానుకూలంగా అందవలసిన జీతభత్యాలు, వేతన సవరణలు, కరువు భత్యాలు ప్రస్తుతం సంవత్సరాలుగా సాగదీస్తూ దాటవేత ధోరణిని ఆలంబిస్తుండడంతో తీరని అన్యాయం జరుగుతుందని మేధావి వర్గం చెబుతుంది. ప్రజలకు సుపరిపాలనను అందించడంలో ఉద్యోగుల పాత్రను విస్మరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలప్పుడు... ఏవైనా ప్రత్యేక సందర్భాలలో ఒకటి రెండు తాయిలాలను ప్రకటించి చేపలకు ఎరవేసిన చందంగా వ్యవహరిస్తున్నారని, ఇది ప్రభుత్వానికి ఎట్టి పరిస్థితులలోనూ మంచిది కాదని ఉద్యోగులు భావిస్తున్నారు.

**వృత్తి ధర్మానికి పాతరేస్తూ..**

భారతదేశ చరిత్రలో ఉద్యమాలకు ఎంతో చరిత్ర ఉందని... ప్రస్తుత ఉద్యోగులు, ఉపాధ్యాయులు అనుభవిస్తున్న వసతులు, వేతనాలు గతంలో ఎన్నో ప్రజా ఉద్యమాలు, పోరాటాలద్వారా సాధించుకున్న వేనని ప్రభుత్వ ఉద్యోగులు వివరిస్తున్నారు. ప్రస్తుత ఉద్యోగ సంఘాలలో నాయకత్వాన్ని నెరుపుతున్న కొందరు వ్యక్తులు ఖద్దరు నేతలకు వత్తాసు పలుకుతూ ఉద్యోగుల ప్రతిష్టను రాజకీయ నేతల ఇంటి గుమ్మానికి వేలాడదీస్తున్నారని... ఉదయం లేచింది మొదలు అర్ధరాత్రి వరకు రాష్ట్రస్థాయిలో కొనసాగుతున్న చాలామంది ఉద్యోగ సంఘాల నాయకులు మంత్రులకు మడుగులొత్తుతూ పైరవీలకు పచ్చజెండాలను ఊపుతున్నారని క్రింది స్థాయి ఉద్యోగులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగి రూపంలో లక్షల రూపాయలను వేతనంగా పొందుతూ చేస్తున్న ఉద్యోగాన్ని గాలికొదిలేస్తున్న సంఘ పెద్దలు కనీసం ప్రాతినిధ్యం వహిస్తున్న సదరు ఉద్యోగులకైనా కొంత న్యాయం చేయాల్సిన నైతికతను విస్మరించడం దుర్మార్గమని, విద్యుక్త ధర్మాన్ని పక్కనపెట్టి జేజేలు, భజనలతో ప్రభుత్వ పెద్దలకు బాకాలు ఊదుతూ ఉద్యోగ సంఘాల స్థాయిని పూర్తిగా దిగజారుస్తున్నారని సింహభాగం ఉద్యోగులు దుయ్యబడుతున్నారు. ఉద్యోగ సంఘాల నేతల అవసరాలకు అప్పుడప్పుడు బిస్కెట్లు వేస్తున్న రాజకీయ పెద్దలు ఉద్యోగుల అవసరాలను, వారి బాధ్యతలను నేరుగా చర్చించకుండా ఉద్యోగ సంఘాల నేతలను అడ్డుపెట్టుకొని వారి హక్కులను కాలరాస్తున్నారని ఉద్యోగులంతా ఆక్షేపిస్తున్నారు. సంఘ నాయకులంటే సంఘ బాధ్యులకు కొమ్ముగాయాలని, వారి హక్కుల కోసం అన్నీ తామై ముందుకు సాగాల్సిందిపోయి... వ్యక్తిగత ఎదుగుదల కోసం ఉద్యోగుల భవిష్యత్తును పణంగా పెడుతూ ఉద్యోగ సంఘాల వ్యక్తిత్వాలను అమ్ముకుంటున్నారని పలువురు ఉద్యోగులు బహిరంగంగా చెప్పుకుంటున్నారు. ఇలాంటి ఉద్యోగ సంఘ నేతలు తమకు అక్కరలేదని, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్లలో తమ 'పాగా'ను పాతి రాజకీయంగా పునరావాసం పొందడం కోసమే ప్రస్తుత రాష్ట్ర స్థాయిలో కొనసాగుతున్న ఉద్యోగ సంఘాల నేతలు ఉబలాటపడుతున్నారని ఉద్యోగులు వాపోతున్నారు. అలాంటి సంఘ నేతలను మెడలుపట్టి గద్దె దింపే స్థితికి దిగిపోవద్దని పలువురు ఉపాధ్యాయులు, ఉద్యోగులు హెచ్చరిస్తున్నారు.

> రేవంత్ సర్కారు భేషరతుగా ఐదు డిఏ లను ప్రకటించాలని, తక్షణమే ఇంటీరియం రిలీఫ్‌ను ఫిక్స్ చేయడంతోపాటు పిఆర్సి ని అమలు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

**ఉద్యోగులతో పెట్టుకుంటే తలకిందులే..**

ఉద్యోగులలో సాధుతత్వం, ఓపిక కొంత ఎక్కువేనని... అయితే దేనినైనా తెగేదాకా లాగితే పరిస్థితులు తలకిందులవ్వడం ఖాయమని పలు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తెలియజేస్తున్నారు. ఉద్యోగులను, క్రింది స్థాయి నాయకులను అడ్డం పెట్టుకొని రాష్ట్ర నాయకులద్వారా ఉద్యోగుల నోట్లో మట్టిగొట్టాలని చూసే ఏ రాజకీయ పెద్దలు, ప్రభుత్వ ప్రతినిధులు చరిత్రలో మనుగడ కొనసాగించ లేదని, అలాంటి పరిస్థితి రాష్ట్ర ముఖ్యమంత్రి తెచ్చుకోవద్దని తాము కోరుకుంటున్నామని వారు స్పష్టంచేశారు.

లక్షల కోట్ల రూపాయల అక్రమాలు జరిగితే కనీస విచారణలు, చర్యలు రాష్ట్రంలో ఇప్పటివరకు లేవంటే.. ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే పంథాను అనుసరించడానికి పూనుకుంటుందని భావించాల్సి ఉంటుందని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు, ఉద్యోగులు కీలకమన్న వాస్తవాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించకూడదని పలువురు ఉద్యోగులు హితవు పలికారు. రేవంత్ సర్కారు భేషరతుగా ఐదు డిఏ లను ప్రకటించాలని, తక్షణమే ఇంటీరియం రిలీఫ్‌ను ఫిక్స్ చేయడంతోపాటు పిఆర్సి ని అమలు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఎన్నికలు వచ్చేంతవరకు వేచి చూస్తామంటే బిఆర్ఎస్‌కు పట్టిన గతే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికికూడా పడుతుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి కోటరీని వదిలి ప్రజలలోకి, ఉద్యోగులలోకి వచ్చి వాస్తవ పరిస్థితులను తెలుసుకుంటే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## వందేళ్ల గండిపేట్ కాండూట్‌కు మరమ్మతులు

- కెమికల్ ట్రీట్ మెంట్ పద్ధతి ద్వారా రిపేర్
- షట్ డౌన్ లేకుండానే కొనసాగనున్న మరమ్మతు పనులు
- పదేళ్ల నుంచి కాండూట్ కు లీకేజీ సమస్య
- ప్రజలకు సరఫరాలో ఇబ్బంది వస్తుందని పనుల వాయిదా

**హైదరాబాద్ (జనంసాక్షి) :** హైదరాబాద్ నగరంలో చరిత్రాత్మక గండిపేట్ కాండూట్ ను పదేళ్లుగా వేధిస్తున్న లీకేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. లీకేజీకి చెక్ పెట్టేందుకు జలమండలి సిద్ధమైంది. కాండూట్ కు ఏర్పడిన లీకేజీని అరికట్టేందుకు మరమ్మతు పనులు చేపడుతోంది. ఈ గండిపేట్ కాండూట్ కి గత 10 సంవత్సరాల నుంచి గండిపేట్, కోకాపేట్, మణికొండ, సీబీఐటీ కాళాశాల, పుప్పాల గూడ, జానకీ నగర్, కౌసర్ కాలనీ, ఎంఈఎస్ క్యాంపస్ తదితర ప్రాంతాల్లో తీవ్ర లీకేజీలు ఏర్పడ్డాయి. అయితే, ఈ లీకేజీలను అరికట్టడానికి మరమ్మతులు చేపడితే.. నీటి సరఫరాలో నెల రోజుల పాటు అంతరాయం ఏర్పడుతుంది. దీంతో ఈ పనుల్ని వాయిదా వేస్తూ వస్తున్నారు. నీటి సరఫరాకు ఆటంకం కాకుండా.. రిపేర్లు చేసే టెక్నాలజీలను అన్వేషించి.. ఎట్టకేలకు చెన్నైకి సంబంధించిన కంపెనీ జర్మన్ టెక్నాలజీతో సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా లీకేజీలు అరికడతామని ముందుకొచ్చింది. 40 రోజుల కింద ఆసిఫ్ నగర్ ఫిల్టర్ బెడ్ వద్ద కాండూట్ కి 10 మీటర్ల మేరకు గ్రౌటింగ్ ద్వారా మరమ్మతులు ప్రయోగాత్మకంగా చేపట్టి.. విజయవంతంగా పూర్తి చేశారు. దీంతో మిగతా ప్రాంతాల్లోనూ పనులు పూర్తి చేయాలని ఎండీ అధికారులకు సూచించారు. వాటర్ షట్ డౌన్ తీసుకుంటే.. వినియోగదారులకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటుంది. కాబట్టి, వారిని దృష్టిలో పెట్టుకుని అధికారులు కెమికట్ ట్రీట్ మెంట్ పద్ధతిని ఉపయోగించి మరమ్మతులు చేపడుతున్నారు. లీకేజీ ఏర్పడిన ప్రాంతంలో



మొదటగా ప్రత్యేక పరికరాలతో నీటిని ఖాళీ చేసి.. ఆ ప్రదేశంలోకి ప్రత్యేకమైన రసాయనాన్ని పంపిస్తారు. క్షణాల్లో ఆ రసాయనం ఘనపదార్థంగా మారి, ఖాళీ ప్రాంతాల్లో పూడుకుపోతుంది. దీంతో లీకేజీ ఆగిపోతుంది. ఈ పద్ధతి ద్వారా నీటి సరఫరా నిలిపివేయకుండానే.. మరమ్మతు పనులు నిర్వహించవచ్చు. గండిపేట్ నుంచి నగరానికి మొత్తం 26 ఎంజీడీల తాగునీరు సరఫరా చేసే సామర్థ్యం ఉంది. కాగా.. ప్రస్తుతం 20 ఎంజీడీలు సరఫరా చేస్తే, అందులో దాదాపు 8 జీడీల నీరు ఈ లీకేజీల వల్ల వృథా అవుతోంది. చివరికి 12 ఎంజీడీలు మాత్రమే వినియోగదారులకు సరఫరా అవుతున్నాయి. ఈ లీకేజీ సమస్య దాదాపు 14.5 కిలో మీటర్ల మేర 45 ప్రాంతాల్లో ఉన్నట్లు గుర్తించారు. దీంతో ఎండీ అశోక్ రెడ్డి సరఫరాపై ప్రభావం పడకుండా మరమ్మతు నిర్వహణ పూర్తి చేయాలని అధికారుల్ని ఆదేశించారు. ఈ రిపేర్ పూర్తయితే.. మరో 14 ఎంజీడీల నీరు వినియోగదారులకు సరఫరా చేయవచ్చు.

గండిపేట్ నుంచి ఆసిఫ్ నగర్ ఫిల్టర్ బెడ్ వరకు మొత్తం నీటి సరఫరా గ్రావిటీ ద్వారానే జరుగుతుంది. దీనికి ఒక్క రూపాయి కూడా ఖర్చు కాదు. ఫిల్టర్ బెడ్ లో నీటి శుద్ధి అనంతరం.. వినియోగదారులకు నీటి సరఫరా జరుగుతోంది. 1920 లో అప్పటి నిజాం ఉస్మాన్ అలీ ఖాన్.. హైదరాబాద్ ప్రజల తాగునీటి అవసరాల కోసం నిర్మించిన ఈ రిజర్వాయర్ నుంచి జలమండలి ఓ అండ్ ఎం డివిజన్ నంబర్ - 4, 5, 6 పరిధిలో వినియోగదారులకు దీని ద్వారా తాగునీరు సరఫరా చేస్తారు.

## సమాజ సేవలో శ్రీ కృష్ణా యూత్ ఎల్లపుడు ముందుంటుంది

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 27 (జనం సాక్షి) :** సమాజ సేవలో ముందుండి ఎంతోమంది నిరుపేద అభాగ్యులకు సేవలు అందించడం దశాబ్దాలుగా శ్రీకృష్ణ యూత్ అసోసియేషన్‌కు చల్లుతుందని యూత్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వాలిదాసు జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు శ్రీ కృష్ణ యూత్ ఆధ్వర్యంలో గచ్చిబౌలి డివిజన్ పరిధి గౌలిదొడ్డి ప్రాంతంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై తన చేతుల మీదుగా ప్రారంభించారు. ఇందులో ప్రధానంగా ఉచిత కంటి పరీక్షలు, వైద్యం, మందుల పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగించారు. శ్రీ కృష్ణ యూత్ ఆధ్వర్యంలో అపోలో హాస్పిటల్స్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా మెడికల్ క్యాంపును రోగులు సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది వ్యాధిని గుర్తించలేక వైద్యానికి దూరమవుతూ అనేక రోగాల బారిన పడుతున్నారని, రోగికి వచ్చిన వ్యాధిని గుర్తించలేక హాస్పిటల్‌కి వెళ్లే స్థోమత లేక దుర్భరమైన జీవితం గడుపుతూ ప్రాణాలమీదకు తెచ్చుకోవడం సామాన్యునికి అలవాటుగా మారిందని విచారం వ్యక్తంచేశారు. కుటుంబ పోషణలో భాగంగా రోజు కూలి పనులకు వెళ్లి పోషక విలువలతో కూడిన ఆహారం లేక, మరోవైపు కలుషితమైన ఆహారం, పర్యావరణం కారణంగా చాలామంది అనేక రుగ్మతలకు గురవుతున్నారని వాలిదాసు జగదీశ్వర్ గౌడ్ వాపోయారు. సామాన్య పౌరులకు, నిరుపేదలకు శ్రీ కృష్ణా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య సేవలు అందించడం సంతోషంగా ఉందని, సమాజ హితంకోసం




తమవంతు సేవా కార్యక్రమాలను ఇలాగే ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న మద్యం నాణ్యతలేమి గా ఉందని, వీలైతే మద్యం తాగకపోవడమే ఇంకా ఉత్తమమని వాలిదాసు అభిప్రాయపడ్డారు. శేరిలింగంపల్లి ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా శ్రీకృష్ణ యూత్ అసోసియేషన్ ద్వారా తక్షణమే స్పందిస్తామని ఆయన హామీనిచ్చారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు అవసరం ఉన్న అన్ని రకాల వైద్య సేవలను అందించాలని, అందుకు తమవంతు సహకారం ఉంటుందని అపోలో హాస్పిటల్స్ వైద్యులను కలిసి వివరించారు. కార్యక్రమంలో నాయకులు పల్లపు సురేందర్, అనిల్, రోహిత్ గౌడ్, డిసిసి ఉపాధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి, శ్రీ కృష్ణ యూత్ చైర్మన్ పి.శ్రీనివాస్ రెడ్డి, యూత్ రాష్ట్ర ప్రెసిడెంట్ అభిషేక్ గౌడ్, నల్లగండ్ల ప్రెసిడెంట్ ఆదిత్య ముదిరాజ్, హనుమంతు, సతీష్ చారి, శివనందరెడ్డి, ప్రతీష్ యాదవ్, కిరణ్, అంకుష్ సింగ్, సాయినాథ్, శ్రీకాంత్ యాదవ్,సంగమేష్,గోపాల్, దేవేందర్, మూర్తుజ పాల్గొన్నారు.

## వీధిలో నిర్వహించే ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించాలి

తెలంగాణలో ఇటీవల హైదరాబాద్ మహానగరం తో పాటు జిల్లాలలోని అనేక ప్రాంతాలలో రెస్టారెంట్లు హెూటల్లో తయారు చేస్తున్న ఆహార పదార్థాలను అందులో ఉపయోగిస్తున్న వస్తువులను ఫుడ్ సేఫ్టీ స్థానిక సంస్థల అధికారులు పరిశీలిస్తున్నారు నాసిరకమైన కుళ్ళిపోయిన పదార్థాలను పరిశీలించి ఆయా యజమానుల పై తగు చర్యలు తీసుకోవడం పాటు వాటిని మూసివేసస్తు కేసులు కూడా నమోదు చేస్తున్నట్లు దినపత్రికలు ప్రసార మాధ్యమాల ద్వారా చూస్తున్నాము ఇది చాలా హర్షణీయమైన విషయం ఈ పరిశీలనలు నిరంతర ప్రక్రియంగా కొనసాగిస్తూ రుచి శుచికరమైన ఆహారం అందించుటకు తోడ్పడి ప్రజల ఆరోగ్యాలను సంరక్షించుటకు మార్గదర్శకంగా నిలవాలి. ఇదే విధంగా వీధులలో నిర్వహిస్తున్న భోజనశాలలు టిఫిన్ సెంటర్లలో కూడా ఫుడ్ సేఫ్టీ మరియు స్థానిక సంస్థల అధికారులు కలిసి తరచుగా వారు ఉపయోగిస్తున్న ఆహార పదార్థాలను వస్తువులను కూడా పరిశీలించాలి ఈ వ్యాపారులు తక్కువ ధరకు ఆకలితో అలమటిస్తున్న వారికి ఆహారం అందిస్తున్న వాటి నాణ్యతను పరిశీలించాలి ఇక్కడ ఎలాంటి శుభ్రతకు చర్యలు తీసుకున్నట్టు కనిపించవు రోడ్డుపైనే నిర్వహించడం వలన వాహనాల రాకపోకలతో కాలుష్య ప్రభావం ఈ వంటకాలపై ఉంటుంది బహిరంగంగానే వీటిని నిర్వహిస్తున్నారు ఇక్కడి సరఫరా చేసే త్రాగే నీటి స్వచ్ఛత సందేహమే! ముఖ్యంగా సాయంత్రం వేళలో వివిధ రకాల రొట్టెలు రోడ్డు వెంబడి తయారు చేస్తుంటారు ఇందులో ఉపయోగించే పిండి నాణ్యతను కూడా పరిశీలించాలి పానీ పూరి సెంటర్లు డ్రైనేజీ చాంబర్ల ప్రక్కన అపరిశుభ్ర స్థలములో నిర్వహిస్తున్నారు ఎక్కడైనా ఏ చోటైనా మనుషులు భుజించే ఆహారం కల్తీ లేకుండా నాణ్యతతో అందించాలి స్వార్థపూరిత లాభార్జన కోసం మనుషుల జీవితాలతో చెలగాటమాడడం శ్రేయస్కరం అనిపించుకోదు.

**దండంరాజు రాంచందర్ రావు, 9849592958**

## కుటీర పరిశ్రమలతో అభాగ్యులకు అండ

**ప్రభుత్వం చొరవ చూపాలి : స్కై ఫౌండేషన్**



**హైదరాబాద్ (జనంసాక్షి) :** దయనీయ స్థితులలో అనాథలు, నిరాశ్రయులు, మతి స్థిమితం లేని వాళ్ళు ఎందరో అభాగ్యులు నగరంలో రోడ్ల పక్కన ఫుట్‌పాత్‌ల మీద జీవిస్తున్నారని స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ వై సంజీవ కుమార్ తెలిపారు. నిరాశ్రయులు, అనాథల కోసం 263వ అన్నదాన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ అభాగ్యులందరికీ ఆశ్రయం కలిపించి ఆహారం, వైద్యం, బట్టలు అందించి కుటీర పరిశ్రమలలో శిక్షణలో చేయూతను ఇస్తూ జీవనోపాధి కల్పించి వారి జీవితాలలో మంచి మార్పులకోసం ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం మానవతా దృక్పథంతో అలోచించి సహకారం అందిస్తే కుటీర పరిశ్రమలు నెలకొల్పి ఈ అభాగ్యులందరికి సరికొత్త జీవితాన్ని అందించేవిధంగా ప్రణాళికలను రూపొందిస్తామన్నారు. నగరంలో వాహనంలో సంచరిస్తూ ఆకలితో రోడ్ల పక్కన ఉన్న అనాథలు, నిరాశ్రయులకు 263వ అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని, సభ్యులు కుషికోమాల్, అఖిల్, హరీష్, జతిన్, సాయి, రణధీర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## జనగామ జిల్లా పట్టణంలో భారీ అగ్ని ప్రమాదం

**అగ్ని ప్రమాదంలో కాలి బూడిదైన షాపులు, మాల్స్**



**జనగామ (జనంసాక్షి) :** జనగామ జిల్లా పట్టణంలో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. సిద్దిపేట రోడ్‌లోని ఎస్ఆర్, విజయ షాపింగ్ మాల్స్ లో మొదలైన మంటలు తొమ్మిది షాపులకు విస్తరించాయి. మొదట ఎస్ఆర్ క్లాత్ స్టోర్ మొదటగా మంటలు వరుసగా.. విజయ షాపింగ్ మాల్ కు వ్యాపించాయి. శ్రీ లక్ష్మి, కార్తికేయ, కళింగ షాప్స్ సహ తొమ్మిది క్లాత్ స్టోర్స్, షాపింగ్ మాల్స్ కు మంటలు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో షాపులు, మాల్స్ కాలి బూడిదయ్యాయి. సుమారు రూ.15 కోట్ల ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తుంది. ఇక 7 ఫైర్ ఇంజన్లు మంటలు ఆర్పేందుకు తీవ్రంగా శ్రమించారు. అగ్నిమాపక సిబ్బంది సరైన సమయంలో స్పందించకపోవడం మూలంగానే మంటలు వ్యాపించాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అగ్నిమాపక శాఖ సకాలంలో స్పందించి ఉంటే ఇన్ని షాపులు కాలిపోయేవికాదని తెలిపారు. ఇక షార్ట్ సర్క్యూటే ప్రమాదానికి కారణం అని అధికారులు అంటున్నారు. రోజూ వారిలాగానే షాప్ రాత్రి పది తర్వాత మూసి వెళ్ళామని.. ఉదయం చూసే సరికి షాప్ లో నుండి పొగలు బయటికి వస్తున్నాయని తెలిపారు. అది చూసిన అగ్నిమాపక సిబ్బందికి చాలా సార్లు ఫోన్ చేశామని వాళ్ళు వస్తున్నాం వస్తున్నాం అని చాలాసేపటి తర్వాత వచ్చామని అప్పటికే పొగలు ఎక్కువ వ్యాపించాయని స్థానికులు తెలిపారు. ఒక్కసారిగా మంటలు ఎగసి పడుతూ బయటికి వచ్చాయని.. అగ్నిమాపక సిబ్బంది త్వరగా వచ్చి ఉంటే ఇంత నష్టం జరిగేది కాదని అన్నారు. పది కోట్ల సరుకు పూర్తిగా మంటల్లో బూడిది అయిపోయిందని బాధితులు రోదిస్తున్నారు.

## గంజాయి వినియోగిస్తున్న ముగ్గురు అరెస్ట్

**రాజేంద్రనగర్, అక్టోబర్27(జనంసాక్షి) :** నిషేదిత గంజాయిని వినియోగిస్తున్న ముగ్గురు కూలీలను మైలార్దేపల్లి పోలీసులు ఆదివారం తెల్లవారుజామున అరెస్టు చేశారు. మైలార్ దేవ్ పల్లి ఇన్స్పెక్టర్ నరేందర్ తెలిపిన వివరాల ప్రకారం విశ్వసనీయ సమాచారం మేరకు రాజేంద్రనగర్ ఎస్ఓటి మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు కాటేదాన్ లో గంజాయి వినియోగిస్తున్న కొందరు కూలీలుగా పెట్లబుర్జ్, పోలీస్ అకాడమీ వద్ద క్యాటరింగ్ వృత్తి చేస్తూ బహదూర్‌పురాకి చెందిన షేక్ ముష్రఫ్ యాసీన్(23), జార?ండ్ కు చెందిన కాటేదాన్ అమ్మ గార్డెన్, మైలార్ దేవ్ పల్లి లో నివాసం ఉంటున్న ఇజ్రాయెల్ అన్సారీ(20), మహారాష్ట్రకి చెందిన బాలాపూర్ లో నివాసం ఉంటున్న మంజూర్ మహ్ఫూజ్ సయ్యద్(35) లు వినియోగిస్తుండగా పోలీసులు దాడి చేసి అదుపులోకి తీసుకుని వారి నుంచి 200 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని అరెస్టు చేశారు. జార?ండ్ కు చెందిన ఇజ్రాయిల్ అన్సరీ నిందుతుడు ద్వారా వినియోగిస్తున్నారని పోలీసులు నిర్ధారించారు. దీనిపై మైలార్దేవ్ పల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
28 అక్టోబర్ 2024

# రుణమాఫీ కాలే..
# రైతు భరోసా రాలే..



## ఎదురు చూస్తున్న రైతులు

- మంచిర్యాల జిల్లాలో క్రాఫ్‌లోన్ తీసుకున్న రైతులు 1,27,900.
- మూడు విడతల్లో 55 728 మంది రైతులకే ఋణ మాఫీ .
- మాఫీ కాని రైతుల సంఖ్య 72,172
- అధికారుల వద్ద రుణమాఫీ కానీ రైతుల లెక్క 242.
- కుటుంబం యూనిటీ గా 2 లక్షలు పైగా లోన్ తీసుకున్న రైతులే ఎక్కువ
- రెండు లక్షలకు పైన రైతులు. పైన డబ్బులు చెల్లించిన అప్ డేట్ చేయని వైనం.
- నాలుగో విడత రుణ మాఫీకి మోక్షం ఎప్పుడో ?

మంచిర్యాల ప్రతినిధి, అక్టోబర్ 27 (జనంసాక్షి) :

**ప్రభుత్వం చేస్తామన్న రుణమాఫీ కాలేదు. గత ప్రభుత్వంలో అమలైన రైతు బంధు రాలేదు. దీంతో మంచిర్యాల జిల్లాలో రైతులు ఎదురుచూస్తున్నారు. రుణమాఫీ కోసం బ్యాంకులకు క్యూ కడుతున్నారు. రైతుల రుణ మాఫీ ,రైతు భరోసా , రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై మంచిర్యాల జిల్లాలో ఏ మేరకు రుణమాఫీ జరిగిందనే అంశం పై జనంసాక్షి ప్రత్యేక కథనం..**

కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికల సమయంలో ప్రధానంగా 6 గ్యారెంటీల ప్రచారంతో అధికారంలోకి వచ్చింది. రైతు లేనిదే రాజ్యం లేదు అంటూ అన్నదాత ను ఆకర్షించడానికి రైతు చుట్టే రాజకీయాలు తిరిగాయి. గత శాసన సభ ఎన్నికల్లో ప్రధాన పార్టీలు అన్ని రైతులను ప్రసన్నం చేసుకునే పనిలో అనేక హామీలు ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు గత ప్రభుత్వం చేసిన మేలు కంటే రెట్టింపు మేలు చేస్తామని అప్పటి వరకు ఉన్న రైతు రుణాన్ని ఒకేసారి 2లక్షల రుణాన్ని మాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. గత ప్రభుత్వం లక్ష రూపాయలే ఐదు సంవత్సరాలలో దశలవారీగా మాఫీ చేసిందని మా ప్రభుత్వం వస్తే ఒకేసారి రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చింది .అప్పటి వరకు ఒకవేళ గత ప్రభుత్వం లక్ష రూపాయల మాఫీ చేసినట్లయితే మీరు వెంటనే బ్యాంక్ లో క్రాఫ్ లోన్ తీసుకోండి .మా ప్రభుత్వం వచ్చిన వెంటనే ఒకేసారి రెండు లక్షల క్రాఫ్ లోన్ మాఫీ చేస్తామని ప్రకటించింది . ప్రభుత్వం డిసెంబర్ 31, 2023 వరకు కటఫ్ డేట్ తీసుకొని రైతుల క్రాఫ్ లోన్ మొత్తం డేటా సేకరించింది .అప్పటి వరకు మంచిర్యాల జిల్లాలో 1 27 900 మంది రైతులు 1527 కోట్ల వ్యవసాయ రుణాలు తీసుకున్నారు . ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 నెలల తర్వాత రైతుల రుణమాఫీ పక్రియ మొదలు పెట్టింది .మూడు విడతల్లో 55778 మంది రైతులకు సుమారు 465 కోట్ల రూపాయల రుణ మాఫీ చేసింది . మూడు విడతల్లో రుణమాఫీ రైతుల సంఖ్య 242 మందికి 1 16 67 963 రుణమాఫీ కాలేదని వారికి సంబంధించిన డేటా మాత్రమే వ్యవసాయ శాఖ అధికారులు చెపుతున్నారు . ఈ 242 మంది ఆధార్ కార్డులు లేనివారు ,ఆధార్ కార్డ్,బ్యాంక్ లోన్ లో పేర్లు సరిపోని వారు గా గుర్తించినట్లు సమాచారం. వ్యవసాయ శాఖ అధికారులు గుర్తించిన ప్రకారం రుణమాఫీ అయినవారు ,55778 క్రాఫ్ లోన్ మాఫీ కానివారు 242 మంది అయితే మిగతా వల్ల పరిస్థితి ఏమిటి ? మొత్తం 56020 మంది రైతులకు రుణమాఫీ అమలు చేస్తే మిగతా 70880 మంది రైతుల పరిస్థితి ఏమిటి ? రుణమాఫీ గాని 70,880 రైతుల రేషన్ కార్డు ఆధారంగా కుటుంబం యూనిట్‌గా 2 లక్షల పైన క్రాప్‌లోన్ తీసుకున్నవారు ఉన్నారు. ఒక కుటుంబంలో 2 లక్షల పైనా క్రాఫ్ లోన్ ఇద్దరికి లేక ముగ్గురికి కలిపి ఉండవచ్చు. నలుగురు కుటుంబ సభ్యులకు కలిసి ఉండవచ్చు. ఒకే రైతు 2 లక్షల క్రాఫ్ లోన్ తీసుకున్న వారు కూడా ఉండవచ్చు . ఇవన్నీ ఏవీ పరిగణలోకి తీసుకోకుండా ప్రభుత్వం మొత్తం రుణమాఫీ చేశామని అంటూ ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . రైతులకు ఇచ్చిన రెండు హామీలలో ఏ హామీ పూర్తి కాలేదు. రుణ మాఫీ సగం మంది కూడా మాఫీ కాలేదు. అలాగే రెండో హామీ ఐన రైతుభరోసా దానికి ఇప్పటివరకు మోక్షమే లేదు.రైతుల విషయంలో ప్రభుత్వం ఒక హామీ సగానికి తక్కువ రుణమాఫీ చేసినప్పటికీ పూర్తిగా చేశామని అని చెప్పుకోవడం మరో హామీ రైతుభరోసా ఇప్పటి వరకు కార్యచరణ నోచుకోకపోవడం రైతులను ఇబ్బందులకు గురి చేస్తోంది.

రైతుబంధు ను రైతు భరోసా పేరుతో ప్రతి పంటకు ఎకరానికి 7.5 వేలు సంవత్సరానికి రైతులకి 15 వేలు చెల్లిస్తామని రైతులను అడుకొంటమని పేర్కొన్నారు . కౌలు దారునికి సైతం రైతు భరోసా అమలు చేస్తామని పేర్కొన్నారు . ఇప్పటి వరకు రైతు భరోసా ఎప్పుడు ఇస్తారో ఫలానా డేట్ న అనేది పూర్తిగా తెలియడం లేదు. సమావేశాలు చర్చలు రైతు సంఘాల నాయకులతో అనేక సమావేశాలు ఏర్పాటుచేసి రైతుల అభిప్రాయాలు సేకరించినప్పటికీ దానికి పలాన రోజున రైతుభరోసా చెల్లిస్తామని ప్రభుత్వం నుండి సమాధానం లేదు . ఇప్పటికే ఒక పంట ఖరీఫ్ సీజను ముగియడానికి వచ్చినప్పటికీ రైతుభరోసా 7.5 వేలు ఇంత వరకు ఏ రైతుకు అందలేదు.రెండో పంట యాసంగి రబీ సీజన్ లో అయినా ఇస్తార అనేది స్పష్టమైన ఆదేశాలు వెలువడలేదు. రబీలో ఇస్తామని లీకులు ఇస్తున్నారు తప్ప ఈరోజు రైతుల ఖాతాల్లో 7500 జమచేస్తామని క్లారిటీగా చెప్పిన దాఖలాలు లేవు.ఇప్పటికైనా ప్రభుత్వం పాలకులు తెలంగాణ రైతాంగాన్ని ఆదుకునే విధంగా మిగతా రుణ మాఫీ అలాగే రైతు భరోసా విషయంలో పంట పెట్టుబడి సాయం వెంటనే అందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

**రుణమాఫీ వివరాలు**

| | రైతులు | అమౌంట్ (కోట్లలో) |
|---|---|---|
| ఫేస్-1 | 28392 | 149.46 |
| ఫేస్-2 | 14365 | 138.65 |
| ఫేస్-3 | 13021 | 173.75 |

**డీబీటీ సమస్యతో ఆగిన రుణమాఫీ వివరాలు**

| | రైతులు | అమౌంట్ |
|---|---|---|
| ఫేస్-1 | 197 | 82,16,438 |
| ఫేస్-2 | 31 | 22,76,838 |
| ఫేస్-3 | 14 | 11,74,687 |

### ప్రాణహిత నదిలో ఈతకు వెళ్లి
# ముగ్గురు యువకులు మృతి
## ఇద్దరి ఆచూకీ లభ్యం, మరొకరి కోసం గాలింపు



**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో (జనం సాక్షి) :** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలంలోని సోమిని ఎర్రబండ ప్రాణహిత నదిలో ఈతకు వెళ్లి ముగ్గురు యువకులు మృతి చెందారు. శనివారం సాయంత్రం సరదాగా నాలుగు యువకులు నదిలోకి ఈతకు వెళ్లారు. వీరిలో జహీర్ హుస్సేన్ ( 24), మోహిజ్ (19), ఇర్షాద్ 19) గల్లంతయి కొట్టుకుపోయారు. మరో యువకుడు అబ్దుల్ ఖాసిం ఖాన్ నది ఒడ్డున ఉండి గల్లంతైన వారికోసం కేకలు వేశారు.దీంతో అక్కడే ఉన్నవారు తల్లిదండ్రులకు సమాచారం అందించారు. దీంతో వారి తల్లిదండ్రులు, పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు కొనసాగించారు. శనివారం సాయంత్రం పొద్దుపోవడంతో వీరిని వెలికి తీయడం కష్టంగా మారింది. దీంతో కాటాల సిఐ రమేష్, ఎస్సై విక్రం ఆదివారం గజ ఈతగాళ్లను రప్పించి గాలింపు చర్యలు చేపట్టారు. దీంతో జహీర్ హుస్సేన్, ఇర్షాద్ ల మృతదేహాలు లభ్యమయ్యాయి. ఆదివారం సాయంత్రం మయి పొద్దువడంతో మరో యువకుడు మోహిజ్ కోసం గాలింపు కొనసాగుతున్నాయి. వీరు ముగ్గురు బెజ్జూరు మండల కేంద్రంలో ఫుట్వేర్, సెల్ పాయింట్ దుకాణాల్లో పనిచేస్తున్నారు. గాలింపు చర్యలను కాగజ్ నగర్ డి.ఎస్.పి రామానుజన్ పర్యవేక్షిస్తున్నారు. ముగ్గురు యువకులు మృతి చెందడంతో వారి కుటుంబాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

### దండారి ఉత్సవాలకు ప్రభుత్వం నుంచి
# ప్రోత్సాహం అందిస్తాం





**కాసిపేట అక్టోబర్ 27(జనం సాక్షి) :** ఇంత పెద్ద మొత్తంలో దండారి ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమని, దండారి ఉత్సవాలకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం అందే విధంగా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. ఆదివారం కాసిపేట మండలంలోని సల్పలవాగులోని వెంకటాద్రి ఆలయం ఆవరణలో నిర్వహించిన ఆదివాసీ దండారి దర్బార్ ఉత్సవాలకు ఎమ్మెల్యే హాజరయ్యారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన దండారిల నడుమ ఆదివాసిలు ఘనంగా పూజలు నిర్వహించారు. ఆదివాసి సాంప్రదాయాల ప్రకారం ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నడుమ దండారి ఉత్సవాలను కొనసాగించారు. డోలు నృతాలు, వాయిద్యాలు నడుమ ఉత్సవాలు అలరించాయి. సల్పలవాగు పర్యటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేలకు విన్నవించారు. ఉత్సవాల కమిటీ సభ్యులు వెంకటేష్, జంగు, హనుమంతు, కిషన్, అనంతరావు పాల్గొన్నారు



# ఒకే రాష్ట్రం.. ఒకే పోలీస్
# అమలు చేయాలి

- కమాండెంట్ వ్యవస్థను తీసేయాలి
- వెట్టి చాకిరి నుండి విముక్తి కలిగించాలి
- మామునూర్ టీజీఎస్పి పోలీసుల నిరసన

**వరంగల్ బ్యూరో, అక్టోబర్ 27 (జనం సాక్షి) :** ఒకే రాష్ట్రం ఒకే పోలీస్ అమలు చేయాలంటూ ఆందోళనకు దిగిన టీజీఎస్పీ పోలీసులను ఉన్నత అధికారులు సస్పెండ్ చేయడంతో తాము కూడా ఆందోళన చేసామని తమను కూడా సస్పెండ్ చేయాలని లేకుంటే సస్పెన్షన్ ఎత్తివేయాలని ఆదివారం మామునూర్ నాలుగో బెటాలియన్ ప్రధాన గేటు ముందు శాంతియుతంగా రెండవ రోజు పోలీసులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము కూడా సివిల్ పోలీసులతో సమానంగా ఒకే పరీక్ష రాసి వచ్చామని మా విధులలో చాలా తేడాలు ఉన్నాయని న్యాయంగా నిరసనను తెలిపితే సస్పెండ్ చేస్తున్నారని ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. మమ్మల్ని హీనంగా చూస్తున్నారని, మా చేత అధికారులు వారి ఇంటి పనులను చేయించుకుంటున్నారని తెలిపారు. గన్నులు పట్టి శాంతి భద్రతల కోసం పనిచేయాల్సిన తమను పలుగు పారలు ఇచ్చి వివిధ రకాల పనులు చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కమాండెంట్ మారినప్పుడల్లా రూల్స్ మారుస్తూ రకరకాల పనులు చేయిస్తున్నారు అని తెలిపారు. మా యొక్క హక్కుల గురించి మాట్లాడితే సస్పెండ్ చేస్తున్నారని, మమ్మల్ని కమాండెంట్ కింద కాకుండా ఎస్పీకి అటాచ్ చేయాలని కోరారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం తమ కుటుంబాలను భార్యా పిల్లలను తమ నుండి దూరం చేయకుండా ఎక్ పోలీస్ అమలు చేసి న్యాయం చేయాలని కోరుచున్నారు. అంతేకాకుండా కమాండెంట్ వ్యవస్థనే తీసేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా 39 మంది టీజీఎస్పీ పోలీసులను సస్పెండ్ చేయడమే కాదు మొత్తం సుమారు 13000 మందిని సస్పెండ్ చేయాలన్నారు. అప్పుడు తామేందో చూపిస్తామన్నారు.సివిల్ పోలీసులు తమ భార్య పిల్లలను కుటుంబ సభ్యులపై దాడులు చేయడం అన్యాయం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా పోలీసులు నాలుగో బెటాలియన్ గేట్ అవుతల మాత్రమే శాంతియుతంగా నిరసన తెలియజేశారు.అయితే సివిల్ పోలీసులు పెద్ద ఎత్తున మొహరించి ఎక్కడ ఎలాంటి సమస్య తలెత్తకుండా నిరంతరం బందోబస్తు నిర్వహించారు.

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే సన్నధాన్యానికి బోనస్

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**పరకాల రూరల్, అక్టోబర్ 27 (జనం సాక్షి):** ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే సన్నధాన్యానికి బోనస్ లభిస్తుందని ,రైస్ మిల్లులో విక్రయాలకు బోనస్ వర్తించదని ప్రతి ఒక్క రైతుకు ఈ విషయంపై అవగాహన కల్పించాలని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఆదివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి పరకాల వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరకాల వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని,రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ఏ గ్రేడ్‌కు రూ. 2320, కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు.సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17% మాయిచర్ ఉండాలి అని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలికసదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రవాణ, హమాలీలు, గోనె సంచుల కొరత రాకుండా చూడాలని అన్నారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డిఓ కె నారాయణ తో పాటు పిఏసిఎస్ చైర్మెన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి,ఏఎంసి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి,పరకాల మునిసిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, పరకాల పట్టణ కాంగ్రేస్ అధ్యక్షుడు కొయ్యడా శ్రీనివాస్, మండల కాంగ్రేస్ అధ్యక్షుడు కటుక్కురి దేవేందర్ రెడ్డి,కౌన్సిలర్లు పంచగిరి జయమ్మ,ఒంటెరు సారయ్య, ఏఎంసి వైస్ చేర్మెన్ దేవేందర్,డైరెక్టర్ దాసరి భిక్షపతి, నలేళ్ళ కుమార్,రాణి రుద్రమ,కోమల,మాజీ ఎంపీపీ ఒంటెరు రామ్మూర్తి, సీనియర్ కాంగ్రేస్ నాయకులు చందుపట్ల రాఘవరెడ్డి,కొలుగురి రాజేశ్వర్ రావు,చిన్నల గౌనాద్,బొచ్చు చెందర్,దార్న.వేణుగోపాల్,మంద నాగరాజు,బండి సదానందం,లాక్కం శంకర్,మహిళ కాంగ్రేస్ నాయకురాలు లాక్కం వసంత,రజని రుద్రమ, మరియు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# నిర్లక్ష్యానికి నిలువుటద్దం ప్రగతి మైదానం

- మార్నింగ్ వాక్‌కు కష్టతరంగా మారిన వాకింగ్ ట్రాక్
- పనిచేయని ఇండోర్ జిమ్
- పట్టించుకోని సింగరేణి అధికారులు



**నస్పూర్, అక్టోబర్ 27, (జనం సాక్షి):** శ్రీరాంపూర్ ఏరియాలోని ప్రగతి మైదానం గత కొన్ని నెలలుగా అధికారుల నిర్లక్ష్యానికి గురై అభివృద్ధి కుంటుపడుతుంది. జాతీయ,రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు వేదికైన ప్రగతి మైదానం నేడు చెత్తా చెదారం,పిచ్చి మొక్కలతో దర్శనమిస్తుందని పలువురు క్రీడాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.యువత,కార్మికుల కోసం ఉపయోగపడే ఇండోర్ జిమ్ తుప్పు పట్టి వాడకంలో లేకపోవడంతో యువత ఇబ్బంది పడుతున్నారు.గతంలో అనేకమంది కార్మికుల పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ప్రగతి మైదానాన్ని సింగరేణి అధికారులు పట్టించుకోవడంలేదని కార్మిక కుటుంబాలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.కార్మికుల సంక్షేమం కోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నామని గొప్పలు చెప్పుకునే సింగరేణి యాజమాన్యం, అధికారులు,సింగరేణి కార్మికులకు,రిటైర్డ్ కార్మికులకు ఉపయోగపడే ప్రగతి మైదానాన్ని మాత్రం పట్టించుకోవడంలేదని అపవాదును మూటగట్టుకుందని పలువురు చర్చించుకుంటున్నారు.

**పట్టించుకోని కార్మిక సంఘాలు...**

కార్మికుల హక్కులతో పాటు సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నామని గనుల మీద ప్రసంగాలలో గొప్పలు చెప్పుకునే కార్మిక సంఘాలు ప్రగతి మైదానాన్ని పట్టించుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటో అని కార్మికులు గుసగుసలాడుతున్నారు.

**రిటైర్డ్ కార్మికుల శ్రమదానం**

ప్రగతి మైదానంలో ఉన్న వాకింగ్ ట్రాక్ నడవడానికి వీలు లేకుండా గుంతల మయం కావడంతో రిటైర్డ్ కార్మికులు ఆదివారం వాకింగ్ ట్రాక్ చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి గుంతలను పూడ్చారు.ఇప్పటికైనా సింగరేణి అధికారులు వాకింగ్ ట్రాక్ మరమ్మత్తులు చేపట్టాలని పలువురు కార్మికులు కోరుతున్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370